ప్రజోత్పత్తినామ సంవ

REGISTERED No. 1118.

శాసనోల్లంఘన పత్రిక చేయు సంధిచేయ

			పాతుహారి వారికి
శాసనసభలో ఒకరు	24	0	0
ఇద్దరులకు	12	0	0
మూడుమానములకు	6	4	0
ఆదాయ నేడు నాలుగుమానములకు	2	2	0

ఆంధ్ర దినపత్రిక			చెన్నపట్నంవారికి
సంవత్సరమునకు	20	0	0
ఆరుమానములకు	10	0	0
మూడుమానములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసుకొనువారికి వెల 1-8 రు. 2 మాత్రమే.

3123 37

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౧౮ Vol. 18

చెన్నపట్టణము 1932-వ సం॥ ఫిబ్రవరినెల 18-వ తేది గురువారము
(ప్రజోత్పత్తినామసంవత్సర మాఘమాస శుద్ధ ఏకాదశి)
MADRAS, THURSDAY 18th FEBRUARY 1932

నంచిక ౨౬౬ No. 266

వారపత్రిక

సంవత్సరచందా	4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కిన చందాభేదమండుడు

సంవత్సరాదినంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక „	1 4 0
చందాదారులు కానివారికి	2 0 0
నంచికల నంపుటకు తపాల ఖర్చులు ప్రతి 1-8	0 5 0

భారతి సచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6 0 0
అర్ధసంవత్సర చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

మోహినీ తైలము

1-తూ॥ నూనెగల సీసా 1-8 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది తుమ్మపరిశ్రమము జేయు విద్యార్థులు, పెద్దన్న ఉద్యోగస్థులు నొందలగువారికి మనశ్శాంతి, విశ్రాంతి నిచ్చును, సుందరుల మోహనాకర్షణములను ప్రాపకపుటలను సుకోమలముగ పెంచి కాపాడును. ఈ తైలమునందుగల రహస్యము ఇవ్వాపన చెప్పవలదు గాదు. తలకు రాసి దువ్వుకొనిన ఇరుగుపొరుగు వారలకు ఊడి తరిమరము వ్యాపించును తలలో చుండ్రు పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారు చేయించి తేలకొలది సీసాల నిత్రయించి పెట్టి ఇడసి యున్నాము. వేయేల, ఒకవారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో

బొంబయి — మదరాసు

అద్దెకివ్వబడును

దుర్గాకళామందిరము-బెజవాడ

మద్రాసు రాజధానియందున్న నాటకశాలలన్నిటిలోను మిక్కిలి సుందరమైనది, విశాలమైనది. చక్కగా పని చేయునట్టి సినీమూప్లాంటు, అందుకు చేరిన పరికరములతో అమర్చబడినది. ఎంత యివ్వదలచినది తెలుపుచు తత్క్షణమే దరఖాస్తులను పంపుకొనవలెను.

C. C/o P. B. No. 212, Madras.

తేలుమందు

వెల సీసా 1-8 రు 0-8-0
వి. పి. సహా 0-13-0

తేలుకాటువలన అపాయము తెచ్చి గాని విశేష బాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశించదు. బాధ నరములవెంట పెద్దనరముదగ్గరనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును జండపారునటుల చేసిన, బాధతగ్గును. ఈ ద్రావకము ధనికులు పరిశీలించిరి. ఇది విషమును మాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుసిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ తూయగానును. మందును గలిగియున్న, శాంతి బాధనడక ఇతరులకు పుణ్యము గట్టుకొనగల్గును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,

బొంబయి మదరాసు.

ప్రశస్తమైన

తపస్త కసుయాకరం మహాసూతి కాభరణము సిద్ధమకరధ్వజము బ్రదరభస్మము త్రైలోక్యవిజయామణి మొదలగాగల రసస్తాయుర్వేదౌషధములకు నిలయము. 4

ఆర్యరసాయనశాల,

మ్యుక్తాల (కృష్ణా)

మంచి పుస్తకములు

కమలాక్షి, కాశేశ్వరి, చిత్రకళామంజరి 1-2 భాగములు, ఇంగ్లీషువారి సంసారపద్ధతులు, వ్యాపారలీల 1-2 భాగములు, శ్రీ, వీరేశలింగ సంస్కృతి. ఒక్కొక్కపుస్తకము వెల 8 అణాలు.

అన్నియుకొనిన మూడు రూపాయిలే

గ్రంథకర్తయగు రాయసం వెంకటశివుడుగారికి రుంటూరు, బ్రాంచీపేట, వ్రాసికొనవలెను.

సంవత్సరాది బహుమానము

డిటెక్టివునవలలు, చారిత్రికనవలలు, సాంఘికనవలలు - సాంఘిక నవలలు.

60 నవలలు రు 72 లు. వెల గలవి రు 30 లకు మాత్రమే.

31-3-1932 తేదివఱకే ఈతిగ్గింపు వలయువారికి లిస్టు పంపెదము.

ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము:—పిఠాపురము.

చరకసంహిత-ఇంద్రియస్థానము (తెలుగు టీకా సహితములు) R. A. P. 1-8-0

శబ్దప్రాసాదము సంస్కృత వైద్యపదములకు తెలుగు నిఘంటువు. 5-0-0

పాలఖ్యకారికలు (తెలుగు టీకా సహితము) 1-0-0

బాలభాస్కరము తుయవ్యాధులకు గారంటీగా కుదుర్చును-సీసా 1-8 5-0-0

రాణీ:—ప్రసాదశాస్త్రిగారు,

గవర్నరుపేట, బెజవాడ.

బాలవ్యాకరణ పుస్తార్థ ప్రకాశిక డెమ్మీసైజు 854 పుటలు

కీ॥ శే॥ శ్రీమ న్మహోపాధ్యాయ కల్లూరి వేంకటరామశాస్త్రిగారి కృతము. 30-4 1932 వరకు ఎల్లరకును జేరి ఆర్థికదుస్థితినిబట్టి ప్రతి 1 కి సగముచెలకే అనగా రు 2-8-0 లకు విక్రయింపదలచితిమి. "తొలిప్రతులే కావు. త్వరపడుడు"

కల్లూరి రామచంద్రమూర్తి, బి.ఏ,బి.ఇ.డి. టీచరు,బోర్డు హైస్కూలు,కాకినాడ,కి॥ గోదావరి.

ఇంగ్లీషు తెలుగులో యిటువంటి గ్రంథము లేదు. అన్ని వ్యవహారములకు అందరికి ఉపయోగ

పోస్టేజీసహా 6-0-0

వ్యవహారచంద్రిక

నిరి పుటలు గలిగి దళసరిబైండు చేయబడివున్నది. ఇందులో సివిల్, మునసబుకోర్టు, జిల్లాకోర్టు దావాలు, అప్పీళ్లు, నష్టపరిహారములు, ప్రాసుపరాయితీకోర్టుల వాదిచిట్టాలు, దావాల విధానము క్రమవిధి, కేంద్రీయాలు, డిక్రీకాళ్లు, పోలీసు, కోర్టుధిక్కారములు, వారంటీలు, పిటీషనులు, ఇండియన్ పీనల్ కోడ్లు, సివిల్ ప్రొసీజరుకోడ్లు, పలు రిజిస్ట్రారు, జిల్లారిజిస్ట్రారు, అఫీసుల దస్తావేజుల వ్యవహారములు, కూలీకోర్టు, మునిసిపాలిటీ, యూనియన్, తాలూకాజిల్లాబోర్డుల ఆక్టులు, కోర్టు ఫీజు, జనరల్ క్లాజెసు, ఇవిడెన్సీ, ఇన్సరెంటర్సు, క్యాపిటల్ ప్రిసిడ్ ఆక్టులు రివిన్యూ తాసీలుదారు. డిస్ట్రిక్టుకోర్టు, గ్రామమునసబులు, తగాదా వ్యవహారములు, పట్టాకాళ్లు ఎంత మొత్తిమ కైనను, ఎంత పట్టాకైనను, భూమి, శిస్తు, తరం, నెత్తిబాలు, కౌలు ప్రకారం, పైసా, పెండింగు ఎంత మొత్తముకైనను తెల్పు తెలుగూ, ఇనీమాదిగి జీతములు, వగైరాలను చేబిల్సునూ ఎర్రకంబంధములనూ ఇంకను అనేక వ్యవహారములు గలవు. తత్గ్రంథము అధికారులు అధికారప్రముఖులు మంచిమంచి అభిప్రాయములను పొందియున్నది. 1932 సంవత్సరమున అయినను పుస్తకమును త్రొత్తదట్టములే ఇగు గలవు.

ఆర్యన్ పబ్లిషింగు హౌసు, కాటన్‌పేట, బెంగుళూరు పిటి అని వ్రాయుడు.

ఓల్డుహామ్ మోటారుకారు బ్యాటరీలు

బస్సులకు ఆరుమాసములను, మోటారు బండ్లకు ఒక సంవత్సరమును పూచీ యొసంగబడును.

6 వోల్టు. 85 ఏంపియర్సు. బ్యాకింగుతో సహా ఏస్టేషను కైనను యుచిత కొలినరి యొసంగబడును. వెల 1 కి రు. 36/- రొకం. యితర విధములైన బ్యాటరీల ధరలు దరఖాస్తుపై తెలుపబడును.

ది ఇంపీరియల్ మోటార్ & సైకిల్ ట్రేడింగ్ కంపెనీ,
66, వాలాజారోడ్డు, మౌంటురోడ్డు. 1

తంతివిలాసము:—"ట్రక్‌పార్ట్స్"

తగు జాగ్రత్తగా నుండుటకు మీ బిడ్డకు

కాడ్ లివర్ ఆయిల్ ఎమల్షన్

హైపోఫాస్ పైట్సు చేరినది యొసంగుము

కాడ్ లివర్ ఆయిల్ మనుజుని కుండు బలహీనతలన్నింటిని బోగొట్టులో వన్నెకెక్కియున్నది. పసిబిడ్డకు గలుగు దుర్బలత్వమును నివారించుటలో పేరెన్నిక గాంచినది. కాడ్ లివర్ ఆయిల్ నం దిట్టియద్భుతగుణము లుండుటకు కారణము దీనియందు చేరియుండు అమూల్యములగు విటమిన్ ఎ, డి వలనే.

బి. పి. పి. డబ్లియూ. వారి కాడ్ లివర్ ఆయిల్ ఎమల్షనందు పైని పేర్కొనబడిన ఎ, డి విటమినులు గాక, సోడియమ్ హైపోఫాస్ ఫైట్స్, కాల్షియమ్, పొటాసియమ్ మొదలైనవాటియం దుండు వైద్యగుణములే కారణము.

బి. పి. పి. డబ్లియూ. వారి కాడ్ లివర్ ఆయిల్ ఎమల్షన్ త్రాగుటకు యోగ్యముగ నుండి, సులభముగ జీర్ణమగును. ఉపిరితిత్తులవ్యాధులకు, నరముల బలహీనతకు రక్తహీనతకు, పరిణామ క్షీణశక్తి లేకుండుటకు, బాలుర దుర్బలత్వము మొదలైనవ్యాధుల కన్నింటికిని అవశ్యముండి తీరవలయును. దీనిబాలురపాలిటి దివ్యౌషధమవ దగియున్నది. కాడ్ లివర్ ఆయిల్ నందుండు దుర్వాసనయంతయు పోగొట్టబడుటచే బాలురు దీనిని నిక్కిలి ప్రేమించుచున్నారు.

BENGAL CHEMICAL & PHARMACEUTICAL WORKS Ltd.,
15, COLLEGE SQUARE, CALCUTTA.

వాక్పటు శ్రీవాతవ్యాధిచికిత్సాలయము బెజవాడ

"ఆయుర్వేద గ్రంథములలో ప్రస్తుతము ఇట్టిది లేదని పాఠకులనున్న"—ఆయుర్వేదామృత రత్నాకరం రు. 3-0-0 లు—ఆంధ్ర భైషజ్య రత్నావళి రు. 2-0-0—భస్మ ప్రకాశిక రు. 1-0 0—చరక చికిత్సాస్థానము రు 6-0 0 లు—అనుభవదీపిక రు. 1-0-0. స్టేట్ కేట్లాగు ఉచితము. (8)

మా ఈ ఏజెంట్లందరివద్దను కొరకగలరు.

ఆంధ్రపత్రికా కార్యాలయపు

1932 సం॥ తెలుగు క్యాలెండరు

పెద్దఅంకెలతో తేదులు, నక్షత్రములు, తిథులు, వర్జ్యములు, త్యాజ్యములు, పండుగలు మొదలగునవి పూర్తిగా తెలుపును. అందరికి ఉపయోగకరమైనది.

వెల	3 కి 0-6-0	6 కి 0-10-0.	12 కి 1-2-0.
పోస్టేజీ	0-7-0.	„ 0-11-0.	„ 1-3-0.

మా కార్యాలయమున ప్రకటితమైన అంగీరసనామసంవత్సరమునకై వ్రాయుడు మొత్తము సొమ్ము అడ్వాన్సుగా మణిఆర్డరుద్వారా, ఆర్డరుతో సహా పంపగోరెదము. రైల్వేపార్శలుద్వారా పంపిన చార్జి తగ్గునుగాన దగ్గఱి రైల్వేస్టేషన్ తెలుపగోరెదము.

టోకుగా గొనువారికి మంచికమీషన్ ఇవ్వబడును.

ఆంధ్రపత్రికా కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 212 మదరాసు.

మేఘదూత

(ఆంధ్రగ్రంథమాల ౧౬-వ కుసుమము)

కర్త: దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు (కళానిధిగ్రంథమాల, నెల్లూరు.)

ఇది కాళిదాసుని మూలమునందలి భావసంపద కోలుపోవని స్వతంత్ర పద్య రచనము. పదముల కూరుపు, నుడికారము సొంపు, జాతీయముల పెంపు, అన్వయసారళ్యము గలిగి, రచనము తేటతేనెవలె నూటలూరించును. సహృదయులగు పలువు రాంధ్రకవిపండితవర్యులచే 'మేలుమేలు' అని మెప్పుగన్నది.

వెల రు. ౦-౧౨-౦

మేనేజరు: ఆంధ్రగ్రంథమాల, నెం. 7, తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు.

ఆంగీరసనామ సంవత్సర సిద్ధాంత పంచాంగము

శ్రీ కుప్పా విశ్వపతి శాస్త్రిగారిచే గుణియింపబడినది

ఆంధ్రపత్రికాధిపతిచే ఆంధ్రపత్రికా ముద్రాలయమున ముద్రింపబడి అమ్మకమునకు సిద్ధముగానున్నది.

దీనివెల 1-కి 0-1-0. 12-కి 0-10-0. 100-కి 5-0-0.

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

ఆంధ్రపత్రికా కార్యాలయము, 6, 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

సురాజ్‌మల్‌వారి సుందరమైన పిండిసామానులు

(కి) 100 ఎస్ప్లనేడు, మద్రాసు.

ప్రాంచీ వారోత్పత్తిగేక్, చటుకునాక్షి.

గనోరియా స్పెషిఫిక్

కాలంలోనో శ్రీప్రమైనను, లేక దీర్ఘ కాలమునుండియున్నదైనను గనోరియా మూత్రంలో పూర్తిగా రూపుమాపగలదు. వెల రూ 1-12-0 వి. పి. లో.

Rosina Agency, (A.P.), Bombay 4.

జయభేరి

మహామహిమ మెరుగని పూర్వకాలమునందు వైద్యుల కోసిక ఫలించిన వని చేతుబడ్డ గొప్పదనలకు కొన నలవాటు బడ్డ మందమును తింటిమను అగదుగ గలదు. ఆనేకమహామహులు జయభేరి త్రాగుచున్న మూసంతప్తసుధాకరము రు 1 రు 10 లు. కేట్లాగు ఉచితం.

క్షీరసముద్రం ఆయుర్వేద ఫార్మసీ,
నున్నలూరు (తయా) పాలకొల్లు,
పశ్చిమగోదావరిజిల్లా

మదనకామేశ్వరలేహ్యం

బలహీనులపాలిటి సంజీవి. మేహము, నిస్కాంక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమాత్రము వెంటనగవాటిని హరించి మంచి బలమును, కాంతిని వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలు రూ. 20 తులముల డబ్బి రు. 1—4—0 వి. పి. ఖర్చులు ప్రత్యేకము. క్యాట్లాగు ఉచితము

వి. సి. ఏ. అండు కో.,
1 ఆయుర్వేదసమాజం,
జిరిదేవి—(నెల్లూరుజిల్లా.

త్యాగరాజ స్వామి చరిత్రము

పద్యకావ్యము - ఆంధ్రగ్రంథమాల ౭-వ కుసుమము

గ్రంథకర్త:

శ్రీ వసుమర్తి కృష్ణమూర్తిశాస్త్రిగారు

శ్రీ రామభక్తాగ్రేసరుడును, గాయకశిఖామణియు నగు త్యాగరాజస్వామి జీవితచరిత్ర మంచి రసోత్తరముగ వర్ణితమైనది. కవిత్వము ధారాళ గలిగి హృదయంగమముగ నున్నది. జీవితమునందు ఆయాసందర్భములు ననుసరించి యిందు చేర్చి త్యాగరాజకృతులు లీపుస్తకమునకు పెట్టనిసొమ్ము నన్నవి.

వెల రూ. ౦-౧౦-౦

నిలాయము:— ఆంధ్రగ్రంథమాల,
నెం. 7 తంబుశెట్టివీధి, మద్రాసు

భారత శాసనసభ

పార్టునరుషిప్ బిల్లు ఆమోదింపబడుట

ఢిల్లీ, ఫిబ్రవరి 17:—

నేటిదినము భారత శాసనసభలో అధికార సభ్యుల బిల్లులపై చర్చజరిగెను.

ఫ్రాంచైజు కమిటి

ప్రశ్నోత్తరముల సమయమున గయాప్రసాద పింగుగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసగుచు సర్ జార్జి రెయినీగారిట్లుచెప్పిరి:—ఫ్రాంచైజు కమిటి వారికిని శాసనసభ్యులకును సమావేశమును కుదుర్చుటకై ఆ సభయందలి వివిధపక్షముల నాయకులతో నేను సంప్రదించుచున్నాను. త్వరలో ప్రభుత్వమువారు వివరములను తెలిపెదరు.

ఢిల్లీలో ఈగలబాధ

ఢిల్లీలో ఈగలబాధ అధికముగ నున్నదని సర్ హెన్రి గిడ్నిగారు చెప్పిరి.

సర్ ఫ్రాంకు నాయనుగారు:—నగరమున ఆవులసంఖ్య అధికమైనది. అందుచే ఈగల సంఖ్యకూడ అధికమైనది. ఈ విషయమై కొన్ని నిబంధనలను తయారుచేయవలయునని ఇండియా ప్రభుత్వమువారు స్థానిక ప్రభుత్వమువారిని కోరియున్నారు.

సర్ హెన్రి గిడ్నిగారు:—పెద్ద ఉద్యోగులు మొదలు, చిన్నఉద్యోగులువరకు ప్రతివారును ఆవుల నుంచుకొనుచున్నారను విషయము నిజమేనా?

సర్ ఫ్రాంకునాయనుగారు:—నేనీ ఆరోపణను అంగీకరింపజాలను. నా ఇంటిలో ఆవులు లేవు. (నవ్వు)

సర్ గిడ్నిగారు:—నగరము ఆనారోగ్యకరముగ నున్నందున ఒక హెల్తు ఆఫీసరును నియమించుట అవసరమని సూచించుచున్నాను.

సర్ ఫ్రాంకునాయనుగారు:—గౌరవసభ్యుని అభిప్రాయములను మునిసిపాలిటివారి కందజేయుదును.

పార్టునరుషిప్ బిల్లు

ప్రశ్నోత్తరములు ముగియగనే సర్ లాన్సలెటుగారు ప్రవేశపెట్టిన పార్టునర్‌షిప్ బిల్లుపై చర్చజరిగెను. ఈబిల్లువిషయమున ప్రభుత్వమువారు అన్నివిషయములను ఎట్టి చాపరికములేక స్పష్టపరచిరనియు, రిజస్ట్రేషను కల్ల కలంగు లాభనష్టములను అందరు గుర్తెరుగ వచ్చునని యు ఇట్టి పరిస్థితులలో హరవిలాస శారదాగారు ప్రభుత్వమువారు అవలంబించిన పద్ధతి కృత్రిమమైనదని సూచించుచు ధర్మముగ లేదనియు సర్ లాన్సలెటు గ్రాహంగారు చెప్పిరి.

బిల్లుపై చర్చ జరుగవలయునను ఉపపాదన ఆమోదింపబడెను.

బిల్లునందలి క్లాజులపై చర్చ

బిల్లునందలి క్లాజులపై చర్చ ప్రారంభమయ్యెను. పార్టునరుషిప్ నందుండు మైనరులపట్ల నిర్బంధముగ రిజస్ట్రేను చేసికొనవలయు నను నిబంధన అనువర్తింపకూడదని దివా॥ బి॥ టి. రంగాచారిగారు రొకసవరణ నుపపాదించిరి. భాగస్వాముల బాధ్యతలను మైనర్లకు కలుగచేయుట అన్యాయమని రంగాచారిగారు వాదించిరి. ఈ సవరణను ప్రభుత్వసభ్యుడు అంగీకరించెను.

భాగస్వామిత్వము అంతమొందినప్పుడు కేవలము నోటీసును బహిరంగముగ ప్రకటించుట చాలదనియు మూడవ పార్టికి ఈ విషయము ఇతర విధముల తెలియవలయుననియు రంగాచారిగారు మరియొక సవరణ నుపపాదించిరి.

సర్ బి. యల్. మిత్తరుగారు ఈ సవరణను ఆక్షేపించుచు సవరణ ఆమోదింపబడిన కోర్టులలో కేసులు అధికమగునని చెప్పిరి.

సర్ అబ్దుర్ రహీం, సర్ హరిసింగుగౌరు, జగన్నాథ అగర్వాలాగార్లు సవరణను బలపరచిరి. కొంత చర్చ జరిగినపిమ్మట సవరణపై సమ్మతులు పుచ్చుకోబడెను. అనుకూలము 16 మంది ప్రతికూలముగ 59 మంది సమ్మతుల నొసగిరి. సవరణ వీగిపోయెను.

యస్. జి. జాగ్‌గారు హరవిలాస శారదాగారు కొన్ని సవరణల నుపపాదించిరిగాని ఈ సవరణలన్నియు వీగిపోయెను.

బిల్లు చట్టమున ఆమోదింపబడెను.

కార్మికులనష్టపరిహారచట్టము

లేబరు రాయలుకమిషనువారి సూచనల ననుసరించి ప్రభుత్వమువారు తయారుచేసిన కార్మికుల నష్టపరిహారచట్టపుసవరణబిల్లును సర్ జోసఫ్‌భోరుగారు ప్రవేశపెట్టిరి.

పబ్లికు అకౌంట్సుకమిటివారి నివేదిక

1929-30 సంవత్సరపు లెక్కలపై పబ్లికు అకౌంట్సుకమిటివారు తయారుచేసిన నివేదికపై చర్చ జరుగవలయునని సర్ జార్జి షూటరుగారు రుపపాదించిరి. కాని ఈ విషయమై చర్చ మరియొకనాటికి వాయిదావేయవలయు నని ఆపోజిషను వర్గమువారు గావించిన సూచనను ప్రభుత్వసభ్యుడు అంగీకరించెను.

1929-30 సంవత్సరపు ఖర్చులయందు బడ్జెటుపైన వ్యయమగు మొత్తములను శాసనసభవారు ఆమోదించిరి

అంతటితో సభ రేపటిదినమువరకు వాయిదా వేయబడెను.

కాగితములపరిశ్రమకు సంరక్షణ

సెలెక్టు కమిటీలో భిన్నాభిప్రాయములు

ఢిల్లీ, ఫిబ్రవరి 17:—

కాగితములను తయారుచేయుటకై ఉపయోగింపబడు వెరుసజ్జ సంరక్షణ యొసగుటకై ప్రభుత్వమునారు గాపనసభయందు ప్రవేశపెట్టిన బిల్లును పరిశీలింప నియమింపబడిన సెలెక్టుకమిటి తమనివేదికను పూర్తిచేసిరి. కొంతమంది సభ్యులు భిన్నాభిప్రాయములు తెలుపుచు ప్రత్యేక నివేదికలకు పంపియున్నారు. సర్ జార్జి రెయినీగారీక్రిందివిధమునవ్రాసిరి:—ఈ విషయమై సంరక్షణ యొసగునప్పుడు ప్రభుత్వమువారు అవలంబింప దలచిన విధానమును టారిఫు బోర్డువారు స్పష్టపరుపలేదు. ఈ పరిశ్రమ చేయు కంపెనీలు భారతదేశమునందు రిజిష్టరు చేయబడి యుండవలయుననియు, డైరెక్టరులలో ఎక్కువమంది భారతీయులగ నుండవలయు ననియు, పరిశ్రమయందు భారతీయ యువకులకు శిక్షణ గరపుటకు ఏర్పాటులు చేయవలయు ననియు సూచింపబడినది. అమరతులను క్రొత్తగ స్థాపింపబడు కంపెనీల విషయమై అనువర్తింపజేయుట ఉచితముకాదు. ఇంతకుముందు కొన్ని సంవత్సరములనుండి ఈ పరిశ్రమ జరుపుచున్న కంపెనీల విషయమున అనువర్తింపజేయుట ఉచితము కాదని ప్రభుత్వమువారి అభిప్రాయమై యున్నది."

పోలీసువారి అవిధేయతగూర్చి విచారణ

15 మంది పోలీసువారు ఉన్నతోద్యోగి ఉత్తరువులను అంగీకరింపకుండుట

ఢిల్లీ, ఫిబ్రవరి 17 :—

నిన్నటి దినము అసెంబ్లి ఆవరణమున కాపలా కాయుచున్న 15 మంది పోలీసు కాన్సుటేబిలులు అసెంబ్లీ సమావేశము ముగుసుగనే రాజప్రతినిధి భవనమున డ్యూటిచేయవలయు నని కోరబడిరి. నిన్నటిదినము రాజప్రతినిధిభవనమున 1500 మందికి గొప్పవిందు చేయబడెను. 8 గంటల కాలము వారు డ్యూటిచేసిరనియు, 8 గంటలకన్న ఎక్కువ డ్యూటిని పోలీసు సర్వీసు రూల్సు ననుసరించి విధించగూడదనియు, గజెటెడ్ ఉద్యోగి ఈ ఆక్షేపణ తెలిపి గాని మరల డ్యూటి చేయుట అంగీకరింపమని ఆ 15 మంది కాన్సుటేబిలు చెప్పిరి. అందుపై వీరు పోలీసు స్టేషనుకు తీసికొనిపోబడిరి. అచ్చటి ఉద్యోగికి ఈ వివరములు తెలుపగ పోలీసువారు ఉత్తరువులను నిరాకరించినవిషయమై విచారణ జరుపబడు నని హెచ్చరిక తెలిపి వారు ఈ 15 మందిని ఇండ్లకు పంపివైచిరి. నేటిదినము ఈ పోలీసువారు మరల డ్యూటీ చేయుచున్నారు. అసెంబ్లీ భవనము చెలుపల వీరు కాపలాకాయుచుందురు. నేటిదినము విచారణ ప్రారంభమైనదనియు ఇరువురు పోలీసు ఆఫీసర్లు సాక్షులుగ విచారింపబడిరనియు తెలియుచున్నది. (ఆ. ప్రె.)

తిరువల్లిక్కేణి, శ్రీ పార్థసారథిస్వామి దేవస్థానము

ఎలెక్షన్ నోటీసు

తిరువల్లిక్కేణి, వెంకటరంగంపిళ్లై వీధి, కార్పొరేషను మాడలు పాఠశాలయందు 21-2-32 తేది ఆదివారమునాడు 7 గంటలనుండి మధ్యాహ్నము 12 గంటల వరకును, మరల మధ్యాహ్నము 1 గంటనుండి సాయంత్రము 7 గంటల వరకును ఇప్పుడు ఖాళీగా నుండు బోర్డు ఆఫ్ సూపర్విషను మెంబరుస్థానములో ఒకటి ధర్మకర్త స్థానములో మరియొకటి (బ్రాహ్మణస్థానము) భర్తీచేయుట ఎన్నికలు జరుగునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఈదినమున తెలుపబడినవారు ఆఖరు జాబితాయందుగల అభ్యర్థులు (బోర్డు ఆఫ్ సూపర్‌విజన్)

1. మ-రా-రా-శ్రీ, సి. ఇ. గోపాలాచారియారు, 2. మ-రా-రా-శ్రీ, ఎస్. ఎ. వెంకటకృష్ణమాచారియారు.

ఈ దినమున తెలుపబడినవారు ఆఖరుజాబితాయందు గల అభ్యర్థులు (ట్రస్టీషిప్)

1. మ-రా-రా-శ్రీ, వి. పార్థసారథి అయ్యంగారు.

వి. భాష్యం అయ్యంగారు,
సెక్రటరీ.

18 2-1932
ఆఫీస్ ఆఫ్ ది బోర్డు ఆఫ్ సూపర్‌విషన్,
ట్రిప్లికేన్.

ది మద్రాసు అండు సదరన్ మహారాటా రైల్వే కంపెనీ, లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)

ప్రకటన

మద్రాసు హైద్రాబాదుల మధ్య సరాసరి పోవు పెట్టె

మద్రాసునుండి 29 ఫిబ్రవరి 1932 నుంచిన్నీ హైద్రాబాదునుండి 1 మార్చి 1932 నుండియు పరాసరి పోవుటకు తగిన 1, 2, 3 తరగతులు గలిగిన పెద్దబోగీయొకటి మద్రాసు, హైద్రాబాదులకు బి. జి. పై ఎమ్. అండ్. ఎస్. ఎమ్. వారి మద్రాసు, బెజవాడల మధ్యలందు నడుచు నెం. 1 & 2 మెయిల్ బండ్లకున్ను, నైజాంవారి రైలు మార్గమున బెజవాడ, హైద్రాబాదులమధ్య క్రింద తెలుపబడినవేళలకు నడుచు ఎక్స్‌ప్రెస్ బండ్లకు తగిలించబడును.

మద్రాసు	బు॥ దే॥	సా॥ 7-30	1 పోవునది
బెజవాడ	చేరుట	ఉ॥ 4-10	మెయిల్.
బెజవాడ	బు॥ దే॥	ఉ॥ 4-50	1 వచ్చునది
హైద్రాబాద్	చేరుట	పు॥ 2-22	ఎక్స్‌ప్రెస్
హైద్రాబాద్	బు॥ దే॥	పు॥ 1-26	2 పోవునది
బెజవాడ	చేరుట	రా॥10-30	ఎక్స్‌ప్రెస్
బెజవాడ	బు॥ దే॥	రా॥10-2	2 వచ్చునది
మద్రాసు	చేరుట	ఉ॥ 9-0	మెయిల్

మిడిల్టన్ విచారణనివేదిక

కాశ్మీరమున సెప్టెంబరు అల్లరుల యథార్థము

కాల్పుల ఆవశ్యకత రూఢిపడుట

"మహమ్మదీయుల సాక్ష్యము చాలవరకు అబద్ధము"

జమ్ము, ఫిబ్రవరి 17:—

శ్రీనగరు, అనంతనాగం, పోపియాన్‌లందు సెప్టెంబరుమాసమున జరిగిన అల్లరులు, వాటిని అణచుటకు అధికారులు గైకొనిన చర్యలు విచారింపవలసినదిగా, మిడిల్టన్ ఐ. సి. యస్. గారు నియోజింపబడియుండిరి. ఇప్పుడు మిడిల్టన్‌గారి నివేదిక ప్రకటితమైనది. మిలిటరీవారు 4 చోట్ల తుపాకులు కాల్చవలసివచ్చెను. దానింగూర్చి మిడిల్టన్‌గా రిట్లువ్రాయుచున్నారు.- "పోపియన్‌లో కాల్పులు అవసరమయ్యెను. దీనికి సందేహము లేదు. కాల్పులుగూడ అవసరమైనంతవరకే జరిగెనుగాని యేమాత్రమును పేర్కొనిమీఱలేదు. మైసుమా బజారులోను కాల్పులు నిస్సందేహముగా అవసరములే. అవసరము దాటినపిమ్మటగూడ ఒకటి రెండు సుండ్లు ఇటునటు పరపియుండవచ్చును. శ్రీనగరు జమ్మా మసీదులో కాల్పులకు మిలిటరీవారి ప్రమాదావస్థయే కారణము. కాని అధికారులు ముందుగా సన్నాహము చేసికొనియుండి, అక్కడ నిలిచియున్నట్లయితే కాల్పులకు అవసరము తప్పియుండవచ్చును. అనంతనగరంలో ఉద్యోగులు సరిగా పరిస్థితుల నిర్వహింపకపోవుటయే కాల్పుల కవసరము దెచ్చిపెట్టెను. అవసరము తీఱినతరువాత గూడ నచట కాల్పులు జరిగినట్లు తోచును. కాల్పులు అనంతనగరమున మాత్రమును అధికము చెప్పనచ్చును."

శ్రీనగరులో మిలిటరీ అధికారుల పాలనమును గూర్చి పత్రికలందు అనేకమైన వార్తలు ప్రబలుట, "మహమ్మదీయులను తీవ్రముగా నిర్బంధించి త్రొక్కివేసిరి"ని ఆరోపణలే యీ మిడిల్టన్ విచారణకు కారణమనుటవలన, ఆవిషయమై మిడిల్టన్‌గారే మిన్నేళ్ళయించిరో తెలియుట మంచిది. మిడిల్టన్‌గారిట్లు వ్రాయుచున్నారు.- "మిలిటరీ పరిపాలనలోనిజులలో అత్యాచారములు చాల జరిగెనని శ్రీనగరులో ఐరోపియ వాస్తవ్యులు బలముగా నమ్ముచుండిరి. అట్టి వదంతులు నిశేషముగా నుండెను. పరిస్థితులకు సాక్షీభూతులైనవారువచ్చి సాక్ష్యమీయవలసినదిగా నేను విరివిగా ప్రకటింపజేసితిని. అంతతో తృప్తినొందక వచ్చినవారి సాక్ష్యముగైకొనుటయే గాక యీ వదంతులకు చాలావాటికి మూలకర్తల నన్వేషించి అరయగా వారు తాము చూడలేదనియు ఇతరులు చెప్పినదేననియు తెలిపిరి. ఆ వదంతులను స్థిరపరచు సాక్ష్యమెట్టిదియును వెలువడదాయెను. ఇరువురిని కంజీపేటలతో నిహతులు గావించిరని ఒకవదంతియుండెను. దీనిని చూచినానని నాకు చెప్పినవారితో కొందరు చెప్పియుండిరట. నాకు చెప్పినవారావదంతిని నమ్మియుండిరి గూడ. కాని నేను వారిసహాయముతోటి ఆ చూచినవారిసాక్ష్యము రాబట్ట నెంత ప్రయత్నము చేసినను ఫలములేదయ్యెను. చివరకావదంతి సర్వాబద్ధమని నిశ్చయించుట తప్పదయ్యెను. నేనీవిషయము నుదాహరించుటకు కారణమేమనగా వదంతులకును తేలిన సాక్ష్యమునకును పోటీయేలేదు. సాక్ష్యమునకు వచ్చునప్పటికి ప్రబలవదంతులన్నియు సన్నగిల్లిపోయెను. ఈ వదంతులు చదువుకొనినవారు తెలివిగలవారు నమ్మియుండుటచే, నేను దీని నింతగా చెప్పవలసివచ్చినది.

నా యెదురుగా మువల్మాను జనము విరివిగానే సాక్ష్యమిచ్చిరి. సాక్ష్య మిచ్చుట కట్టి నిరోధమును గలిగియుండలేదు. మహమ్మదీయులను తమ మతమునకు విరుద్ధమైన కేకలువేసి నిర్బంధించిరను ఆరోపణము సర్వాబద్ధము. ఈకేకల సృష్టించి వారి చాతురిని యీ ఆరోపణలు చాటునే గాని, యథార్థమును స్థాపింపజాలవు.

"స్టేట్సుమన్" పత్రికావిలేఖరి, అతని భార్య, అతని హితురు వీరందరు సైనికులు ముసల్మానులను హింసించుచుండగా చూచి వారించినట్లును, సైనికులు క్రూర కర్మల నాచరించినట్లును రెసిడెంటునకు తెలిపియుండిరి. దీనింగూర్చి మిడిల్టన్‌గారిట్లు వ్రాయుచున్నారు. ఆ ఒక్క సందర్భములో తాము శోక్యము కలుగజేసికొనని యెడల తీవ్రమైన గాయమో మరణమో ఆ మహమ్మదీయులకు కల్గియుండెడివని కర్నలు జాన్సన్ ప్రభృతులు వాదించుట సరియే యైనచో, ఆ సందర్భములు యిరువురసందర్భము లన్నింటి వంటివన వీలుగాదు. మిలిటరీ పాలన జరిపినరోజులలో యెవరికిగూడ తీవ్రమైన గాయములుగాని ఆపాయముగాని జరిగినట్లు దాఖలులేదు. వైద్యులు చికిత్సచేసిన వేవిగూడ తీవ్రమైన గాయములకు గాని అంగనష్టమునకు గాని కావు. అట్టి తీవ్రనష్టము కలిగియే యున్నయెడల ఆ అనభవించినవారు తప్పక నాముందుకు వచ్చి తెలియజేసియే యుందురు."

బహిరంగముగా జనులకు కొందరికి కొరడాదెబ్బలు విధింపబడెనను ఆరోపణంగూర్చి మిడిల్టనుగారిట్లు తెలుపుచున్నారు. "ఇతర జనమును భయపెట్టుటకుగాను బహిరంగముగా కొందరికి కొరడాలతో కొట్టిరనుట సత్యముగాదు. ప్రదర్శన మైదానమున రెండురోజులు కొరడాదెబ్బలు వేయబడుట నిజమే. ఈదృశ్యమును జనము రోడ్లలో నుండి చూచుట కవకాశముండెను. ఈవిషయము సదర్లండుగారికి తెలియగనే వారాస్థలమును మార్చివేసిరి. కొరడాదెబ్బలు నూరు కేసులలో విధింపబడెను. అవిచారణ రికార్డులను నేను పరిశీలించితిని. అబద్ధమైన వదంతులను ప్రబలజేయువారి నరికట్టుటకును ఉద్రేకపూరితమైన విప్లవధ్యానముల గావించువారికి బుద్ధి చెప్పుటకును కొరడాదెబ్బలు అవసరమాయెననియే నా తలంపు. పోపియన్, అనంతనాగములందుగూడ యిట్టి కృత్యములు జరిగెనను ఆరోపణలు అబద్ధములు. సత్యమునకును, ఆరోపణలకును హస్తిమశకాంతరముగలదు. ఈ ఆరోపణల తమోవ్యాప్తిలో యథార్థపు వెలుగుకన్పడుటలేదు. తమ మతమునకు విరుద్ధమైన కేకలువేయుడని నిర్బంధించిరను ఆరోపణను నేను విశ్వసించుట లేదు."

అధికారులుగాని, పోలీసులుగాని, సైనికులుగాని హింసపెట్టించు ఆరోపణలను మిడిల్టన్‌గారు ఖండించుచున్నను, ఒక్క విషయమున అధికారులను ఖండించుచున్నారు. బారులు తీరిపోవుచపుడు జనులను ప్రక్కన నిలిచి, రాజభక్తి కేకలు వేయు నియమించిరి. అందుల కాలసించినచో కొట్టిరి. ఇది సరియైన కార్యముకాదు.

అల్లరులకు కారణములను మిడిల్టన్‌గారిట్లు నిర్ణయించుచున్నారు. "ఆగస్టు 26-వ తేదిని కాశ్మీర ప్రధాన మాత్యునకును, శ్రీనగరు ముసల్మాను నాయకులకును ఒక సమాధానము కుదిరెను. కాని యిది కుదిరిన వెంటనే, ప్రభుత్వము దీనిని భంగపరిచెనను ఆరోపణలు పెల్లుగా వ్యాప్తిజేయబడెను. ఈసమాధానమును భంగపరచిరను సందర్భములు రెండుమాత్రమే నాకు తెలియజేయబడెను. వీటికి బలమైన ఆధారము కానరాదు. ఇతరము గూడ యిట్టివే యైయుండును. ప్రభుత్వమును ద్రోహబుద్ధిగలదానిగా నిందించుటయే సమాధానమును భంగపరచుట యనునుగాన ప్రభుత్వ మట్టియుద్యమము నడంచుటకు తప్పక తగిన చర్యల గైకొనవలసినదయ్యెను. ప్రభుత్వముపై నట్టి ఆరోపణలు ప్రభుత్వగౌరవమును మట్టి గలుపుటకే యుద్దేశింపబడినవనుట సత్యము."

పోపియన్, అనంతనాగముల అల్లరులకు కారణములు విచిత్రము. హిందూ అధికారులే మహమ్మదీయులను దౌర్జన్యమునకు రెచ్చగొట్టిరని మహమ్మదీయ నాయకులు ఆరోపించుచున్నారు. ఈ ఆరోపణము విపరీతమైన అనుమానమునే సూచించును. కాని హిందూ అధికారుల కట్టి పన్నగమున కుద్దేశ్యముండ గలదా? మహమ్మదీయులను దౌర్జన్యమునకు రెచ్చగొట్టిన యెడల అల్పసంఖ్యాకులయిన హిందూవాసులకు నష్టముకలుగగలదని వారికి తెలియనుగదా. తమకుతాము గోతిత్రవ్వుకొనరుగదా. పోపియన్‌లో మహమ్మదీయులుగుంపులు పోలీసుస్టేషను పైబడెను. ఒక పోలీసు ఉద్యోగి చంపివేయబడెను. ఇట్టివర్తనకు సమర్థనము లేనేలేదు. దీనినడంచుటకు గైకొనిన చర్య అవశ్యకము, సమర్థనీయము. అధికారులు పరిస్థితులను చక్కగా సమర్థించిరి."

మొత్తము 384 మంది సాక్ష్య మిచ్చిరి. ఇందులో చాలామంది కొన్నికొన్ని వర్గములకు ప్రతినిధులు. ఆయా వర్గములతరపున కొందరు ప్రతినిధులు విచారణనంతటిని గమనించుచుండిరి. సాక్ష్య మిచ్చినవారింగూర్చియు సాక్ష్యస్వరూపము గూర్చియు మిడిల్టన్‌గారు తీవ్రముగా వ్రాయుచున్నారు. చాలావరకు సాక్ష్యము కల్పితము, కేవలము అబద్ధము, కావలెనని లేనిపోనిది చెప్పుట ఇందులో చాలామంది ఖుమ్మతుచేయక, ఒక అబద్ధమునకు తోడ్పాటుగా మరియొక అబద్ధమును కల్పించుట అధికారులపై నిందలు వేయుటకు తీరని కోరిక." ఇత్యాది పోపియన్ సాక్ష్యమునుగూర్చి మిడిల్టన్‌గారిట్లనుచున్నారు: లేనిపోని అనుమానములను బలపరచుటకు కేవలము అబద్ధపుసాక్ష్యము చెప్పబడెను. చాలా సందర్భములను అబద్ధపు సాక్ష్యముతోటి మిడిల్టన్‌గా రుదాహరించుచున్నారు. అందులో ఒకటియిది. తన యింటిలో బిడ్డలు కాల్పులధ్వనికి మూర్ఛపోయిరని ఒక సాక్షి చెప్పెను. కాల్పులకు యింటికి 200 గజములు దూరమున్నప్పటికిని యిట్లాయెనట! 48 గంటలు వారు మూర్ఛదేరలేదట! కాని తాను నోట్లో నీరుపోయగానే వారికి తెలివివచ్చెనట. ఆ బిడ్డలకిల్లి వారిని మూర్ఛపడలి 2వ తేదిని తన పుట్టింటికిపోయెనట! గ్రామస్థులు చేసిన ఆరోపణలు చాలావరకు అబద్ధము. అతిశయోక్తులకు మితిలేదు. ఇంతమంది యింతగా చెప్పదానికి కొంతయైన సత్యముండదాయని అనుమానింపవచ్చును. కాని వీ రందరినిమనము ఎట్లున్నదశగా బురదనూరకే విసరినయెడల కొంతయైన అంటుకొనదాయనున ట్లున్నది.

జమ్మా మసీదు కాల్పులవిషయమునను మహమ్మదీయ నాయకులంగూర్చి మిడిల్టన్‌గారు తీవ్రముగా వ్రాయుచున్నారు. జనులను మసీదులో చేరుమని విజ్ఞాపించి తాము మాత్రము హాజరుకారైరి. నాయకులే అచట ఉన్నచో కొంతవరకు జనులను అగత్యము లేకుండ జేసియుండవచ్చును.

అధికారులనుగూడ మిడిల్టన్‌గారు విమర్శించుచున్నారు. శ్రీనగరులో ఊరేగింపు జరుగునే మోనని ముందుగా అధికారులు యేర్పాట్లు జేసికొనకపోవుట తప్పిదము. అనంతనాగమున స్థానికాధికారులు తమ బాధ్యతను గుర్తెఱింగి ప్రవర్తింపలేదు. గుంపును చెదరిపొమ్మని చేసిన బోధ పైపైననే చేయబడినదై యుండును. అధికారు లించుక చలించినవారై భీతిగొని వర్తించిరి.

శ్రీనగరులో జరిగిన అల్లరులను బట్టి మిడిల్టన్‌గారు నిర్ధారించునదేమనగా "ఈ ఆందోళన మంతయు ప్రభుత్వమునకు, ప్రభుత్వాధికారులకు యెదురుతిరిగినదే గాని యే ఒక్క సంఘమునకును వైరముగొని గాదని తోచుచున్నది." (ఆ. ప్రె.)

బెజవాడ

(ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, ఫిబ్రవరి 16.—

నిన్న సాయంకాలము పెద్ద బజారులో పేరేపి వెంకట్రామయ్య, ఎల్లే పెద్ది సుబ్రహ్మణ్యం వీరయ్యగార్లు విదేశకాణములవద్ద పికెటింగు చేయుటకు గాను జాతీయపతాకములు చేబూని రాగానే వారిని పోలీసువారు స్టేషనుకు తీసుకొని వెళ్లిరి. రాత్రి 8 గంటలకు తిరిగి వదలివేశిరి.

పోలీసు కాపలాలు

ఇదివరకు యెప్పుడు కాంగ్రెసువాదులను పోలీసువారు డ్రస్సు లేకుండా వుండి వాచి చేయుట ఆచారమయియున్నది. కాని నేటికి రెండురోజుల నుండి జొన్న విత్తుల కుటుంబ సుబ్బారావుగారి వద్ద డ్రస్సుతో వున్న కానిస్టేబిలు కాపలాయుంటూ సుబ్బారావుగారు యెక్కడ వుంటే అక్కడనే యుంటూయున్నాడు. యిటుల యెన్నాళ్లు వుంచెదరో తెలియదు.

పోలీసు జట్లు

నిన్న పికెటింగు జరిగినప్పటినుండి రిజర్వుపోలీసువారిని కొన్ని జట్లుగా యేర్పరచి కాలి నడకను పూరు అంతా త్రిప్పుచున్నారు.

బెజవాడ బజారు ధరలు

(నూ ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, ఫిబ్రవరి 17:—

	నుండి	వఱకు
బియ్యంబస్తా 1 కి పా. తూకం	రు	రు
రామసాగరాలు పా. 246	12-0-0	12-0-0
,, క్రొత్తవి	9-2-0	9-4-0
కనుమలు పాతవి ,,	9-12-0	10-4-0
,, క్రొత్తవి ,,	9-0-0	9-2-0
కొణామణి పాతవి ,,	9-12-0	10-0-0
,, క్రొత్తవి ,,	9-2-0	9-4-0
గులాబిఅక్కుల్లు పాతవి ,,	9-10-0	9-12-0
,, క్రొత్తవి	8-14-0	9-0-0
తెలుపుఅక్కుల్లు పాతవి ,,	10-8-0	11-0-0
,, క్రొత్తవి	9-4-0	9-8-0
ఫిల్లీభోగాలు పాతవి ,,	12-12-0	13-0-0
,, క్రొత్తవి	11-12-0	12-0-0
ఆసపన్నాలు పాతవి ,,	11-14-0	12-0-0
,, క్రొత్తవి ,,	10-10-0	10-12-0
నెం 24 రు పాతవి ,,	13-12-0	14-0-0
,, క్రొత్తవి ,,	11-12-0	12-0-0
వడ్లు బస్తా 1 కి 166 పా. చా॥		
అట్రగడాలు పాతవి ,,	5-1-0	5-2-0
,, క్రొత్తవి ,,	4-3-0	4-4-0
కనుమలు పాతవి ,,	4-7-0	4-8-0
,, క్రొత్తవి ,,	4-3-0	4-4-0
సన్నాలు పాతవి ,,	5-10-0	5-12-0
,, క్రొత్తవి ,,	5-4-0	5-5-0
కొణామణి పాతవి ,,	4-7-0	4-8-0
,, క్రొత్తవి ,,	4-3-0	4-4-0
అక్కుల్లు పాతవి ,,	4-8-0	4-9-0
,, క్రొత్తవి ,,	4-2-0	4-3-0
అపరాలు బస్తా 1-కి 26 కుంచములు॥-చా		
కందులు ,,	8-8-0	8-12-0
పచ్చపెసలు ,,	10-0-0	10-4-0
నల్లపెసలు పాతవి ,,	9-8-0	9-12-0
శనగలు పాతవి ,,	9-8-0	10-0-0
మినుములు ,, ,,	10-12-0	11-8-0
జనుములు ,, ,,	9-8-0	9-12-0
ఉలవలు ,, ,,	8-0-0	8-2-0
జొన్నలు ,, ,,	7-8-0	7-12-0
నువ్వులు ,, ,,	12-0-0	13-8-0
ఆలచందలు ,, ,,	8-0-0	8-4-0
రాగులు ,, ,,	5-8-0	6-0-0
సజ్జలు ,, ,,	5-0-0	6-8-0
దేశవాళి మిర్చి మణుగు 1-కి	8-4-0	8-12-0
నైజాం మిర్చి ,, ,,	2-8-0	3-0-0
క్రొత్త చింతపండు ,,	1-10-0	1-13-0
బెల్లం మణుగు ,,	1-7-0	1-8-0
వేరుశనగ ,, ,,	1-5-0	1-6-0
పసుపు పుట్టి 1-కి 20 మణు॥ చా॥	59-0-0	60-0-0
ప్రత్తి ,, ,,	28-0-0	30-0-0
దూది ,, ,,	98-0-0	100-0-0

పంచులు

నెల్లిమర్ల	డి. డబ్ల్యు.	25-14-6
చిట్టివలస	,,	25-8-6
కలకత్తా	,,	25-8-6
కలకత్తా	కరోడా	33-0-6

నెల్లిమర్ల చిట్టివలస యేలూరు సారాబు

	38 × 24	23-4-6
నెల్లిమర్ల	పురి	54-9-0
చిట్టివలస	,,	54-9-0
కలకత్తా	,,	54-9-0

ఆంధ్రదేశమందంతటను ప్రఖ్యాతిగాంచిన సాటి లేని మేటినాటకము
"సతీసక్కుబాయి"
నెల్లూరు వినాయక సినీమాహాలులో
గురువారము 25—2—32,
మద్రాసు విక్టోరియా పబ్లిక్ హాలులో
మంగళవారము 1—3—32,
బెజవాడ నాట్యమండలివారిచే ప్రదర్శింపబడును
తరుణము పోగొట్టుగొనకుడు

మౌలానా షౌ

అన్సారీగా సంభాషింపగ

అన్సారీ, అతుల్లాషాబుఖారీ నిరాకరించుట

ఢిల్లీ, ఫిబ్రవరి 17:—

ఇపుడు డాక్టరు అన్సారీగారును అర్హులు మెజిరిసు సంఘమునకు అధ్యక్షుడగు అతుల్లాషాబుఖారీగారును చెరసాలలో నున్నారు. వీరితో మాటలాడగోరెద నని షౌకతాలీగారు వ్రాసిరి. వీరిద్దరును గూడ నిరాకరించిరి.

(ఆ. ప్రె.)

గుంటూరు బజారుధరలు

(ప్రత్యేకవిలేఖరి)

17 2 32

	రు. అ. పై.	రు. అ. పై.
బియ్యము బస్తా 1 కి పా 246 చొ॥ మొదలు వరకు		
రామసాగరాలు	11 10 0	11 12 0
,, క్రొత్తవి	9 4 0	
కనుమలు 1 నెం	10 0 0	10 8 0
డిటో క్రొత్తవి	8 14 0	
మొలకొలుకులు	12 10 0	12 12 0
డిటో క్రొత్తవి		
ఫిల్లీభోగాలు	13 12 0	14 0 0
డిటో క్రొత్తవి		
వడ్లు బస్తా 1 కి 174 పా. సంచితో సహా		
అట్రగడాలు	5 12 0	
డిటో క్రొత్తవి	4 10 6	4 11 0
సన్నాలు	6 4 0	6 5 0
డిటో క్రొత్తవి	5 0 0	5 1 0
కనుమలు	4 14 0	5 2 0
డిటో క్రొత్తవి	4 7 0	4 7 0
మొలకొలుకులు	6 2 0	
డిటో క్రొత్తవి	5 0 0	
వేరుసెనగకాయలు మ 1 కి	1 8 0	
వేరుసెనగపప్పు బస్తా 1-కి 177 పా చా॥(రెడి) స్పెక్యులేషన్	14 4 0	14 6 0
డిటో (ఫిబ్రవరి ఆఖరుకు)	14 10 0	14 12 0
డిటో (మార్చి వాయిదా)	15 0 0	15 2 0
డిటో పప్పు బ 1-కి పా 177 చా॥ రెడి (కంపెని)	14 4 0	14 6 0
వేరుసెనగ పిండి		
పు 1-కి 500 పా చా॥	14 0 0	
మడ్డిపిండి	7 8

శాసనోల్లంఘనము చేయువారితో సంధిచేసికొనము

శాసనసభలో బొంబాయిగవర్నరుగారి ప్రసంగము

బొంబాయి, ఫిబ్రవరి 17:—

ఆదాయవ్యయపట్టికను గూర్చి చర్చించుటకు నేడు మధ్యాహ్నము బొంబాయిశాసనసభ సమావేశమయ్యెను. రాజధానియొక్క గవర్నరు ప్రారంభమున నుపన్యసించెను. సభకు గవర్నరు వచ్చి ఉపన్యసించుటవలన పోలీసుకాపలా జాస్తిగా పెట్టబడెను. గ్యాలరీలలోనున్న సి. ఐ. డి. వారు ప్రేక్షకస్థానములయొద్ద, భవనమునకు వెలుపల నియోజింపబడిరి. అగవర్నరుగారి ఉపన్యాసము తరువాత ఆర్థికసభ్యుడగు జి. బి. ప్రధాన్ గారు ఆదాయ వ్యయపట్టికనుగూర్చి యుపన్యసించిరి. తరువాత గురువారమువరకు సభ ఆపు చేయబడెను. గవర్నరు తన ఉపన్యాసమున నిట్లు చెప్పెను:—

"బలవంతమును మేము సాగనివ్వము. శాసనముల నుల్లంఘించువారితో సంధిచేసికొనము. ఈ పద్ధతుల నవలంబించువారు తమ కార్యములకు బాధ్యతసమ్మతముగా విధింపదగినశిక్షల నన్నిటిని అనుభవింపవలసివచ్చునని నేను హెచ్చరించుచున్నాను."

ఉపన్యాసములో చాలభాగమును రాజకీయ నితిగతులకు గవర్నరు వినియోగించెను. అర్డినెన్సులమూలకముగా పరిపాలింపవలసివచ్చుట చాల శోచనీయమైనను, ఐర్లాండునందలి పబ్లిక్ సేఫ్టీ ఆక్టుతోడను ఆంగ్లదేశమునందలి డిఫెన్సు ఆఫ్ ది రెల్మ్స్ ఆక్టుతోడను పోల్చిచూచినచో అర్డినెన్సు లెంతమాత్రమును కఠినము కావని ఆయన చెప్పి సంతసించెను.

చాలకాలమునుండి ప్రయత్నములుచేయుచు, కలహప్రియులై ఖరిగి తమ యనుచరులయందు ప్రోత్సాహించుచున్న కాంగ్రెస్ మహాసభ వారి చర్యల మూలకముగా తాము ఇట్టి కఠోరనిర్బంధ విధానమునకు గడబడవలసి వచ్చిన దని గవర్నరు గారు చెప్పిరి. కాంగ్రెసువారు న్యాయబద్ధమైన పద్ధతుల నవలంబింపరు. శాసనోల్లంఘనము నవలంబింతుమని బెదరించి ప్రభుత్వమువారిని లొంగదీయ వారు సంకల్పించిరి. కావున సవాలు నంగీకరించుటయా లేక లొంగుటయాయని ప్రభుత్వమువారు విచారించి సవాలు నంగీకరించుటను నిశ్చయించిరి.

అర్డినెన్సులవిషయమై చర్చించుచు నవి విరివిగ పబ్లిక్ సేఫ్టీఆక్టుకంటె చాల మృదువుగా నున్నవని ఆయన చెప్పెను. పోలాపూరు, మేలగాన్, పిరమగాన్, అహమ్మదాబాదు మున్నగు ప్రదేశములలో నేర్పడిన అరాజకమునుండి శాంతి యితులను పౌరులను తప్పించుటకు ప్రభుత్వమువారు త్వరగా చర్య గైకొనవలసివచ్చినది. కాంగ్రెస్ వారు దౌర్జన్యరాహిత్యమును నోటితో నుచ్చరించుచు చేతలలో మాత్రము దౌర్జన్యము నవలంబించుచున్నారని ఆయన చెప్పెను. ప్రజాస్వాతంత్ర్యమును కాపాడు ప్రధానవిధ్యుక్తమును ప్రభుత్వమువారు కెట్లు వదలి పెట్టగలరు? అవసరములకై ప్రయోగింపబడిన అర్డినెన్సులు అవసరము తొలగగానే ఉపసంహరింపబడును.

తరువాత గవర్నరుగారు రాజకీయములను వ్యాపారమును విడివిడిగా నుంచుటయొక్క ప్రాముఖ్యమును వివరించెను. కాంగ్రెస్ వారికి సహాయముచేసి మాటిమాటికి దుకాణములు మూసినచో నష్టము వర్తకులకే యని ఆయన చెప్పెను. హరతాళములవలన దేశమునకు చాల నష్టము కలుగుచున్నది. కాలక్రమమున ఇతర అధినివేశరాజ్యములతో సమానస్థానము భారతదేశము వహించుటకు తగిన నూతనరాజ్యాంగవిధానమును నిర్మించునిమిత్తము శాంతపరిస్థితుల నేర్పరుచుటకు ప్రభుత్వమువారు నిశ్చయించిరి. మాటిమాటికి దేశములో ఆక్రమములు ప్రబలుటచేత అభివృద్ధికి అలంకారము కలుగును. కష్టకాలమున సభవారు సాయపడవలసినదని గవర్నరుగారు కోరిరి.

ప్రభుత్వమువారి ఆదాయవ్యయపట్టికనుగూర్చి చెప్పుచు, ఆర్థికస్థితులు చాలకష్టముగా నుండుటచేత కొత్తపన్నులు విధింపవలసి వచ్చినదని గవర్నరు చెప్పెను. ఖర్చులు సాధ్యమైనంతవరకు తగ్గింపబడెనని ఆయన చెప్పెను. కార్యనిర్వాహకవర్గమునందు ఇద్దరు మంత్రులు, ఇద్దరు కార్యనిర్వాహక సభ్యులు మాత్రమే యుండునట్లు ప్రభుత్వమువారొక పద్ధతి తయారుచేసిరి. కాని క్రొత్త రాజ్యాంగసూత్రములు జరుగనుండగా దీనికి అనులపరుచుట సమంజసమా యని ఆసక్తి సంశయము కలుగుచున్నది.

ఉపన్యాసము 25 నిమిషములు పట్టెను. 3 గంటకు గవర్నరుగారు సభనుండి వెడలిపోయిరి.

ఉపన్యాసవివరములు

ఆర్యులారా,

పోయినసారి నే నీ సభలో నుపన్యసించినప్పటి నుండియు, ఈ రాజధాని చాల కష్టస్థితియందు పడుట తటస్థించినది. ఈ ఉద్యమమువలన సంభవించిన ఉపద్రవములు తొలగినవని యాశించుట సమంజసమే యైనను కష్టములన్నియు తొలగిన పనియెంతఆశతో నిండినవాడైనను తలపలిలుగాడు. దేశ ప్రభుత్వ మనునావ భయంకరమగు అలలతో నిండి ఉపద్రవకరముగా సముద్రములో నున్నది. అలలు నాలుగునైపులను అలముకొని నావను మ్రింగ నుద్యుక్తమై యున్నవి. కర్ణధారుని లెలిపి తేటలవలనగాని, చాకచక్యమువలనగాని నావ ఒడ్డున పడుట నుపాయము గానరాదు. ఈ కారణమునను గాను స్థితిగతులనన్నిటిని దాపరికములేక మీయెదుట పెట్టుచున్నాను. కావున ప్రజల ప్రతినిధులగు మీరు కష్టసీమల నెదుర్కొనుటలో మాకు సంపూర్ణముగా తోడ్పడుదురని నేను కోరుచున్నాను. ఈ కష్టముల నెదుర్కొనకపోయితిమా దేశమునందలి రాజకీయజీవనమునకు చేటు వచ్చును. దేశముయొక్క వర్తకవ్యాపారములకును చాల నష్టము వాటిల్లును.

గత సంవత్సరాంతమున విషమస్థితి యేర్పడిన సంగతిసందర్భములు మీ కందరకు తెలిసియేయున్నవి. నే నిచ్చట వానిని వివరించుట చర్విత చర్వణము. ఢిల్లీలో భారత శాసనసభవారి యెదుట నుపన్యసించుచు, సంయుక్త రాష్ట్ర ప్రభుత్వములవారు కాంగ్రెస్ ప్రతినిధులతో రాయబారములు జరుపుచుండగా నెట్లుకాంగ్రెస్ వారు పన్నుల నిరాకరణోద్యమమును ప్రారంభించి సంఘర్షణ తప్పనిపరిగా జేసిరో రాజప్రతినిధి స్పష్టపరిచెను.

ప్రజలలో 'యుద్ధప్రకృతము' పెంపొందించుచున్న కాంగ్రెస్ నాయకులు పోరాటమును తిరుగ ప్రారంభింప నుద్దేశించి యుండిరని వారి యుపన్యాసములవలన స్పష్టమగుచున్నది. లాఠీదెబ్బలను మాత్రమే గాక, గుండు దెబ్బలనుగూడ తిన సంసిద్ధులై యుండవలెనని హెచ్చరింపబడుచుండెను. అవసరమైనచో 10 లక్షల ప్రజల ప్రాణములనైనను ఆహుతి చేయుటకు వెనుదీయమని చెప్పబడుచుండెను. కాంగ్రెస్ వారు స్వయమైన రాజ్యాంగ పద్ధతుల ననుసరింప సంసిద్ధులై యుండలేదని వీనివలన స్పష్టమగుచున్నది. తత్ఫలముగా శాసనోల్లంఘనమును తిరగ ప్రారంభించెదమని బెదరించి ప్రభుత్వమువారిని లొంగదీయ వారు సంకల్పించిరి. ఈ స్థితిగతులలో సవాలు నంగీకరించుటయా లేక లొంగుటయా యని ప్రభుత్వమువారు తేల్చుకొనవలసివచ్చెను. దేశమును ఉపద్రవము పాలుచేయుచున్న ఈ ఉద్యమమును తుదిముట్టించుటొక్కటియే ప్రతిక్రియయని మేము నిశ్చయించితిమి. ఆలస్యము చేయుటవలన ఉపద్రవము కలుగునట్లు తోచెను. విధిలేక మేము పోరాటములో ప్రవేశింపవలసినవారమైతిమి. మేము అనుసరించినపద్ధతి న్యాయమైనదని ఎవ్వరును సందేహింపరని నేను ధైర్యముగా చెప్పగలను.

అర్డినెన్సులు

ఇప్పుడు మీలో నధికులు మనస్సులలో ప్రధానముగానున్న విషయములనుగూర్చి, అనగా అర్డినెన్సులనుగూర్చి చెప్పుదును. సాధారణచట్టముల ద్వారా రాజ్యపరిపాలన గావింపక అర్డినెన్సుల మూలకముగా రాజ్యమును సాగించుట యవసరమగుట కందరమును శోచించుచున్నాము. కాని ఈసందర్భములో నొక్క విషయము మీకు జ్ఞాపకము చేయవలసియున్నది. ఇతరదేశములలోగూడ నిట్టి శాసనములు చేయుట తటస్థించెను. ఆంగ్లదేశములో డిఫెన్సు ఆఫ్ ది రెల్మ్స్ ఆక్టు చేయబడెను. ఐర్లాండులో పబ్లిక్ సేఫ్టీ ఆక్టు గూడ యిట్టిదే. ఈఆక్టు ఒకజాతీయ ప్రభుత్వమువారిచే జేయబడెను. దీనితో పోల్చి మూచినచో బొంబాయియందు అమలుజరుపబడినఅర్డినెన్సులు చాల సరళముగా నున్నవి. నేను చెప్పదలచిన దేమనగా, కార్యనిర్వాహకము వారు తీవ్రచర్యలకు గడంగవలసినస్థితులు అప్పుడప్పుడు ఒక్కొక దేశమునందు ఉదయించును. డిసెంబరులో యిట్టి స్థితియేర్పడెననుటకు సందియమేమియు లేదు. ఈ 10 సంవత్సరములలో ఈరాజధానిచరిత్ర మనము గమనించినచో, మేలగాను, పర్మగాన్, అహమ్మదాబాదు, పోలాపూరు మున్నగు ప్రదేశములలో జరిగిన సందరగోళముల నాలోచించినచో అనేకరోజుల పర్యంతము ఈనగరమునందు దుండగీండ్లు చెలరేగి రమవిషయము నాలోచించినచో శాంతియుతులగు పౌరులను రక్షించుటకు ప్రభుత్వమువారవలంబించిన పద్ధతులు సత్యమైనవి కావని చెప్పువారెవ్వరుందురు? కాంగ్రెస్ వారు దౌర్జన్యరాహిత్యమునినోటితో చెప్పుచుందురు. జాతివైషమ్యమునకు ప్రజలను రెచ్చగొట్టినచో శాంతి, దౌర్జన్యరాహిత్య మెచ్చటనుండును? ఇట్లుజరుగనిచ్చినచో, ప్రభుత్వము వారు పౌరులస్వాతంత్ర్యమును రక్షించుట యనెడి ప్రధానధర్మమునకు తిప్పివారగుదురు. కాని అర్డినెన్సులు అవసరమునకై అమలుపరుపబడినవి. అవసరము తొలగగానే అవిగూడ ఉపసంహరింపబడును. ఎవ్వరైనను న్యాయబద్ధముగా ఆందోళనము చేసినచో మాకు తగాదా లేదు. కాని బలవంతపెట్టు పద్ధతులను మేము సాగనివ్వము. శాసనములను ఉల్లంఘించువారితో సంధికి యెంతమాత్రమును గడంగము. ఈశాసన వ్యతిరిక్త కార్యములను అవలంబించువారు న్యాయశాస్త్రరీత్యా విధింపబడు శిక్షలను సంపూర్ణముగా ననుభవింపవలసి వచ్చునని నేను హెచ్చరించుచున్నాను.

ఆర్థికస్థితి

ఆర్థికస్థితి మంకను నాకు ఆందోళన కలుగజేయుచున్నది. ప్రపంచమునందంతటను యిట్టిస్థితిగానే యున్నది. ఈస్థితినిచూపుటకు మొదటి మరకు లార్డర్థస్థానము. కావున నీసందర్భమున శాసనోల్లంఘనోద్యమమునకు సహాయము చేయుచుండి వర్తకులను ఖుడించుటయందు నాతో మీ రేకీభవింతురని నేనుతలతును. వ్యాపారముజరుగవలెను. బొంబాయివ్యాపారము పోయినచో నింకొకనగరము ఆవ్యాపారమును గ్రహించి బాగుపడును. మరల నది యెప్పుడును బొంబాయికి తిరిగిరాదు. ఇప్పటికే యిట్టినూచనలు కలవు.

మాటిమాటికి బజారులను మూయుటవలన చాల ప్రమాదముకలదు. బొంబాయినుండి పలాలకు సరుకులు పోకపోవుటవలన వర్తకులేగాక, వ్యవసాయదార్లుగూడ చాల నష్టపడుదురు. పెద్ద వర్తకులు తాత్కాలిక నష్టమేయని తలచినను చిన్నవర్తకులు చాల నష్టపడి వర్తకము నాపివేయవలసి వచ్చును. సాంఘిక బహిష్కారమునకు మీరు భయపడుచున్నారని నే నెరుగుదును. కాని మీరు రాజకీయములను, వ్యాపారమును కలుపరాదు. వానిని విడివిడిగా నుంచవలెను. తమ చర్యవలన బొంబాయి వర్తకులు, తమకును, తమ నగరమునకును, రాజధాని కంతటికిని తీరనినష్టము చేకూర్చుచున్నారని నేను నాశక్తికొలది హెచ్చరించుచున్నాను.

అదృష్టవశమున నిట్టి నష్టములున్నట్లు చాల మంది గుర్తించుచున్నారని తెలిసికొనుటకు సంతసమగుచున్నది. దుకాణములను మూయకుండ వ్యాపారము చేయువారికి ప్రభుత్వమువారు వీలైన సాయమునంతయు చేయుదురు.

ఆదాయవ్యయపట్టిక

ఈ విషయమై చాల వివరముగా చెప్పగ, ఆర్థికసభ్యుడు త్వరలో నీ విషయమును గూర్చి చెప్పనున్నాడు. కాని రెండు ముఖ్య విషయములుమాత్ర మిచ్చట తెలుపుచున్నాను. ప్రస్తుతస్థితిగతులలో, చాల అవసరమగుటచే మేము క్రొత్తపన్నులను విధించుట కంగీకరించితిమి. ఆదాయవ్యయములను సరిచేయుట ప్రస్తుతావసరము. లేదా, మనచేతనైన అన్నివిధముల లోటును తగ్గించవలెను. చేయదగినవి మూడుకార్యములు (1) తక్షణము ఖర్చులను తగ్గించుట, (2) తీవ్రమైన పునర్నిర్మాణము. (3) ద్రవ్యమును అధికవృద్ధికై వినియోగించుట.

ఖర్చులను తగ్గించుటకు వీలైనదంతయు మేము చేసితిమి. ఇంకా తగ్గించినచో ప్రభుత్వమువారు చేయవలసిన కార్యముల నవేకములను మానుకొనవలసివచ్చును. ఈవిషయమునుగూర్చి ఆర్థికసభ్యుడుచెప్పు విషయములు మీకు వచ్చునని తలతును. ఒకనిపుణులసంఘము నేర్పరిచి యింకా ఖర్చులను తగ్గించు యేర్పాటుల నాలోచింతుము. కార్యనిర్వాహక సంఘమునందుగల సభ్యులనుంచుట విషయమై విచారించితిమి కాని యిప్పుడు యిట్లుచేయుట సమంజసమా యని సందేహము బొడముచున్నది.

శాసనోల్లంఘనోద్యమమును గూర్చి ఉపన్యాసముయొక్క ప్రారంభమున చెప్పితిని. మా పద్ధతిలో నది చాల ముఖ్యమని నేనట్లు చేయలేదు. శాంతిస్థాపనకై యీ పద్ధతి అవసరమని మేము ఈ పద్ధతుల నవలంబింపవలసి వచ్చెను. నూతన రాజ్యాంగ విధానమును నిర్మించుటకు శాంత పరిస్థితు లవసరమైయున్నవి. కాలక్రమమున యితర అధినివేశరాజ్యములతో సమానస్థానము నాక్రమించు రాజ్యాంగమును భారతదేశమునకు మేము వాగ్దానము చేసితిమి. ప్రభుత్వమువారి మాటలు అస్పష్టముగానున్నవం అనేకులనుచున్నారు. కాని యింతకంటె స్పష్టమేమియులేదు. మా కమిటీలు రాత్రిబగళ్లు చర్చించుచున్నవి. ఎప్పుడో అమలుపరుచు రాజ్యాంగవిధానము తయారుచేయబడుటలేదు. సాధ్యమైనంతత్వరలో అమలుపరుపబడు విధానము యేర్పరుపబడుచున్నది. అన్నిదేశములలోనున్న రత్నములు, మినపాయింపులకు లోబడి ఈ రాష్ట్రమునకు సంపూర్ణబాధ్యతాయుత పరిపాలనము ఒసంగబడుచున్నది. భారతదేశములో అనేకమైన సంఘములున్నవి. వానికి రత్నములు చాల అవసరము. ప్రస్తుత కల్లోలములు నేను చెప్పినమాటలను గ్రుడ్డపరుపగలవు.

ఆర్థికస్థితులు కానుపడునను ఆశలుకలవు. అప్పుడప్పుడు గందరగోళములు జరుగుటవలన లాభమే మి? మనకు ఆశలు పరిపూర్ణతనొందకుండుటయే నా? ఈ సందర్భమున ప్రభుత్వమువారి కందరు సహాయము చేయవలసినదని కోరుచున్నాను. విప్లవోద్యమమునకు సహాయముచేయకుండుట మాత్రమే చాలదు. ధైర్యముతో మాపక్షమాని పాటుబడవలెనని కోరుచున్నాను. ఇట్లు చేసినచో నేను ఉద్యోగమును వదలులోగా బొంబాయి భారతదేశములో అత్యుత్తమ రేవుపట్టణమై వెలయునట్లును బొంబాయిరాష్ట్రము శాంతిసౌఖ్యములతో నోలలాడునట్లును, బాధ్యతాయుత ప్రభుత్వమువలన గలుగు లాభములు బొంబాయి ప్రాంతమునకు నిరవగు నేను చేయగలనని ధైర్యముగా చెప్పగలను.

ఆర్థికసభ్యుని యుపన్యాసము

ఆదాయ వ్యయపట్టికనుగూర్చి ఆర్థిక సభ్యుడగు సర్ ప్రధాన్ గారుపన్యసించుచు జరుగుచున్న వత్సరమునందలి స్థితిగతులను వివరించెను. ఆయన యిట్లు చెప్పెను: మన ఆదాయములలో లోటులు 73 లక్షలగును. మొత్తము నష్టము 111 లక్షలు. ఈమొత్తము తయారు అస్పష్టమవలసి వచ్చును. వచ్చేసంవత్సరపు ఆయవ్యయపట్టికలో దీనికి యేర్పాటు చేయుచున్నాము."

1931-32 సంవత్సరపు సూచనలను గూర్చి చెప్పుచు 73 లక్షల లోటువచ్చునని ఆర్థికసభ్యుడు చెప్పెను. పరిపాలనా ఖర్చులనుగూర్చి విచారించుటకు నిపుణుల సంఘము నియమింపబడునని చెప్పెను. ఈసంగతి యిదివరకు భారత ప్రభుత్వమువారి ఆడిటర్ జనరలుగా నుండిన సర్ ఫ్రీడ్రిక్ గాంట్లెటుగారిని నియమింప ప్రయత్నించుచున్నామని ఆయన చెప్పెను. (ఆ. ప్రె.)

బ్రిటిషు కార్మికపక్షమువారి అభిశంసన తీర్మానము

విగిపోవుట

లండన్, ఫిబ్రవరి 17:—

బ్రిటిషు ఆర్థిక స్థితిమును మరల నిర్మించుటకు ప్రభుత్వమువారు కావలిసిన చర్యను తీసికొనవలెనని చేయబడిన అభిశంసన తీర్మానము కామన్సు సభలో వీగిపోయెను 415 గురు ప్రతికూలురు. 89 అనుకూలురుగ మండిరి. (రూటరు)

PEARS' SOAP

ధర చాలా తగ్గింపు చేయబడెను

మంచివార్త లివిగో—పియర్సు ట్రాన్సుపరెంటు గ్లిసరిన్ సబ్బుయొక్క ధర చాలా తగ్గించబడెను. అత్యుత్తమైన ఈ సబ్బుయొక్క చల్లదనము నిచ్చెడి గుణములే దానిని ప్రపంచమెల్లెడ ప్రఖ్యాతిబడయజేసినవి. ఇప్పుడు దాని తక్కువ ధర అందరి కనుకూలముగా నున్నది.

X-P 1-95A

బర్మా శాసనసభ

నూలువడుకు తీర్మానము: ప్రభుత్వపరాజయము

రంగూను, ఫిబ్రవరి 17:—

బర్మాశాసనసభ కడు తీరిగి సమావేశమగును. బర్మారాండు టేబిలు సభ జరిగినప్పుడు ప్రధాన మంత్రిగా రొనంగిన యుపన్యాసమును గూర్చి చర్చింపబడును.

గ్రామములో రాట్నములపై నూలువడుకుటయు, మగ్గములపై నేత నేయుటయును ప్రజలకు నేర్పించుటకై పారిశ్రామిక శిక్షణాలయముల నెలకొల్పవలయునను తీర్మానము సభలో నుపపాదింపబడెను. తీర్మానమును అమలులో పెట్టుటకు చాలచిక్కులు కలవని యు ధనము కూడ తగినంత లేదనియు ప్రభుత్వమువారు తీర్మానమును ప్రతిఘటించిరి. కాని 6 వోట్లు తీర్మానమునకనుకూలం రనువారిపక్షమున హెచ్చుగా వచ్చుటవల్ల తీర్మానము నెగ్గెను. ప్రభుత్వపక్షమునకు పరాజయ మయ్యెను. (ఆ. ప్రె.)

నెత్తిచర్మమునకు వ్యాధియా?

జాంబక్ చుండు, తీట, ఎక్జెమ, తామర మున్నగు వ్యాధులను శీఘ్రముగా కుదుర్చును

చర్మవ్యాధులు నెత్తిచుండు మిక్కిలి త్వరితముగ వ్యాపించును. ఇంతటి అంటువ్యాధి మరియొకటి లేదు. తామర, చుండు, ఎక్జెమ మున్నగు వ్యాధులు, కొంచెము దురదగా నున్న శరీరమునకు తగిలిన వెంటనే యంటుకొనును. చుండు, బట్టతలమచ్చలు, మున్నగు నెత్తిచర్మవ్యాధులను సుఖప్రదముగా కుదుర్చుటకు మీరు జాంబక్ నుపయోగింపవలయును. అద్భుతమైన యీవైద్య మూలికాంజనము మిక్కిలి శ్రేష్ఠముగా తయారు చేయబడుటచేత వ్యాధిగలచోట మర్దించినంతనే యది వ్యాధిమూలబీజమువరకును జొచ్చి శుద్ధపరచును.

జాంబక్ దురదను, బాధను అతివిచిత్రముగా నాపివేయును. గట్టి బుడిపెలు మున్నగువాటిని మృదువుచేయును. వ్యాధిక్రిములను సంహరించును. శిరోజములను మాడుపట్టును ఆరోగ్యముగా కాపాడును. మాడును జాంబక్ మెడిసినలు సబ్బుతో తోమి కడిగిన, చికిత్స కెంతయు సహాయకరమగును.

జాంబక్ నెల్లప్పుడు సిద్ధముగా నుంచుకొనుడు. రోసికొనుట, కాలుట, నలుగుట మున్నగు ప్రమాదములకు జాడుడు. మొటిమలు మున్నగువాటికి కూడ నుపయోగింపుడు. వ్రణములు, విషగ్రంథులు, కత్తిదెబ్బ తీట, చెడ్డకాళ్లు, మూలవ్యాధి వగైరాలను బాగుగా కుదుర్చును. జాంబక్ వాడు జంతుసంబంధమైన క్రొవ్వు పదార్థములు చేరలేదు. కెమిస్టు లందరియొద్దను, డౌషధవిక్రేతల యొద్దను పెట్టె 1 కి రు 1-0-0, లేక రు 2-4-0 వంతున దొరకును. ఏజెంట్లు:—

మెస్సర్సు దాదా అండు కో.,

52, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు

(ZAMBUCK)

SAFE MILK

ఎల్లకాలములందు సుఖదాయకము. ఎండ లెంతతీవ్రముగా నున్నవేమి? ఎచ్చటనైనను సుఖమే. ఏలనన, అది మార్పు చెందదు. మరియు, విటమిన్లు అన్నియు అందు మిళితమై యుండి, అపాయకరమైన క్రిములు లేకుండుటచే, సుఖమైనది. దుర్ముధూ? మిశ్రమము కాకుండునట్లును అపాయము లేకుండులాగును భద్రముగా నీలు చేయబడియుండుటచే సుఖకరమైనది. గృహము నందెట్టి వినియోగములకైనను గొల్లభామపాలనే ఉపయోగింపుడు.

MILKMAID
PREPARED IN SWITZERLAND
MILK

రెట్టింపు బలము

Flyosan

REGISTERED TRADE MARK

కీటకములను శీఘ్రముగా చంపును. దుర్గంధమును కలిగించదు. 8036

జై భారత్ ఇన్స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, మదరాసు.

(లైఫ్ ఎస్యూరెన్సు కంపెనీ అక్టు కింద రిజిస్టరు చేయబడినది)

ఉచితభీమా చెల్లింపబడిన క్లైములు మొత్తం.

ఆగస్టు	రు	2015—3—0
సెప్టెంబరు	రు	3031—0—0
అక్టోబరు	రు	4424—0—0
నవంబరు	రు	5454—6—0

బీమాదారులకును, భాగ్యవంతులకు యొక్క లాభము కలుగజేయు దీని యద్భుతమగు అభివృద్ధిని గమనింపుడు. చెల్లింపబడిన క్లైములు మొత్తం రు 15,000 మించినది.

ప్రవేశరుసుము రు. 5-8-0 నెలవారీ వాయిదా సొమ్ము రు. 1-0-0

15,000 మంది పాలిసీ హోల్డర్లు ఇదివరకే చేరియున్నారు.

ఏజెంట్లకు సమీచీన షరతులు!

పాలిసీ హోల్డర్లకు అధిక లాభములు.

కావలెను: ఏజెంట్లు, చీఫ్ ఏజెంట్లు బ్రాంచీ మేనేజరు రు 50 మొదలు రు 800 వరకు గల జీతములపైగాని లేక కమీషన్ పద్ధతిపైగా పని చేయుగలవారు కావలెను.

వార్తావళి

దేశీయవార్తలు

మీరాబెనుగారికి 3 నెలల శిక్ష విధింపబడెను. 5

బెంగాలు శాసనసభయందు కొమిల్లాకాల్పులనుగూర్చి ప్రకటన 6

బొంబాయి శాసనసభలో గవర్నరుగారి ప్రకటన-సంధి అసంభవమనుట 3

బొంబాయిలు కల్లుపాటల సందర్భమున మొత్తము అరెస్టులు 105 5

భారత శాసనసభా భవనమునందు పోలీసువారి అవిధేయత 2

బర్మా శాసనసభయందు నూలువడుకు తీర్మానము ఆమోదింపబడెను. 3

కాశ్మీరమునందు సెప్టెంబరు అల్లరుల గూర్చి విచారణకర్త మిడిల్‌టనుగారి నివేదిక 2

విదేశవార్తలు

చీనావారికి జపాను ప్రభుత్వపు అంత్యసందేహము 5

వార్తానిరోధము గూర్చి కామన్సుసభలో ప్రశ్నలు 5

స్థానికవార్తలు 6



ఆంధ్రపత్రిక

1932 సం॥ ఫిబ్రవరినెల 18-వ తేది గురువారము

వాణిజ్య సంబంధము

ఇంగ్లండు ఇండియాల వాణిజ్యసంబంధ మెటు లుండవలయు ననుచర్చ ఇంగ్లండులో చెలరేగుచున్నది. అటావాలో జరిగెడి సామ్రాజ్య ఆర్థికసమావేశమునందు దీనిని నిర్ణయింపవలయునను ఆతురము బ్రిటీషువారి కేర్పడియున్నది. హిందూదేశము రాజకీయముగ అధినివేశస్వాతంత్ర్యము పడయకపోయినను, ఆర్థికముగ మాత్రము ఇంగ్లండు ఇండియాలకు మధ్య ఇంగ్లండుకును అధినివేశరాజ్యములకును గల సంబంధ మేర్పడవలయు నని కోరువారు కలరు. సామ్రాజ్యవాణిజ్యముపైనను ముఖ్యముగ బ్రిటీషు వాణిజ్యముపైనను హిందూదేశము ప్రత్యేకాభిమానము జూపవలయునని కన్సర్వేటీవుపక్షమువారు తరుచుగ కోరుచున్నారు. కాని అధినివేశరాజ్యములకుండు స్వాతంత్ర్యమును హిందూదేశమునకు ప్రసాదించుటకు మాత్రము వీరు సంసిద్ధులుగ లేరు. సామ్రాజ్యవాణిజ్యముపై గాని, బ్రిటీషువాణిజ్యముపై గాని, హిందూదేశ మభిమానము జూపవలయు ననిన, అది మనస్స్ఫూర్తి యగునదిగ నుండవలయును గాని, బలవంత మేమియు నుండగూడదు. ఇంగ్లండుతో గాని, ఇతర అధినివేశరాజ్యములతో గాని, వాణిజ్యపు ఏర్పాటుల గావించుకొనుటకు, హిందూదేశమునకు స్వేచ్ఛ యుండవలయును. అప్పుడుగాని, ప్రత్యేకపు ఏర్పాటుల నంగీకరించుటకు, హిందూదేశమునకు శక్తి యలవడజాలదు.

హైందవ రాజకీయ స్వాతంత్ర్యసమస్యకును, ఆర్థికపు ఒడంబడికలకును అవినాభావ సంబంధము గలదు. కాని, మార్నింగుపోస్టు పత్రికమాత్రము, హిందూదేశముపై బ్రిటీషు వాణిజ్యాభిమానమును బలవంతముగ జొప్పింపగోరుచున్నది. హిందూదేశపు ఆర్థికవిధానముపై ఇంగ్లండుకుగల అధికారము తొలగెనని మార్నింగుపోస్టుపత్రిక వగచుచు, లాంకుషైరు వర్తకము రానురాను క్షీణించుచున్నందున, బ్రిటీషుప్రభుత్వమువారు తటస్థభావమును వదలి, ఇండియా ఇంగ్లండుల వాణిజ్యసంబంధమును వెంటనే నిర్ణయింపవలె నని, కోరుచున్నది. దీనియర్థమేమి? బ్రిటీషువర్తకమునను, హిందూదేశము తోడ్పడునటుల, హిందూదేశమును బలవంతపెట్టవలయు ననుభావము కనుపించును. మారకపు రేటునిర్ణయము, కొంతవరకు మార్నింగుపోస్టుపత్రిక కోర్కెను నెరవేర్ప గలిగెను. కాని, హిందూదేశము బ్రిటీషువాణిజ్యముపై ప్రత్యేకాభిమానము జూపనటుల బలవంతపెట్టుచో, మార్నింగు పోస్టుపత్రిక కోర్కె పూర్తిగ నెరవేరును. ఈపత్రిక కన్సర్వేటీవుల యభిప్రాయమును వ్యక్తపరచుచుండును గాన, త్వరలో నిట్టి యేర్పాటు అమలులోనికివచ్చుచో వింత యుండదు. ప్రస్తుతస్థితిలో ఏది ఎన్నడు తటస్థించునో యూహింప వీలులేకున్నది. ఈసమయమున హిందూదేశ మెట్టికష్టములకయినను లోనగుట కవకాశము గలదు.

సామ్రాజ్య వాణిజ్యాభిమానపద్ధతిని భారతీయనాయకులు చిరకాలము నుండియు ఏవగించుచు, హిందూదేశము తన కనువగు వాణిజ్యవిధానమును నిర్ణయించుకొనుటకు హక్కుగలిగి యుండవలె నని, చాటుచు డిరి. కాని, కొంతకాలమునుండియు, ఇంపీరియల్ ప్రిఫరెన్సుపద్ధతి హిందూదేశమున దొడ్డిత్రోవన ప్రవేశించుచునే యుండెను. బ్రిటీషు ఉక్కువిషయమునను, బ్రిటీషు వస్త్రముల విషయమునను, ఇట్టి యేర్పాటు కొంతవర కంగీకరింపబడెను. భారతశాసనసభ్యుల అసమ్మతి నిరర్థకమయ్యెను. ఇట్టి విధానమును విస్తరింపజేసి, హిందూదేశమునకు దీనిని శాశ్వతముగ నంటగట్టవలయు ననుమోహ కన్సర్వేటీవు పత్రికలద్వారా వెలువడుచున్నది. ఈసమయమున ఇంగ్లండు తీవ్రసుంకములవిధానము నవలంబించి, విదేశవస్తువులపై అధికమగు సుంకములను విధింపనారంభించినది. రాబోవు సామ్రాజ్యార్థిక సభలో సామ్రాజ్యవస్తువులపై అభిమానము జూపి, వీనిపై తక్కువ సుంకములను విధించుటకు, ఇంగ్లండు అంగీకరింపవచ్చును. సామ్రాజ్యమునందు స్వేచ్ఛావాణిజ్యము జరుగునటులను, సామ్రాజ్యపు వెలుపలి వస్తువులపై మాత్రము దిగుమతిసుంకములను నధికముగ విధించునటులను, ఒడంబడిక జరుగవచ్చును. ఇంగ్లండు హిందూదేశపువస్తువులపై తక్కువ సుంకములను విధించునెడల, హిందూదేశముగూడ బ్రిటీషు వస్తువులపై తక్కువసుంకములను విధింపవలెనని, అట్టావా సమావేశము నిర్ణయింపవచ్చును.

కాని, యీవిషయమై హైందవ ప్రజాభిప్రాయమును సామ్రాజ్యార్థిక సమావేశములో వెలిబుచ్చుటకు గాని, దానిని యీసమావేశమువా రామోదించునటుల జేయుటకు గాని, హిందూదేశమునకు శక్తి చాలదని తెలిసినవిషయమే. హిందూదేశముతరఫున ప్రభుత్వ ప్రతినిధులుగ నియమింపబడువారు, ప్రజాభిప్రాయమును తెలుప సమర్థులు గారని, ప్రత్యేకముగ వివరింపబనిలేదు. ఈకారణముచేతనే ఇండియాప్రభుత్వము ప్రజలకు బాధ్యత వహింపనంతవరకు, హైందవాభిప్రాయము సామ్రాజ్యసమావేశములలో గాని, అంతర్జాతీయసమావేశములలో గాని, వెలువడుటకు స్వేచ్ఛావకాశముండదు. అట్టిబాధ్యత నొసగకముందే, హిందూదేశముపై వాణిజ్యపు ఏర్పాటులను జొప్పింపవలయు నన్నచో కన్సర్వేటీవు పక్షమువారికి గలదని, వెల్లడియగుచున్నది. ఈవాదమును బలపరచుటకు గాను, లండను టైమ్సుపత్రికలో సర్ జహాంగీరు కోయాజీగా రొక దీర్ఘవ్యాసమును వ్రాసినటుల, విదేశవార్తలు దెలుపుచున్నవి. పూర్వకాలపు సామ్రాజ్య వాణిజ్యాభిమానసిద్ధాంతమును తాము ప్రతిపాదించుట లేదనియు, తామిపుడు ఇంగ్లండు ఇండియాల మధ్య ఏర్పడవలసిన పరస్పరవాణిజ్యసంబంధము నిర్ణయము గావలయు నని మాత్రమే కోరుచున్నామనియు, దెలిపిరి. కాని, ప్రాతసిద్ధాంతమునకును, వీ రిపుడు దెలిపెడి క్రొత్తసిద్ధాంతమునకును ఎంచదగిన భేదము గనుపింపదు. ఇంగ్లండు ఇండియాల రాజకీయసంబంధము నిర్ణయింపబడినగాని, వాణిజ్యసంబంధమును నిర్ణయించుటకు సాధ్యపడదని, సర్ జహాంగీరుగారు గ్రహించుట మేలు. హిందూదేశము పరాధీనస్థితిలో నుండునంతవరకు, హిందూదేశవాణిజ్యసంబంధము ఇంగ్లండుచేనిర్ణయింపబడుచుండును. అందుచే, ప్రత్యేకపు టొడంబడికతో బనియేయుండదు. ఇండియా ఇంగ్లండుతో తన వాణిజ్యసంబంధమును ఐచ్ఛికముగ నిర్ణయించుకొనవలయు ననిన, హిందూదేశమునకు రాజకీయస్వేచ్ఛ లభించుట యవసరము. లేనియెడల, మార్నింగుపోస్టు సూచించిన బలవంతమే కొనసాగును. ఇంగ్లండు ఇండియాలు వాణిజ్యవిషయములందు పరస్పరాభిమానము జూపుచో, రెంటికిని లాభము చేకూరునని, సర్ జహాంగీరుగారు భావించుచున్నారు. కాని, పరిశ్రమలందు విశేషాభివృద్ధిగాంచిన ఇంగ్లండు, హిందూదేశమునందప్పుడప్పుడే పైకివచ్చుచున్న పరిశ్రమలను సులభముగ నిరోధింపగలదు. హిందూదేశమునకు బ్రిటీషు పెట్టుబడి లభించునని ఆశజూపుట వ్యర్థము. ఇది యొకవేళ చేకూరినను, లాభములన్నియు బ్రిటీషువారికే పోవును గాన, హిందూదేశమునకు ఎంచదగినప్రయోజనము గలుగదు. రాజకీయసమస్య తృప్తికరముగ పరిష్కారము గాకముందు, ఇంగ్లండు ఇండియాల వాణిజ్యసంబంధము అనుకూలముగ నిర్ణయింపబడుట సుకరము గాదు గావున, ఈ విషయమై యిప్పుడు తొందరపడవలసిన అవసరము గనుపింపదు. సర్ జహాంగీరుగారు, రాబోవు సామ్రాజ్యార్థిక సమావేశమునకు, హిందూదేశప్రతినిధిగ నియమింపబడుదు రని వదంతి ప్రబలి యుండుటచే, వీరి యభిప్రాయములు మరింతసందేహమును పురికొల్పుచున్నవి.

బొంబాయి శాసనసభ : గవర్నరుగారి ప్రసంగము

బొంబాయిశాసనసభలో బడ్జెటు ప్రవేశపెట్టబడినది. ఈసభను ప్రారంభించుచు, గవర్నరుగారు గావించిన ప్రసంగము, ఇతరరాష్ట్రముల గవర్నరులు గావించుచున్న ప్రసంగముల బోలియున్నది. అందరును ఒక్కత్రోవనే త్రొక్కుచున్నారు. ఇండియామంత్రి మొదలు, రాష్ట్రముల గవర్నరులవరకును, రాజీ పనికిరాదని, ఏకగ్రీవముగ చాటుచున్నారు. వీరు సూచించెడి కారణములలోగూడ అణుమాత్రము భేదము గనుపింపదు. కాంగ్రెసును పూర్తిగ అణచివైచినగాని, శాంతి గుదురదనుభావము వ్యక్తమగుచున్నది. ప్రస్తుతనిర్బంధములు తప్పని సరియయ్యె నని, వీరు దెలుపుచున్నారు. బొంబాయి గవర్నరుగారు ఆర్డినెన్సుల గూర్చి ముచ్చటించుచు, ఐర్లెండులో నవలంబింపబడిన నిర్బంధములకన్నను దివి సామ్యముగ నున్నవని కూడ చాటిరి. ఐర్లెండుసామ్యమును వీరు చూపియుండుట, విచిత్రము. ఐర్లెండులో దౌర్జన్యము నణచుటకు ప్రభుత్వమువారు ప్రయత్నింపవలసివచ్చెను. హిందూదేశములో ప్రస్తుతోద్యమసంబంధమున దౌర్జన్యము దాదాపుగ లేదని, ఇండియామంత్రిగారే యిటీవల దెలిపియుండుటచే, అహింస నణచుట కింత తీవ్రనిర్బంధము నవసరమయ్యెనని తలంచుటకు సాధ్యపడకున్నది. తీవ్రనిర్బంధములవలన, ఐర్లెండులో నయినను శాంతి గుదురలేదని తెలిసినవిషయమే. ఐరిషుప్రతినిధులతో బ్రిటీషుప్రభుత్వమువారు రాజీ చేసికొని, ఐర్లెండుకు స్వేచ్ఛ నిచ్చినపిమ్మటనే ఐర్లెండులో శాంతి గుదిరెను హిందూదేశమునందు, తీవ్రనిర్బంధములవలన, శాంతి గుదురునని గాని, ప్రజలలో సంతృప్తి గలుగునని గాని, వీనిమూలమున ఇంగ్లండు ఇండియాలమధ్య సఖ్యము బలపడు ననిగాని, తలంచుట కవకాశము లేకున్నది. మితవాదులు గూడ ఇటులనే భావించుచున్నారు. వణిక్సంఘమువారును ఇటులనే భావించుచున్నారు. కాంగ్రెసేతరాభిప్రాయముగూడ, నిర్బంధముల పట్ల అసమ్మతిని దెలుపుచున్నది. తాము తలపెట్టిన నిర్బంధవిధానమునకు అన్నిపక్షములవారును పూర్తిగ తోడ్పడవలయును గాని, తూష్ణీంభావము వహించి ప్రయోజనము లేదని, బొంబాయి గవర్నరుగారు హెచ్చరించిరి. కాని, మితవాదులును తదితరులును గూడ ప్రజల సహకారము బడయుటకు నిజమగుమార్గ మేమియో స్పష్టముగ నిరూపించియుండిరి. ఆమార్గమును అవలంబింపక, అటుల హితవొసగినవారిని నిందించినమాత్రాన నేమిప్రయోజన ముండును? సమాధానమువలదు, సఖ్యము వలదను హెచ్చరికలు ప్రజలలో బెరిగిన యసంతుష్టిని మెంపొందించునే గాని, దానిని తగ్గించుటకు తోడ్పడజాలవు. నిర్బంధవిధానమును వదలి, సౌమ్యమార్గము నవలంబించి, దేశస్వాతంత్ర్యప్రదానము విషయమున సమాధానమునకు గడంగుటచేతనే, ప్రజలను పాలకులు సంతృప్తిపరుపగలరు. తద్వ్యతిరేకమార్గము విరుద్ధఫలములనొసగునని, అనుభవము దెలుపుచున్నది.

జపానుకు హెచ్చరిక

నానారాష్ట్రసంఘమువారు జపానుకు గావించిన విన్నపపు వివరములు, నేటి వార్తలలో గనుపించును. అంతర్జాతీయ శాంతికిని సఖ్యమునకును, సహకారమే ముఖ్యసాధనమనియు, బలప్రయోగము వలన ప్రపంచశాంతి కుపద్రవము గలుగుననియు, నానారాష్ట్రసంఘమువారు దెలిపి, జపాను తనధర్మమును సముచితరీతిన నిర్వర్తింపనందుకు చింతించిరి. ఇకనయినను, సౌమ్యపద్ధతిని జపాను అవలంబింపవలయు నని, నానారాష్ట్రసంఘమువారు హెచ్చరించిరి. పాంగాయి పరిస్థితులను విచారించుటకుగాను, విచారణసంఘము ఉభయదేశములవారి సమ్మతితో నియమింపబడెను. ఈసంఘము నియమింపబడినపిమ్మట, జపాను పాంగాయిలో విజృంభించి, బీభత్సమును గావింపసాగెను. చీనా - జపాను పోరాటము సాగుచుండునంతవరకు ఆయుధవిసర్జన సమావేశము విజయము గాంచుట కవకాశ ముండ దని, నానారాష్ట్రసంఘమువారు స్పష్టపరచిరి. ప్రపంచశాంతి గూడ ఈ పోరాటము విరమింపబడుటపైననే, ముఖ్యముగ నాధారపడు నని, వీరు దెలిపిరి. నానారాష్ట్రసంఘపు ఒడంబడికయందు సమాధానమునకుగాను ఏర్పడియున్న అవకాశముల నన్నిటిని, జపాను ఉపయోగింపక, పోరాటమును సాగించుచున్న దని, నానారాష్ట్రసంఘమువారు అభిప్రాయపడి, కెల్లాగు ఒడంబడిక ననుసరించి శాంతపద్ధతుల నవలంబింపవలసిన యవసరమును, బోధించిరి. మొదటి నుండియు చీనా, నానారాష్ట్రసంఘము చెప్పినచొప్పున నడవరించుచుండ, జపాను అటుల గావించక అన్యదేశముపై దాడి పెడలి, దాని నాక్రమించియుండుట, విరుద్ధమని, ఈసంఘమువారు భావించుచున్నారు. ఇటుల బలప్రయోగమువలన సంపాదించబడిన ప్రదేశములను తాము గుర్తింపజాలమని, నానారాష్ట్రసంఘమువారు తేటపరిచిరి. ఇకనయినను, జపాను తనపంతమును విడనాడవలయు నని, ఈసంఘమువారు కోరిరి. నానారాష్ట్రసంఘమువారు ఇదివరకు పంపిన హెచ్చరికల కన్నిటికన్న, ఈసమయమున గావించిన హెచ్చరిక, మిగుల కఠినముగను, స్పష్టముగ నున్నది. ప్రస్తుతస్థితికి, జపానే బాధ్యురాలని, ఈసంఘము జంకులేక తెలిపెను. ఇకనయినను జపాను తనపంతమును వదలుకొనునేమో యని, ప్రపంచ మెదురు జూచుచుండును.

ప్రభుసభానిరోధము

ఇంగ్లండులో లిబరలు లేబరుపక్షములవారు, చాలకాలమునుండియు ప్రభువులసభను పూర్తిగ సంస్కరింపవలెను, లేనియెడల దీని నంతరింపజేయవలె నని కోరుచుండిరి. ప్రభువులసభలో ఎన్నుకొనబడినసభ్యులు లేక, ప్రభుబిరుదముల బడసినవారితోను వంశపారంపర్యపు బిరుదముల గలవారితోను, నిది నిండియున్నది. ప్రజాప్రతినిధిసభయగు కామన్సుసభ వారు గావించెడి అనుకూలచట్టములను తీర్మానములను త్రోసివైచుటకు, ప్రభువులసభ యక్కరకు వచ్చుచున్నది. హిందూదేశమునకు సంబంధించినవిషయములలోగూడ కామన్సుసభకన్న ప్రభువులసభ మిగుల సంకుచితభావమును జూపుచున్నది. ఇట్టిస్థితిలో ప్రభువులసభను సంస్కరింపవలసినయవసర మొకతయో కలదు. సభాసంస్కరణము సాధ్యపడకున్నచో, దీనిని రద్దుజేయుటయే లాభకరమని, ప్రజ్ఞులు తలచుచున్నారు. కాని, కన్సర్వేటీవుపక్షమువా రీసమయమున, ప్రభువులసభ నింకను బలపరచి, అభివృద్ధికి దీనిని ప్రబలాటంకముగ నేర్పరుపవలయు నని తలపెట్టినటుల, నేటి వార్తలప్రకారము గ్రహింప వచ్చును. జాతీయప్రభుత్వ పరిపాలనము ముగియులోపల, కన్సర్వేటీవుపక్షమువారు అభివృద్ధిని నిరోధించుమార్గములను పూర్తిగ ప్రవేశపెట్టెదరని తలంపనవకాశమేర్పడుచున్నది. కామన్సుసభ తీవ్రమార్గములననుసరింపకుండ, ప్రభువులసభకు ప్రబల నిరోధాధికారము ఏర్పడునటుల, కన్సర్వేటీవులు యత్నించెదరు. వీరి కోర్కె నెరవేరుచో, లేబరుప్రభుత్వము మరల ఏర్పడినను, కామన్సుసభ నిర్వీర్య మగునుగాన, వీరి కెట్టి భీతి యుండజాలదు. ప్రభువులసభలో లేబరుపక్షమువారు అధికముగ నుండజాలరు. ప్రభువులసభ నీ సమయమున బలపరుపనిచో, నికముందు తగిన యవకాశము చిక్కదని, కన్సర్వేటీవులు తలంచుచున్నటుల దోచుచున్నది. ఇట్టికోర్కె యీసమయమున నెరవేరినచో, ఆశ్చర్య ముండదు.

కామన్సుసభలో వార్తానిరోధప్రశ్న

మీరాబాయిగారు పార్లమెంటు సభ్యునికి పంపిన తంతివార్తను నిరోధించుటగూర్చి కామన్సుసభలోగూడ ప్రశ్న యడుగబడెను. బ్రిటీషు పార్లమెంటు సభ్యులకు వచ్చులేఖలను తంతివార్తలునుగూడ పరిశీలింపబడి నిరోధింపబడుచున్నవా యని, విలియమ్సుగా రడిగిరి. ఇండియామంత్రియగు సర్ సామ్యుయల్ హోరుగా రిచ్చినజవాబు, అధికారులు మామూలుగ దెలిపెడిప్రతిపాదన కనుగుణముగ నున్నదే గాని, సరియగు సమాధానము దెలుపుటకు యత్నింపదయ్యెను. పోస్టు టెలిగ్రాఫులద్వారా బంపబడు సమాచారమును పరిశీలించుటలో విషయమును ముఖ్యముగ భావించెదరు గాని, హైందవాధికారులు వ్యక్తులయాధిక్యమును పాటింపరని ఇండియామంత్రిగారు జవాబిచ్చిరి. హోరుగారి ప్రతిపాదనముప్రకారము, పార్లమెంటుసభ్యులకు చేరెడి లేఖలకును, తంతివార్తలకుగూడ రక్షణ లేదనియు, హిందూదేశముపై నభిమానము వహించెడివా రందరకును, యిబ్బంది గలుగుచునేయుండు ననియు, నూహింపనవకాశము గలదు. పార్లమెంటుసభ్యుల విషయముననే అధికారులిటుల ప్రవర్తించుచుండ, తక్కుంగలవారి యిబ్బందులెటు లుండునో యూహించుట సులభసాధ్యము. పార్లమెంటుసభ్యులకు స్వానుభవముమూలమున, హిందూదేశమున నవలంబింపబడుచున్న నిరోధపద్ధతిని గ్రహించుట కిందువలన అవకాశ మేర్పడుచున్నది.

బర్మాశాసనసభ : ప్రభుత్వపు టోటమి

బర్మాశాసనసభలో, నూలువడుకుట, నేతనేయువిషయములందు ప్రజలకు శిక్షణ గఱపుటకు గాను, రంగూనులో నాల్గు పారిశ్రామికగృహముల నేర్పరుపవలయునని, తేబడినతీర్మానమును, ప్రభుత్వమువా రెదిరించినను, అది శాసనసభచే నామోదింపబడియుండుట శుభచిహ్నము. ప్రజల నిరుద్యోగబాధను తొలగించి, వారికి కొంతవరకయినను ఉపశాంతి గలిగించుట కీ తీర్మానమును సఫలపరచుట యవసర మగును. ఇట్టి ముఖ్యమగు ఏర్పాటువిషయమున, ప్రభుత్వమువారు డబ్బులేదని తెలుపుట, విచిత్రము. గృహపరిశ్రమలమూలమున, దేశమున కెంతయో మేలు గలుగుట నిశ్చయమయినను, వివిధరాష్ట్రప్రభుత్వములవారీవిషయమై తగినకృషి సలుపకుండుట, శోచనీయము.

బొంబాయి బడ్జెట్టు

నిన్నటిదినము బొంబాయి శాసనసభలో ప్రవేశపెట్టబడిన బడ్జెటుపత్రము ప్రకారము, 73 లక్షల బోటు గలుగునని తెలియుచున్నది. దీనిలో 28 లక్షలు క్రొత్తపన్నుల మూలమునను, మిగిలిన మొత్తము ఋణముల మూలమునను భర్తీచేయబడునని, ఆర్థికసభ్యుడు సూచించెను. ప్రస్తుతపుపన్నులనే ప్రజలు భరింపలేకుండగ, క్రొత్తపన్నులభారము ఇంకను దుస్సహమగును. నూతన ఋణభారమును రాష్ట్రము భరింపజాలదనుట నిశ్చయము. ప్రభుత్వవ్యయమును తగ్గించువిషయమున, బొంబాయి ప్రభుత్వమువారు తగినచర్య గైకొనిరని ఎంచవీలు లేదు.

నూతన కాశీమహారాజాగారు సింహాసనాసీనులగుట

మహారాజబిరుదము ప్రసాదింపబడెను

కాశీ, ఫిబ్రవరి 17:—

సంయుక్త సంస్థానాల గవర్నరగు సర్ మాల్కం హేలీగారు కాశీ యువరాజుగారిని సింహాసనాసీనుల గావించిరి. ఈయన పేరు మహారాజా ఆదిత్యనారాయణ సింగుగారు. వీరికి వైస్రాయిగారు మహారాజా బహాదూరు అనుబిరుదము నొసంగిరి. (ఆ. ప్రె)

కాశీ యువరాజుగారి సింహాసనారోహణోత్సవ సందర్భమున పండితమాలవ్యాగారు డాక్టరు భగవాన్దాసుగారును ఇతరసంస్థానముల ప్రతినిధులును అధికారులు పెక్కుమంది యును విచ్చేసిరి. గవర్నరుగారు తిరిగి గత రాత్రి 10-30 గంటలకు స్పెషలురైలుమీద లక్నోకు వెడలిరి. (ఆ. ప్రె)

ఆర్. సైగలుగారి అరెస్టు

లాహోరు, ఫిబ్రవరి 17:—

ఆర్. సైగలుగారు, ఫైనార్టు ముద్రణాలయము యజమానులు 124 ఎ. సెక్షను ప్రకారము అరెస్టు చేయబడిరి. (ఆ. ప్రె.)

బొంబాయి

మీరాబెను అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 18:— మీరాబెను (మిసుస్లేడు) నేడుదయము 8 గంటలకు నిపేనుసీలోడుపంపు యింటిలోనుండగ అరెస్టుచేయబడెను. "నేను 5 గంటలనుండి మీరాకై ఎదురుచూచుచున్నాను" అని ఆమె పోలీసు ఇన్స్పెక్టరు ఫార్బెస్తోననెను. "మిమ్మంతత్వగలా యిబ్బంది పెట్టదలచుకొనలేను" అని ఆతడనెను.

మీరాబాయిగారు వెంటనే రెండుకంబళీలు ఒక రాట్నము ఏకబద్ధ, కొద్దిగ హిందీపుస్తకములు వెంటగొనెను. నేడు మధ్యాహ్నము ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుగారిచే విచారింపబడును. (అ. ప్రె.)

3 నెలలు శిక్ష

బొంబాయి, ఫిబ్రవరి 18:— మీరాబెనుగారిని పోలీసు కమీషనరు ఉత్తరువు నుల్లంఘించి బొంబాయిలో నున్నందుకు 4 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రీటుగారు విచారించి 3 నెలలు బిక్షైదు విధించిరి. (అ. ప్రె)

మీరాబెనుగారిని, ప్రెసిడెన్సీ మేజస్ట్రీటు ఇదివరదాను మెహతాగారు, విచారించునపుడు కుర్చీమీద కూర్చుండమని కోరిరి. కాని ఆమె నిరాకరించి నేలకూర్చొని, విచారణ జరుగునంత సేపు అట్లు వడకుచుండెను. (ఫ్రీ ప్రె.)

మీరాబెనుగారు మహాత్ముని సందర్శించి బొంబాయి వచ్చుట

నిన్నరాత్రికి మీరాబెనుగారు మరల బొంబాయి చేరిరి

బొంబాయి, ఫిబ్రవరి 17 — మీరాబెనుగారు ఎరవాడ చెరసాలకు వెళ్లి మహాత్ముని సందర్శించి నేడురాత్రికి మరల బొంబాయి వచ్చిరి. నేడురాత్రి 12 గంటలలోగా బొంబాయినుండి వెళ్లిపోవలెనని పోలీసు కమీషనరు ఆజ్ఞాపించినను ఆమెయింకను బొంబాయిలోనే యున్నది. (అ ప్రె)

బొంబాయి కల్లుదుకాణముల వేలము పాటలు

19 లక్షల 25 వేలరూపాయలు వచ్చుట

బొంబాయి, ఫిబ్ర 17:— నేడుఉదయమున కాస్జీజహాంగీరుపాలెపద్ద కల్లుదుకాణముల వేలము పాటలు జరిగినవి. సమ్ముఖమద్ద చాలమంది దేశసేవికలు నిలబడి బ్రతిమాలుచుండినను లెక్కచేయకుండ చాలమంది పాటవాడుటకు లోపలికివచ్చిరి. ఇప్పటివరకు పోలీసువారు 8 మంది స్త్రీలను 18 మంది పురుషులను అరెస్టుచేసిరి. ఉదయమున 10½ గంటలకు వేలము పాట ప్రారంభమైనది. చాలమంది వలంటీరులును దేశసేవికలును 9 గంటలకే పోలీసుపద్దకు వచ్చిరి. 11 గంటలగునపుడు పోలీసువారు 56మంది పురుషులను 17మంది స్త్రీలను అరెస్టుచేసిరి. 12వ సత్యాగ్రహాంశము అధ్యక్షురాలు కార్యదర్శులును ముగ్గురు స్త్రీలుగూడ నీ 17మందిలో నున్నారు. కొరొక మోటారుకారులో నచటికి వచ్చిరి దానిని పోలీసువారు తనిఖీచేసికొనిరి. పాటపాడుటకు వచ్చినవారిలో పార్శీ స్త్రీ మిక్కిలి హెచ్చుగానుండి. ఇప్పటికి 20 దుకాణముల పాట ముగిసినది. 11 గంటలకు పోలీసు కమీషనరు యిచటికి వచ్చి చూచి వెళ్లెను.

నేడు మధ్యాహ్నము మూడు గంటలకు పాటలు పూర్తియైనవి. నిరుడు 18 లక్షలు వచ్చెను. ఈ యేడు 19½ లక్షలు వచ్చినవి. ఒక లైసెన్సు 33800 రూపాయలకు పాడబడెను.

పోలీసువారు 100 మందిని అరెస్టుచేసిరి. వీరిలో 18 మంది స్త్రీలకును 64 మంది పురుషులకును శిక్ష వేయబడెను. సత్యాగ్రహసంఘము స్త్రీలు ముగ్గురినికూడ శిక్ష వేయబడెను. మొత్తము 87 మంది పురుషులను 18 మంది స్త్రీలను (105 మంది) అరెస్టుచేసిరి. వీరిలో 5 గురు తుదిమాట చెప్పిరి "మాకు చెరియొక 8 అణాలు యిచ్చిరి. అందువలన వచ్చితిమి" అని వారు చెప్పగా వారిపద్ద పూచీ కర్తులను పుచ్చుకొని వదలివేసిరి. తక్కిన 100 మందికి శిక్ష వేయబడెను. శిక్ష వేయబడిన స్త్రీలలో 60 యేండ్ల ముసలవారు యిద్దరును 18 యేండ్ల వయసుగల యొక బాలికయును 16 యేండ్ల వయసుగల ఆర్గురు బాలికలు నుండిరి.

ఊరేగింపు జరిపినందులకు మరి 11 మందికి గూడ శిక్ష వేయబడెను. (అ. ప్రె)

దొరతనమువారికి అధికమగు సహాయము లభించుచుండుట

దొరతనమువారి ప్రకటన

బొంబాయి-పి-66 ఫిబ్ర 1:— సారమతులోను రాష్ట్రములోను శాంతముగానే యున్నది. ఈ విషయమున దొరతనమువారికి సహాయము అధికముగా లభించుచున్నది.

కైరాజిల్లాలో మహూధాగ్రామపంచాయతీవారు తమ భవనముపైని యూనియను జాకును స్వతంత్రత్వముతో నెలకొల్పుటకు తీర్మానించిరి.

కొలాబా జిల్లాలో మహాదు తాలూకాలో కొన్ని గ్రామముల భూస్వాములును రైతులును సభచేసి దొరతనమువారు సత్యాగ్రహమును నిరోధించుటకు అవలంబించిన పద్ధతులను ఆమోదించుచు దొరతనమువారికి సహాయ చేసెదమని యును తీర్మానించిరి.

సతారాజిల్లాలో షిరాలాలోగూడ నిట్టి సభ జరిగినది.

సూరతుజిల్లాయం దంతటనుగూడ మంచిమార్పుకలిగినది. బుల్సారుపాఠశాలవారు వెనుకచేసిన హడావుడి తీర్మానము సురద్దుపరచిరి. వెనుకటి సారి గ్రామాధికారుల అధికారము పూర్తిగా తొలగినది. ఈసారి వారి అధికారమున కెట్టి భంగమును కలుగలేదు. అన్నిచోట్లను భూమిశిస్తు బాగుగా వసూలగుచున్నది.

జలాల్పూరులో మొదటివాయిదాకు ఎనిమిది రోజులలో 2,17,000 రూపాయలు వసూలైనవి. రెండవ వాయిదాకు రోజుకు 57000 వంతున వసూలగుచున్నది.

వోల్పాడు, బుల్సారు, పార్డీలలోగూడ బాగుగా అడ్వాన్సువసూళ్లు జరుగుచున్నవి.

చాలమండలములలో స్థానికనాయకులు సత్యాగ్రహ మొనరింపకుండుటచే ఇతరమండలములనుండి పంపుచున్నారు-అని చాలమంది జిల్లా మేజస్ట్రీట్లు వ్రాసిరి.

ఒకటి రెండు స్థలములలో పోలీసువారు సన్నబెత్తములను ప్రయోగించి సభలను చెదరగొట్టవలసి వచ్చినది.

అహమదనగరులో పోలీసువారు కొట్టగానే నాయకులపలహా ప్రకారము ముగ్గురు మనుష్యులు వెంటనే క్రింద పడిరి. అచ్చటనిద్దముగా నున్న డోలీలవారు వారిని తీసికొనిపోయిరి. ఇది యున్నియును కాంగ్రెసువారిప్రచారమునకు సంబంధించినయెత్తులే.

దోహదులో నొక వడ్రంగి భార్య పాంచి మెహల్సు డిస్ట్రిక్టరు నని చెప్పి ఊరేగింపు జరుపగా పోలీసువారు బెత్తముల నుపయోగించి చెదరగొట్టిరి. 10 నుండికి దెబ్బలు తగిలినవి. ఆమెను అరెస్టు చేసిరి.

బెల్గాములో చాల కొద్దిగా తాడిచెట్లను నరుకుటయును అడవులసత్యాగ్రహమును జరిగినట్లు తెలిసినది అని బొంబాయి డైరెక్టరు ఆఫ్ యిన్ఫర్మేషను అభినందనములతో ప్రకటించెను. (అ. ప్రె. స్పె)

గుజరాతు

మణిలాలు కొఠారీగారి ఆరోగ్యము

సంస్థానములవారు కొఠారీగారిని బహిష్కరించుట

అహమదాబాదు, ఫిబ్రవరి 17:— సబర్మతీచెరసాలలో నున్న మణిలాల్ కొఠారీగారికి ఇపుడు ఆరోగ్యము కలుగుచున్నది. కథియవాడు లోధ్రాలు రాజకోట సంస్థానములలోనికి రాగూడదని ఆ సంస్థానములవారు కొఠారీగారికి నోటీసులను పంపిరి. (అ. ప్రె.)

శ్రీమతి కస్తూరిబాయి గారిని సందర్శించుట

గాంధిగారి పెద్దకుమారుడు హీరాలాలుగారు మున్నగువారు సంతర్శించిరి

అహమదాబాదు, ఫిబ్ర 17:— గాంధిమహాత్ముని పెద్దకుమారుడు హీరాలాలుగాంధిగారును మహాదేవదేశాయిగారి భార్యయును గాంధిగారి ఆశ్రమవాసులు కొందరును నేడు సబర్మతీజయిలుకువెళ్లి శ్రీమతి కస్తూరీబాయిగారిని సందర్శించిరి. ఆమె చాల ఆరోగ్యముగానున్నారు.

సబర్మతీ ఆశ్రమస్థితి

ఇపుడు గాంధిగారి సబర్మతీ ఆశ్రమమునందు బిడ్డలును ఆశ్రమపరిపాలనమునకు ముఖ్యముగా నియుక్తులైన స్త్రీలును పురుషులును మాత్రమే యున్నారు. నిరుడు గాంధిగారు దండికి బయలుదేరిన పిమ్మట ఆశ్రమ పెట్టిస్థితిలో నుండెనో ఇపుడు మరల నట్టిస్థితిలో యున్నది. ఆశ్రమవాసులగు స్త్రీలును పురుషులును వేరువేరుస్థలములలో ముఖ్యముగా గుజరాతులో సత్యాగ్రహమున పాల్గొని చెరసాలలకు పోయియున్నారు.

ఆశ్రమము తాలూకుసామానులను వేలమువేయుట

గాంధిగారి ఆశ్రమమునకు 384 రూపాయలు దొరతనమువారికి రావలసియుండుటచే ఆశ్రమములోని రెండు యినుపపెట్టెలు, ఒక రెమింగ్టను టైపురైటరు, గడియారములు, వ్రాతబల్లలు మున్నగు వాటిని నేడు మామ్లతాదారు కచేరీవద్ద వేలము వేసిరి. మొదట పాటపాడుటకెవ్వరును రాలేదు. తరువాత 12 మంది వచ్చిరి. ఒకడు ప్రత్యేకముగా హిమతునగరు నుండి వచ్చెను. 391½ రూపాయలకు విక్రయింపబడెను. (అ ప్రె)

368 రూపాయలు దొరతనమువారికి రావలసియున్నది. వేలములో 333 రూపాయలు వచ్చినవి. అసలు ఖరీదు 1000 రూపాయలుండునని ఆశ్రమము మేనేజరు చెప్పెను. (ఫ్రీ ప్రె.)

సబర్మతీ స్త్రీల చెరసాలలో స్థలము చాలకపోవుట

డేరాలను వేయుట

అహమదాబాదు, ఫిబ్రవరి 17:— సబర్మతీ స్త్రీల చెరసాలలో స్థలము చాలకపోవుటచే డేరాలను వేసిరి.

మామూలు ఖైదీలను చాలమందిని సబర్మతీ చెరసాలనుండి కథియవాడు సంస్థానముల చెరసాలలకు పంపిరి.

అరెస్టులు

నీవనలాలు దివానుగారిని నేడు ఉదయమున విడుదలచేసిరి. నేడు రాత్రి మరల అరెస్టుచేసిరి. నేడు పికెటింగు చేసినందులకు 5 గురు పురుషులను 5 గురు స్త్రీలను అరెస్టుచేసిరి. వారినందరిని నేడు రాత్రి విడుదలచేసిరి. (అ. ప్రె.)

వాదిలాలుగారిని నేడు సాయంకాలము విడుదలచేసిరి. (ఫ్రీ ప్రె.)

భూమిశిస్తు

బార్డోలీ జిల్లాలో వెంకసీరు పాత్రాడియా తాలూకాలలో మొదటి వాయిదా సాహ్మపూర్తిగా వసూలైనది. సూరతు జిల్లాలో చాల తాలూకాలలో గూడ శిస్తులు బాగుగా వసూలగుచున్నవి.

శిస్తులు చెల్లింపవలదని రైతులకు బోధించినందులకు 7 గురికి శిక్ష వేయబడెను. (అ. ప్రె)

సూరతులో కల్లుదుకాణముల పాటలు

ఓల్పాడు, మాండ్వీ, బొరాసీ తాలూకాల కల్లుదుకాణముల పాటలు నేడు మధ్యాహ్నము సూరతులో జరిగినవి. సూరతు పాటలు మరియొకనాడు జరుగును. ఈ తాలూకాలలో నాలుగు దుకాణములు తప్ప తక్కిన అన్నిదుకాణముల వేలమును ముగిసినది పోలీసువారు వచ్చియుండిరి. ఇద్దరికి శిక్షవేయబడెను.

ధానా ప్లీడరుకు శిక్ష

ధానాలో ప్లీడరు తొందుక్కారుగారికి 18 నెలలు శిక్షవేయబడెను. (ఫ్రీ ప్రె)

ఉప్పు చేయుట

సూరతు 12-వ తేదీలనును మరియొక స్త్రీయును ముగ్గురు పురుషులును హనుమాను పేరిద్ద ఉప్పుచేసినందులకు వారిని అరెస్టు చేసిరి.

ముగ్గురిని పంపివేయుట

జిల్లామేజస్ట్రీటును పోలీసు సూపరింటెండెంటును బుల్సారులోనుండగా ముగ్గురు యువకులు జలాల్పూరునుండివచ్చి పోలీసువారు కొట్టిరని చెప్పిరి. వారిలోనొకడు యోధపురమునుండియును యిద్దరు కచ్చినుండియును వచ్చిరి. వారు ముగ్గురును వెంటనే వెళ్లిపోవలె ననియును నెలరోజుల వరకును బ్రిటిషు యిండియాలోనికి రాగూడదనియును మేజస్ట్రీటు ఉత్తరువుచేసెను.

నవసారీలో డాక్టరు ఖంబాయి దేశాయిగారియొక్కవలసిన జాల్మానా 700 వసూలుచేయుటకు పోలీసువారు మోటారుకారును జప్తుచేసిరి. అతనికి ఒకసంవత్సరము కఠినశిక్ష వేయబడెను.

సత్యాగ్రహమును సాగించుటకు బొంబాయి నుండి వచ్చిన బాలకృష్ణనారోత్తమదాసుగారు వోల్పాడు తాలూకాలో సోస్సను గ్రామమున సభలో మాటలాడుచుండగా అరెస్టుచేసిరి.

భూమిశిస్తును చెల్లించ వనినందులకు అరెస్టు

బార్డోలీ తాలూకాలో అల్లటు గ్రామమున హంసాభాయి జినభాయి మనవతిడు గాంధి వల్లభాయి గార్లను విడుదల చేయుటకును భూమిశిస్తును చెల్లింపనందుటచే అతనిని అరెస్టుచేసిరి. (అ. ప్రె. పె.)

సం॥ రాష్ట్రములు

కాన్పూరులో హిందూ వర్తకులు దుకాణముల మూసివేయుట

అరెస్టులు

కాన్పూరు, ఫిబ్రవరి 17:— సర్దారు శార్దూల సింహగారి అరెస్టు నిమిత్తము యిచటి హిందువులు తమ దుకాణములను మూసివేసిరి. పిమ్మట ఊరేగింపులను బహిరంగ సభయును జరిగెను. డిక్టేటరు హమీదుఖానుగారిని మరి 11 మందిని అరెస్టు చేసిరి.

కాన్పూరునుండి వెడలిపోవలెనను ఉత్తరువును గోవర్ధన ఖన్నాగారును, రామరత్నగుప్తగారును తిరస్కరించినందున వారినిద్దరిని అరెస్టు చేసిరి. (అ. ప్రె.)

జర్మను అధ్యక్షపదవి

నాజీపక్షపు అభ్యర్థియే గెలుచునని హిట్లరుగా రనుట

బెర్లిన్, ఫిబ్రవరి 17:— రాబోవు జర్మను అధ్యక్షపదవికి నాజీపక్షపువారు తప్పక తమ అభ్యర్థిని నిలిపెదరని హిట్లరుగారు ప్రకటించిరి. కాని అభ్యర్థి పేరును మాత్రము హిట్లరుగారు తెలుపలేదు. మార్చి 13 వ తేదీ అయిన పిదప జర్మనీలో సౌఖ్య మేర్పడు నని హిట్లరుగా రనిరి. తమ యభ్యర్థి గెలిచి తీరునని. (రూటరు)

చీనాయుద్ధము

జపాను ప్రభుత్వమువారి అంత్యసందేశము

టోకియో, ఫిబ్రవరి 17:— నిర్ణీతకాలములో ప్యాంగుహే సెటిల్మెంటుకు వచ్చిమోత్తరముగ 20 కిలోమీటరుల దూరము చీనా 19 వ పటాలము మరలనిచో జపానుసేనలు బలవంతముగ మరలనటలు చేయవలసి వచ్చునని చీనా 19 వ పటాలపు అధికారికి జపానుసేనాని అంత్యసందేశము నంపుటకు జపాను ప్రభుత్వము అంగీకరించి అతనికి అధికారము నొసగెను.

ప్యాంగుహే పరిస్థితులు

అంతర్జాతీయ సెటిల్మెంటు మధ్యభాగమున భయంకరముగ ప్రేలుటచే సుప్రసిద్ధమగు నిటుసుబ్బుసక్ కెయిషా జపాను కంపెనీ కార్యాలయములు విస్తారముగ పాడైనవి.

రాత్రి తీవ్రముగ పోరాటము సాగెను. చీనా ఫిరంగిగుండ్లు అంతర్జాతీయ సెటిల్మెంటులో పడెను. హాంగుహూరేవును కాపాడుచున్న ఇద్దరు బ్రిటిషు నావికులకు బలమగు గాయములు తగిలెను. వీరిరువురును చనిపోయిరి. ఇతర విదేశీయులకు అమెరికను ప్రజలు కూడ గాయములకు లోనైరని తెలియుచున్నవి. (రూటరు)

చీనాకు జపాను అంత్యసందేశము

ప్యాంగుహే, ఫిబ్రవరి 18:— ప్యాంగుహే నుండి 12 మైళ్లు చీనా సైన్యములు మరలిపోవలెనని జపాను చీనాకు అంత్యసందేశము నంపెను. ఎంత కాలములో వెడలిపోవలెననునదీ జపాను సేనాని ఇష్టములో నున్నది. కాని 12 గంటలలో వెడలిపొమ్మనెదరనుచున్నారు. (రూటరు.)

100 జపాను యుద్ధ విమానములు

ప్యాంగుహేలో ప్రవేశించెను

గొప్ప వైమానిక యుద్ధమును ఎదురుచూచుట

ప్యాంగుహే, ఫిబ్రవరి 17:— అంతర్జాతీయ సెటిల్మెంటులో 45 ఫిరంగిగుండ్లు గతరాత్రి పడెనని పోలీసువారు తెలుపుచున్నారు. నలుగురు చనిపోయిరట. 14 గురు క్షతగాత్రులైరి. 100 జపాను యుద్ధవిమానములు ప్యాంగుహేలో ప్రవేశించెను.

అనుకొన్నటుల అవస్కందనము ప్రారంభమగుచో బిరోపాయుపోసంగ్రామము అయిన పిదప మరల గొప్ప వైమానికయుద్ధము ఇదే గావచ్చునని యనుచున్నారు. (రూటరు.)

అమెరికా జపాను రాయబారిని హెచ్చరించుట

వాషింగ్టన్, ఫిబ్రవరి 17:— ప్యాంగుహే పోరాటములో అంతర్జాతీయ ప్రదేశమందున్న అమెరికను ప్రజలకును సొత్తునకు తీవ్రమగు నష్టమేర్పడుచో చాలదిక్కు లేర్పడునని అమెరికా ప్రభుత్వమువారు జపాను రాయబారిని హెచ్చరించిరి. ఇంతవరకు పైసంగతి గూర్చి వ్రాతమూలముగా అమెరికా ఎట్టి సందేశము పంపలేదట. (రూటరు.)

కోలోను అల్లరులు

కోలోను, ఫిబ్రవరి 17:— రాత్రిఅంతయు కోలోనులో అల్లరులు జరిగెను. నాజీలు సోషలిస్టులు, కమ్యూనిస్టులు సంఘర్షణపడిరి. హిట్లరుసభ అయినపిదప ఈసంఘర్షణ ఏర్పడెను. 100 మంది అల్లరిచేసినవారిని అరెస్టుచేసినప్పిమ్మట నేటియుదయమునే శాంతి ఏర్పడెను. (రూటరు)

సర్ లెస్లీ విల్సన్‌గారు క్వీన్స్‌లాండ్ యెస్టేటునకు గవర్నరుగా నియమింపబడుట

బ్రిస్బేన్, ఫిబ్రవరి 17:— సర్ థామస్ గడ్విన్‌గారి స్థానే సర్ లెస్లీ విల్సన్‌గారు క్వీన్స్‌లాండ్ యెస్టేటునకు గవర్నరుగా నియమింపబడిరి. వీరు జూన్ నెలలో చార్జీని తీసుకొనెదరు. పదవి ఉద్యోగమును సార్వభౌముడంగీకరించెను. (రూటర్)

ఈజిప్టు, రష్యాలవారి ఒడంబడిక

లండన్, ఫిబ్రవరి 17:— ఈజిప్టు, రష్యాలవారు దూది, కలపలను మార్చుకొనుటకు ఏర్పాట్లు చేసికొనుచున్నారనియు, పదరు యేర్పాట్లనుగూర్చి వారు అగ్రిమెంటునుకూడ వ్రాసికొనవచ్చు ననియు తెలియుచున్నది. ప్రభుత్వమువారిచే నిలువచేయబడిన 1500 టన్నుల సికేలరి డిస్ దూదిని స్విస్ ఫరమ్‌లవారు కొనియున్నారని తెలియుచున్నది. (రూటర్ ప్రత్యేకతంతి)

జపానుకు నానారాష్ట్ర సంఘపు విన్నపము: వివరములు

జెనీవా, ఫిబ్రవరి 17:— దూరప్రాచ్యదేశపరిస్థితులనుగూర్చి కామన్సు సభలో పెక్కు ప్రశ్నలు జేయబడెను. జాతిసమితిసభ్యులు (చీనా జపాను ప్రతినిధులు మినహాయింపబడిరి) జపానుకిట్లు తెలియజేసినవి సైనికుగారు ల్యాన్సుబరీగారికి ప్రత్యుత్తరము నిచ్చుచు జెలిపిరి:— సహకారము, పరస్పర గౌరవమువలన నే మైత్రి మంచిసంబంధము లేర్పడు ననియు సైనికబలప్రయోగముచే గాని ఆర్థికనిర్బంధములచే గాని శాశ్వతమగు పరిష్కారము కాజాలదని జాతిసమితి సభాధ్యక్షుడు జనవరి 29 వ తేదిని సభ్యులతరపున ఉభయపక్షములకును తెలియచేసెను ప్రస్తుతమం దేర్పడిన ఈపరిస్థితులు ఇటులసాగినంతకొలదిని ఉభయపక్షములకును వైమన్యములు మరింత పెరిగిపోవును. అవల పరిష్కారించుటకు వినాశకరమగు కష్టము లేర్పడగలవు. దానివలన చీనా జపాను దేశములే గాక ప్రపంచమంతయు చిక్కులలో పడవలసి వచ్చును.

జపాను జాతిసమితి సభ్యత్వమును బడసియుండుటచేతను జాతిసమితిసభలో శాశ్వత సభ్యత్వమును విసర్జించుటచేతను ప్రస్తుతపు పోరాట సందర్భమున అతిక్రమముతో ప్రవర్తించు ప్రత్యేక బాధ్యత జపానుపై నున్నదని గట్టిగా జాతిసమితి 12 గురు సభ్యులు (చీనా జపాను ప్రతినిధులు మినహాయింపబడిరి) జపానుకు తెలియజేసిరి.

గత మాసమునుండి ఏర్పడిన దూరప్రాచ్యపరిస్థితులను ఉభయపక్షముల సమ్మతిని బడిసిన విచారణను సల్పుట కేర్పాటు చేతుమనిరి. కాని ఈ సంఘము నేర్పాటు చేసినప్పటినుండియు ప్యాంగుహేలో ప్రక్కసంగతు లేర్పడెను. ఇవి ప్రపంచమునంతను కలత బెట్టుచున్నవి. వివిధజాతుల ప్రజల ప్రాణములకు ముప్పేర్పడుచున్నది. వారి ఆశయములకు వినాశ మేర్పడగలదు. ప్రస్తుత మేర్పడిన నిరుపమానక్షోభములకు తోడు ఆయాధనిసర్జనసభకు మరికొన్ని తీవ్రమగు చిక్కులు ఏర్పడునని భయపడుచున్నారు. జపాను తెలిపిన కష్టములను కాదనజాలము. కాని జాతిసమితి సభ్యత్వమువలన ఏర్పడిన బాధ్యత ననుసరించి తన తగవును పరిష్కరించుకొనుటకు జపాను ప్రయత్నింపలేదని తెలుపుటకు విచారమగుచున్నది. శాంతియుత పరిష్కార సాధనములను వినియోగించుకొనజాలక పోయెను. ఇందుల కెతయు విచారించుచున్నారము. ఇంకొకసారి ప్యారిసు ఒడంబడికను జ్ఞాపకమునెక్కి అంతర్జాతీయ తగవులను శాంతి సాధనముల చేతనే గాని ఇకేరవిధములుగ పరిష్కరించుకొనరాదని హెచ్చరించుచున్నారము. చీనాలో కలహము ప్రారంభమైనదాదిగ పంగతు లన్నిటిని చీనా జాతిసమితి కెరుకచేసి శాంతియుతపరిష్కారమునకు జాతిసమితి చెప్పిన పగిది అంగీకరించెద మనెను. జాతిసమితి ఒడంబడిక 10 వ సూత్రము ప్రకారము జాతిసమితిసభ్యు లందరును వారివారి రాజ్యాధికారమునకు భంగము రాకుండగను జాతిసమితిసభ్యులకన్న ప్రస్తుత రాజ్యాంగ స్వాతంత్ర్యమునకు భంగము రానీయకుండ ప్రవర్తించుటకు పూనుకొని రన్న సంగతిని జపానుకు తెలియచేసిరి. ఈ రెంటిని భంగపరిచినచో జాతిసమితిసభ్యులు సమ్మతింపరు. ఎవరును అమలు జరుపరు. ప్రపంచమునకు జపాను ఈ విషయమై ఎంతయో సమాధానమును చెప్పవలసి యున్నది. చీనావిషయమై అతిక్రమముతో న్యాయముగ ప్రవర్తింపవలసియున్న 9 ప్రభుత్వములు ఒడంబడికను జపాను సంతకముచేయుటచే ఈబాధ్యతను అంగీకరించిన దానెను. ఈ ఒడంబడిక ప్రకారము ఆయా సభ్యుల రాజ్యాధికారములకు భంగముగ ప్రవర్తించువారము కామని ప్రమాణములను చేసికొనిరి. చీనా అధికారస్వాతంత్ర్యముల కెట్టి ప్రమాదము రాకుండ చూతుమని అందరును అంగీకరించిరి. శాంతి స్థాపనార్థము జపానును జాతిసమితిలో చేర్చుకొనుటచే జపాను నిర్వహింపవలసిన బాధ్యతను గౌరవముగ నెరవేర్ప వలెనని జాతిసమితి 12 గురు సభ్యులు తెలియచేసిరి.

జాతిసమితి ఒడంబడిక 15 వ సూత్రమును ననుసరించి జాతిసమితి అసంబ్లీ సభను సమావేశము చేయుటకు జాతిసమితికి అధికారము లేదని జపాను ఆక్షేపించుటచే ఈ విషయమును నిర్ణయించి నిర్ధారణ చేయుటకు న్యాయశాస్త్రసంబంధమగు విషయములను నిర్ణయించుట కేర్పాటు చేయబడిన సంఘమును జాతిసమితి 12 గురు సభ్యులును కోరిరి. (బ్రి. అ. వై.)

బెంగాలు అర్డినెన్సు అరెస్టులు

డక్కా, ఫిబ్రవరి 17:— బి. ఏ. పరీక్షకు కూర్చుండబోవుచున్న శైలేంద్రరాయి చౌదరీగారిని, శిశిరకుమారసేన్ బి. ఏ. గారిని బెంగాలు అర్డినెన్సుక్రింద అరెస్టు చేసిరి. (ఫ్రీ ప్రె)

కీర్తిశేషులైన యెడ్గార్ వాలెస్‌గారు

లండన్, ఫిబ్రవరి 17:— యెడ్గార్ వాలెస్‌గారి శవము చెరగేటియాచర్చికి గొనిపోబడెను. అచ్చటనుండి శవము సన్నరాత్రి యింగ్లాండునకు గొనిపోబడెను. శవము ఓక్ పెట్టెలో నుంచబడెను. ఆ ఓక్ పెట్టెకు యూనియన్ జాక్ పతాకము కట్టబడెను. (రూటర్ ప్రత్యేకతంతి)

మీరాబెను గారి వార్తను తిరస్కరించుట

పార్లమెంటుసభలో టాము విలియమ్సుగారు ప్రశ్నించుట

ఇండియామంత్రి సమాధానము

లండను, ఫిబ్రవరి 17:— వెనుక మీరాబెనుగారు పార్లమెంటు సభ్యుడగు టాము విలియమ్సుగారికి తంతివార్త పంపిరి. దానిని యిండియాలోని అధికారులు విలియమ్సుగారికి పంపలేదు. అటుపైని మీరాబెనుగారు ఆ తంతివార్త నకలును విమాన టపాలో విలియమ్సుగారికి పంపిరి. అది విలియమ్సుగారి కందినది. ఆ టెలిగ్రామును కంపుటకు యిచ్చిన ఛార్జీని ఉద్యోగులు మీరాబెనుగారికి తిరిగి యిచ్చివేసిరి.

"ఎవరి ఉత్తరువు ప్రకార మిటులు చేసిరి? పార్లమెంటుసభ్యులకు పంపబడుచున్న ఉత్తరములనుగూడ దొరతనమువారు పరిశీలించుచున్నారా?" అని పార్లమెంటులో టాము విలియమ్సుగారు రడిగిరి.

"ఇండియానుండి ఉత్తరములును తంతివార్తలును పంపబడినపుడు వాటి నందుకొనవలసినవారి దర్జాను ఉద్యోగులు పాటింపరు. వాటిలో వ్రాయబడిన విషయములకు ప్రాముఖ్యత నిచ్చుచుందురు. స్లేడుకన్యతంతివార్త పార్లమెంటు సభ్యునిపేరనే పంపబడెనా అను విషయమును యిండియాలోని వుద్యోగులకు ప్రాసి తెలుసుకొందును" అని హోరుగారు తెలిపిరి.

"పార్లమెంటుసభ్యులకు వ్రాయబడినలేఖలు తంతివార్తలు మున్నగువాటిని ఉద్యోగులు పరిశీలింపకుండనే వారి కంద చేయవలసినదా?" అని మాక్స్టనుగారు రడిగిరి.

వివరములు సరిగా తెలియుపరకును నేను నా అభిప్రాయమును తెలుపజాలను అని అధ్యక్షుడు (స్పీకరు) తెలిపెను. (రాయిటరు)

ఇండియా-బ్రిటను దేశముల వ్యాపార సంబంధము

కోయాజిగారు లండను టైమ్సుపత్రికకు లేఖ వ్రాయుట

లండను, ఫిబ్ర 17:— "బ్రిటను దేశములోను సామ్రాజ్యములోను తయారుచేయబడిన సరకులను భారతదేశమునకు పంపుటవలన భారతదేశమునందు క్రొత్తగా ప్రారంభింపబడిన పరిశ్రమలు పోటీకి నిలువజాలక అంతరించిపోవును గాన బ్రిటిషు సామ్రాజ్యములోని సరకులకు ప్రాముఖ్యత నీయకూడదు అని యిపుడు భారతదేశము నందు చాలమంది తెలుపుచున్నారు. ఈ ఉద్రవ మిపుడు జపానుమున్నగు విదేశములవలననే మిక్కిలి హెచ్చుగా కలుగుచున్నది. ప్రధానవస్తువులనుగూర్చి యిపుడు ప్రపంచమునం దంతటనుగూడ అధికమగు పోటీ యేర్పడినది. అందువలన విక్రయస్థలములు చాల తక్కువయైనవి. అందువలన బ్రిటను దేశమునందలి పన్నుల పద్ధతి మారునెడలే బ్రిటను, ఇండియా దేశముల పరస్పర వాణిజ్యసంబంధమును కలిగియుండుటవలన రెండుదేశములకును గూడ మేలు కలుగగలదు. పరిశ్రమలు, వ్యవసాయము, కార్మిక సంఘములు వీటినిగూర్చి విచారణచేసిన సంఘములవారు ప్రకటించిన నివేదికలలో నూచింపబడిన యేర్పాటులను కొనసాగించుట కిపుడు భారతదేశమునకు సహాయ మధికముగా కావలసియున్నది. పూర్వకాలమున జరుగుచున్న పద్ధతినే యిపుడు జరుపుకొనవలెనని బ్రిటను దేశమువారు తప్ప మరెవరును గూడ భారతీయులకు బదులియ్యరు. ఇందులకు రెండు దేశముల వారికిని ఒడంబడికలు జరగవలెను. ఇపుడు వీటిని గూర్చి బాగుగా నాలోచించుటకు భారతీయులు విముఖులగా నున్నారు. రక్షణలు రాజకీయరంగమునుండి యిపుడు ఆర్థికరంగమునకు మార్చబడినవి. ఇది ఆర్థిక రంగమునకు పనికి రావు. పరిశ్రమలు మున్నగు వాటిలో భారతీయులు పెట్టుబడి పెట్టుటకును భారతీయుల కవకాశ మిచ్చుటకును బ్రిటిషువారు సమ్మతించు నెడల విదేశీయులు భారతదేశమున పెట్టుబడిపెట్టి పని చేయుటకు భారతీయుల సమ్మతింపదగును అందువలన భారతదేశమునకే మేలు లాభము కలుగగలదు" అని కొయాజీగారు లండను టైమ్సు పత్రికకు వ్రాసిరి. (రాయిటరు)

ఇంగ్లాండులో బంగారుగిరాకీ

లండన్, ఫిబ్రవరి 27:— ఇంగ్లాండులో పత్రికలన్నియుగూడ ప్రజలను బంగారమునుఅమ్మవలసినదిగ హెచ్చరించుచున్నవి. నవరమునకు 27 షి 6 పెన్సులను యిచ్చెదమని పత్రికలలో ప్రచురించుచున్నారు. ఒక కంపెనీవారు తమవద్దనున్న బంగారము గాక 10,000 సవరనులను ఒక దినమున కొనియున్నారు. కేవలము సవరములను లెక్కించుటకే యిద్దరు గుమాస్తాలను ఆకంపెనీవారు ఏర్పాటుచేసియున్నారు. (రూటరు ప్రత్యేకతంతి)

మోటారుబండి ప్రమాదము

లండన్, ఫిబ్రవరి 16:— మాగిమోరిపరస్పునకు చేరువగా జరిగిన మోటారుబండిప్రమాదమువల్ల మనస్సులోని మేనకోడళ్లిద్దరికి తీవ్రమైన గాయములు తగిలెను. (రూటర్ ప్రత్యేకతంతి)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 19-వ తేదీని సాయం. 6-46 గం.
20-వ తేదీని సాయం 6-46 గం.

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీత కార్యక్రమము

రేపు 19 వ తేదీని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ గారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము).
20 వ తేదీని శ్రీ వి. శ్రీనివాసన్ యం. ఏ. గారు దక్షిణదేశపు సంగీతము (గాత్రము)

మద్రాసు కార్మికసంఘము:—ఈసంఘము యాజమాన్యమున రేపు 19 వ తేదీని సాయం. 5-30 గం. పెరంబూరు బారెక్సులోని నాడియాపార్కునందు బహిరంగబభి జరుగును. హార్బర్టులైట్ పతిగారు "కార్మికసంఘముల ఆవశ్యకత" అనువిషయముగూర్చి ఉపన్యసించెదరు

తూర్పుగోదావరిజిల్లా తత్వజ్ఞానసమావేశము:— పై సమావేశము రాబోవు 20, 21 తేదీలందు ఒక్క ఓలంనందు డా॥ సి. ఆర్. కామతు, యం. బి. సి. యం. గా రధ్యక్షతను జరుగును. సభ్యులందరు విచ్చేయబ్రార్థితులు.

మద్రాసు గవర్నరుగారితో సంప్రదింపు:—యం. జహులహమ్మాద్, యం. యల్. ఏ. గారు తోళ్లమీద ఎగుమతి పన్నువిషయమై నేటి ఉదయమున సెక్రిటేరియటునందు మద్రాసు గవర్నరుగారితో సంప్రదించిరి. (అ. ప్రె)

శ్రీమద్వాల్మీకి రామాయణ ఉపన్యాసములు:—విద్వాన్ బ్రహ్మశ్రీ శేషాచలశాస్త్రులవారు (తిరుకోయిలూరు) రాబోవు 22 వ తేదీని రాత్రి 8-15 గం. చిలకాద్రిపేట స్వామినాయకను వీధి నెం 2/106 గృహమున "విశ్వామిత్రుడు బ్రహ్మఋషియగుట."
"ధనుర్భంగము" అను విషయములగూర్చి ఉచితముగా నుపన్యాసము లొసగెదరు.

వచ్చయప్ప కళాశాల ఆంధ్రభాషాభివర్ధనీసమాజము:—ఈసమాజపు వార్షికోత్సవము రేపు (19-2-32) కళాశాలయందు జరుపబడును. శ్రీయుత వేమూరపు రామదాసుపంతులుగారు "విద్యార్థులు—వారి కర్తవ్యము" అను శీర్షికపై ఉపన్యసించెదరు. గౌరవనీయులు బెజవాడ రామచంద్రారెడ్డిగారు, శాసనసభాధ్యక్షులు అధ్యక్షత వహించెదరు ఎల్లరు విచ్చేయ బ్రార్థన.

పి. టి. లీ. వెంగల్రాయనాయకరు గారి ఉచిత ఆయుర్వేద వైద్యశాల, వేపేరి:—ఈ వైద్యశాలయందు జనవరి మాసములో 20,866 రోగులు చికిత్సబడసిరి. వారిలో 706 మహమ్మదీయులు, 633 ఆంగ్లోహిందవులు 3109 భారత క్రైస్తవులు కాగా, ఒకరోజున చికిత్సబడసిన రోగులు అత్యధికసంఖ్య 792. ప్రతిరోజును సరాసరిగ 247 మంది చికిత్స బడయుచుండిరి.

రాకపోకలు:—నేపాల్ మహారాణిగారు నిన్నరాత్రి బెంగ్లూరునకు వెళ్లిరి.
డి. బి. ఎల్లప్పచెట్టియార్ గారు నిన్నరాత్రి నేలమునకు వెళ్లిరి.
శ్రీ॥ వి. పి. రామాయణ్ నంబియార్ యం. యల్. సి. గారు తెలిచ్చేరినుండి నేటి ఉదయమున చెన్నపురికి వచ్చిరి.
ఏ. జెహాపెల్ గారు కోయంబత్తూరునుండి నేటి ఉదయమున చెన్నపురికి వచ్చిరి.

స్థానిక చెన్నపురి ఆంధ్రమహాసభ

చెన్నపురి ఆంధ్రమహాసభ యాజమాన్యమున 20 తేది శనివారం 5 చం. 30. నిముషములకు సభ హాలునందు చర్చ జరుగును. మ-రా-శ్రీ. బూదరాజు లక్ష్మీనారాయణ బి. యె. (ఆనర్సు) గారు" బాలబాలికలు కలిసి చదువుకొనుట హిందూ సాంప్రదాయమునకు తగదని ఉపపాదించెదరు. మ॥ రా॥ శ్రీ. యం. రామానుజరావునాయుడు బి. యె. గారు దానిని ప్రతిఘటించెదరు. మ॥ రా॥ శ్రీ. యమ్. రామచంద్రరావునాయుడు గారు (ఎడ్వకేటు) అధ్యక్షత వహించెదరు.

నీలంరాజు రామయ్య,
సారస్వత శాఖా ప్రకటనాధికారి.

మంగళగిరి

(స్వకీయవిలేఖరి)

స్త్రీలు పికెటింగుచేయుట

మంగళగిరి ఫిబ్రవరి 15:—

నిన్న సాయంత్రం 2 గంటలు మొదలుకొని 7 గంటలవరకు శ్రీమతి ముప్పలనేని పుష్పకరాంబ, తిలగా నాగరత్నమ్మ, గారాంది జనార్దనమ్మ గార్లు విదేశవస్త్రసుకాణములవద్ద పికెటింగుచేసిరి. పోలీసువారు వచ్చి ప్రజల సమీపముగూడ కుండా తూచుచుండిరి. అరెస్టు చేయలేదు.

మద్రాసు శాసనసభ్యుల సంఖ్య

ఫ్రాంచైజికమిటీలో చర్చ

మద్రాసు, ఫిబ్రవరి 17:—

రాబోవు నూతన రాజ్యాంగసంస్కరణములు అమలులోనికి వచ్చునపుడు మద్రాసు శాసనసభ యొక్క సభ్యులసంఖ్య ఎంతయుండవలెనను విషయము నిన్నను నేడును జరిగిన మద్రాసు ఫ్రాంచైకమిటీసభలో చర్చింపబడెనని తెలియుచున్నది.

సభ్యులెబెత్తము 200 మందిగ నుండవలెనని తాత్కాలికముగ నిర్ణయింపబడెను. ఈక్రింది విధముగ కొన్ని సంఘములకు ప్రత్యేకస్థానములు కూడా తాత్కాలికముగ ఏర్పాటు చేయబడెను. 12, భూస్వాములు, 10 స్త్రీలు, 3 యూరోపియను వర్తకసంస్థలకు 2, దక్షిణ ఇండియా వాణిజ్యసంఘమునకు 2 లోటు యజమానులు, 3 కార్మికులు. 1 నగర్తరులు.

హింగువులయు, మహమ్మదీయులయు, క్రైస్తవులయు, నిమ్నజాతులయు ప్రాతినిధ్యముగూర్చి మరల చర్చజరుగును.

నగరపోలీసుచట్టము

అబద్ధపు అగ్నిభయోత్పాతము పుట్టించువారిని శిక్షించుటకు బిల్లు

మద్రాసు, ఫిబ్రవరి 17.—

మద్రాసు నగరమందు అబద్ధపు అగ్నిభయోత్పాతము పుట్టించువారిని శిక్షించుటకు గాను ప్రభుత్వమువారు నగరపోలీసుచట్టమును సవరించుట కొకబిల్లును శాసనసభలో ప్రవేశపెట్టెదరు మద్రాసు నగర పోలీసు చట్టము (1888) యొక్క 62 సెక్షను తరువాత ఈక్రింది క్రొత్త సెక్షను బిల్లునందు చేర్చబడియున్నది.

"62 (ఏ):—మద్రాసు నగరములో నెనరైనను అబద్ధపు అగ్నిభయోత్పాతమును పుట్టించి, ఫైరు బ్రిగేడుయొక్క సహాయమును కోరుచో, అట్టివారికి మూడు నెలజైలుశిక్షగాని లేక నూరు రూపాయల జుల్మానాగాని, లేక యీరెండు శిక్షలనుగాని విధింపబడును.

బిల్లుయొక్క కారణోద్దేశములు

బిల్లుయొక్క కారణోద్దేశము లిట్లు వివరింపబడియున్నవి.

ఇటీవల మద్రాసు నగరములో అబద్ధపు అగ్నిభయోత్పాతములు పుట్టుట కొన్నిసార్లు జరిగినది. ఇట్టి భయోత్పాతములను పుట్టించిన వారిని శిక్షించుటకు మద్రాసు నగర పోలీసు చట్టము (1888) లో గాని, లేక నగరమునకు సంబంధించిన మరే యితర చట్టములో గాని, తగిన నిబంధన లేదు. కాబట్టి, అట్టి నిబంధన యొకటి చేర్చబడుటకు గాను, మద్రాసు నగర పోలీసుచట్టము బొంబాయి నగర పోలీసుచట్టము 2 (1917) యొక్క సెక్షను 5 లో సవరింపబడిన విధముగాని సవరింపబడుటకు సూచింపబడినది.

(ఫోర్టుసెంటుజార్జి గెజెటు)

మూడవరాజధాని మేజస్ట్రేటు పి. కాస్టెలినోగారు ఉద్యోగమునుండి విరమించుట

మద్రాసు, ఫిబ్రవరి 17:—

మూడవరాజధాని మేజస్ట్రేటు పి. కాస్టెలినో గారు నేడు తమ యుద్యోగమునుండి విరమించిరి. వీరు కెంట్టు మొదలు సెక్రిటేరియట్టులో ప్రవేశించి అందు అనేకశాఖలలో పనిచేసినపిదప డిప్యూటీ కలక్టరుపదవికి నియమింపబడిరి. ఆ పైన జిల్లాలలో డిప్యూటీ కలక్టరుగా పనిచేసినపిదప 1930 లో రాజధానిమేజస్ట్రేటుగా నియమింపబడిరి. వీరు విరమించుటకు ముందుగా నేటినుండి యొక నెలరోజుల సెలవుపై కొనుచున్నారు. విరమించినపిదప బెంగుళూరులో స్థిరనివాస మేర్పరచుకొనదలచియున్నారు.

నూతనరాజధానిమేజస్ట్రేటు

డిప్యూటికలెక్టరు పదవినుండి నాల్గవరాజధానిమేజస్ట్రేటుగా నియమింపబడియున్న ఎస్. జేదిదునాడరుగారు మూడవ రాజధాని మేజస్ట్రేటుగానియమింపబడి నేటి మధ్యాహ్నమున ఎగ్మూరు కోర్టులో పి. కాస్టెలినోగారినుండి చార్జి బుచ్చుకొనిరి.

నీల్‌కాలు సిరాలు

శ్రీయుత బ్రహ్మాండం నరసింహంగారు

అంధ్రకళాపరిషత్తు రామలింగేశ్వరపేట తెనాలి, గుంటూరుజిల్లా

ఈ పౌనుటెనుపెను నీలపుసిరాను మేము వాడి చూచితిమి. ఇది బ్లూబాకు సిరా. ఇది ఫౌంటెను పెనులలో పోయుటకుగూడ పనికివచ్చునని తెలుపబడెను. ఇది బాగుగానే యున్నది. ఇది నీలముగా గ్రాయును. ఇది ఫౌంటెనుకలములో చక్కగా జారును. గ్రానీనపుడు నీలముగానుండును. అపలన పల్లగామారును. నీటితోకడిగినను అక్షరము చెరగదు అని తెలుపబడెను. వీరి వద్ద ఫౌంటెను కలములకు నీలపుసిరా, ఎర్రసిరా, ఆకుపచ్చసిరా, ఊదాసిరా, యివి యున్నవి. కాబీయింగు యింకు సకలుసిరా, రబ్బరుస్టాంపు సిరా, శాశ్వతి రికార్డు సిరా అను రకములు గూడ నున్నవి అని వీరి నోటీసువలన తెలియుచున్నది. ఈ సంఘమునకు శ్రీ యుత గుర్లపల్లి రామకృష్ణమ్మగారు అధ్యక్షురాలు.

వ్యాయామక్రీడలు

లాన్ టెన్నిసు

యం. యు. సి. పందెములు

త్యాగరాజన్ జట్టు, రాచప్ప జట్టును ఓడించుట

బాలగోపాల్, వెంకట్రావుగార్లకు ప్రసాద్ జట్టు బాగుగ పోటీ నొసగుట

మద్రాసు, ఫిబ్రవరి 18:—

యం. యు. సి. టెన్నిసు పందెముల సందర్భమున నిన్న సాయంకాలము నాలుగు పోటీల ఫలితములు నిర్ణయింపబడెను. పోటీలన్నియు మిక్కిలి ఆకర్షణీయముగను ప్రేక్షకులలో ఉత్సాహము పురికొల్పునవిగను, నుండెను. పురుషులడబుల్సు సెమిఫైనల్సులో టి.ఆర్. త్యాగరాజన్, హరిహరన్ గార్లు, బి. రాచప్ప, ఎ. డి. రామస్వామిగార్ల నోడించుటలో ఆశ్చర్యము కలిగెను. రాచప్పజట్టువారు పోటీయందు గెలిచిరని ప్రేక్షకులు తలచిరి. కాని, హరిహరన్, త్యాగరాజన్ గార్లు మిక్కిలి అద్భుతముగ ఒకరికొకరు సహాయ్యమునొసగి ఆడి పోటీని గెలిచిరి. రాచప్ప, వి. డి. రామస్వామిగార్లు బాగుగ ఆడి మొదటిసెట్టును 6-4 లో గెలిచిరి. రెండవసెట్టులో ఎదరిజట్టు దీక్షతోను జాగ్రత్తతోను ఆడుచూ 7-5 తో సెట్టును లాగుకొనిరి. ఈ రెండవసెట్టులో రాచప్పగారు, తమ సహజమగు ఆటను ఆడిరి. కాని, రామస్వామిగారు కొన్ని తప్పులు గావించుటచే పాయింట్లను గోల్పోయిరి. మూడవ సెట్టులో త్యాగరాజన్, హరిహరన్ గార్లు తమ నిపుణతకొలది ఆడి పోటీని గెలిచిరి. ఈ సెట్టును గెలుచుటకు రాచప్పగారు మిక్కిలి ప్రయత్నించిరి. కాని విజయలక్ష్మి వారికి తప్పెను.



(P. P. B.)

యం. యు. సి. టెన్నిసు పందెములు:—స్త్రీల సింగిల్సు ఫైనల్సులో పోటీచేసిన స్త్రీల ఛాయాపటము. యల్. ఉడ్ బ్రిజికన్య (ఎడమవైపున నిలిచిన యామె) సి. వి. యస్. శాస్త్రిపతి (కుడివైపున) గారిని ఆభగ్గపోటీయందు ఓడించిరి

మరొక డబుల్సుపోటీయందు బాలగోపాల్, వెంకట్రావుగార్లు ఆర్. వి. వి. యస్. ప్రసాద్, పి. యస్. వెంకట్రామన్ గార్లు నోడించిరి. విజయులకు, ప్రసాద్, వెంకట్రామన్ గార్లు బాగుగ పోరు నొసగుటచే పోటీ మూడు సెట్లవరకు సాగెను. మొదటి సెట్టును బాలగోపాల్ వెంకట్రావుగార్లు గెలిచిరి. వెంకట్రావు, బాలగోపాల్ గారు ఎప్పటివలె తమ సహజమగు అద్భుతమగు ఆటను ఆడిరి. ఆర్. వి. వి. యస్. ప్రసాద్ వెంకట్రామన్ గార్లు నిన్నటిరోజున జాగ్రత్తతో ఆడి ప్రత్యర్థులకు చాలా పోటీనొసగిరి. ముఖ్యముగా వెంకట్రామన్ గారు తమకుమించి ఆడిరనియే చెప్పవలెను. వారు సర్వీసులు, డ్రైవులు, సరిగాకొట్టుచూ పాయింట్లను గెలిచిరి. ప్రసాద్, వెంకట్రామన్ గార్లు బాగుగఆడి రెండవసెట్టును 6-2 తో గెలిచిరి. మూడవసెట్టులో బాలగోపాల్, వెంకట్రావుగార్లు, ప్రత్యర్థులకు అవకాశ మొసగకయాడుచూ సెట్టును 6-2 తో గెలిచి, పోటీయందు విజయము గాంచిరి.

స్త్రీల సింగిల్సు ఫైనల్సులో, ఉడ్ బ్రిజికన్య సి. వి. యస్. శాస్త్రి సతిగారిని ఓడించిరి. కాని పోటీయందు గెలుచుటకు ఉడ్ బ్రిజికన్య చాలా శ్రమపడవలసి వచ్చెను. శాస్త్రి సతిగారు అత్యద్భుతముగ ఆడుచూ, ఉడ్ బ్రిజికన్యగారికి ఎక్కువగా పోరు నొసగిరి. ఈమె ఆట గత వత్సరముకంటె, అభివృద్ధి గాంచియున్నది. డ్రైవులను యీమె చక్కగ కొట్టుచూ పాయింట్లను గెలిచిరి. ఉడ్ బ్రిజికన్యగారు యీమె కన్నను ఎక్కువ సామర్థ్యము కలిగియుండుటచే పోటీని గెలిచిరి ఈ పోటీ కూడా మూడు సెట్లవరకు సాగెను.

పురుషుల సింగిల్సులో టి. బి. బాలగోపాల్ గారు సులభముగ యస్. వెంకట్రావుగారిని ఓడించిరి.

ఫలితములు

పురుషుల డబుల్సు:—టి. బి. బాలగోపాల్ వెంకట్రావుగార్లు, ఆర్. వి. వి. యస్. ప్రసాద్, పి. యస్. వెంకట్రామన్ గార్లు నోడించిరి. 6-4; 2-6; 6-2.

సెమిఫైనల్సు:—టి. ఆర్. త్యాగరాజన్, యం. వి. హరిహరన్ గార్లు, బి. రాచప్ప, వి. డి. రామస్వామిగార్లు నోడించిరి. 4-6; 7-5; 6-4.

స్త్రీలసింగిల్సు ఫైనల్సు:—యల్. ఉడ్ బ్రిజికన్యగారు సి. వి. యస్. శాస్త్రిపతిగారిని ఓడించిరి. 6-3; 4-6; 6-2.

పురుషుల సింగిల్సు—టి. బి. బాలగోపాల్ గారు, యస్. వెంకట్రావుగారిని ఓడించిరి. 6-3, 6-3.

రేపటి పోటీలు

పై పందెముల సందర్భమున రేపు సాయంకాలము యం. యు. సి. ఆవరణయందు క్రింది పోటీలు జరుగును.

పురుషుల డబుల్సు సెమిఫైనల్సు:—యల్. వెంకట్రామ, బాలగోపాల్ గార్లకును, రామ్నాడు రాజా, సింగారవేలుగార్లకును జరుగు పోటీయందు విజయముగాంచువారికిని సి. జే. మల్లెక్, నారాయణస్వామిగార్లకును పోటీ.

మిక్స్‌డు డబుల్సు ఫైనల్సు:—ట్రెబ్బింగు కన్య, రాచప్పగార్లకును, గోంపెర్ట్సు పతి యం. వెంకట్రామాంజులుగార్లకును జరుగు పోటీ విజయులకును, యల్. ఉడ్ బ్రిజికన్య, ప్రసాద్ గార్లకును పద్మల్ పతి వెంకట్రామన్ గార్లకును జరుగు పోటీయందు విజయముగాంచువారికిని పోటీ. సెమిఫైనల్సులో ఓడిపోయిన వారికి పోటీ సి. జే. మల్లెక్ గారికిని బాలగోపాల్ యం. జానకిరామయ్యగార్లకు జరుగు పోటీయందు ఓడిపోవువారికిని పోటీ.

బందరు

లక్ష్మీపతిశాస్త్రిగారి అపీలు

డా॥ పట్టాభిగారు యింకను జెయిలు ఆస్పత్రిలోనే యున్నారు

బందరు, ఫిబ్రవరి 17:—

శ్రీయుత పి. లక్ష్మీపతిశాస్త్రిగారి అపీలు 16-వ తేదీన విచారింపబడవలసినది 26 వ తేదీకి వాయిదావేయబడినది. జిల్లాజడ్జి పి. రామలింగం ఐ. సి. ఎస్. గారు బదలాయింపు ఆర్డరులు పొందియున్నవారు వెంటనే శిక్షదాటుగారికి చార్జి యివ్వవలసినదిగ నిన్నను ఉత్తరువు వచ్చినది.

పెనుమర్రి లక్ష్మీపతిశాస్త్రిగారిపై విధింపబడిన రూ 1000 జరిమానా 16-వ తేదీన ఆఖరు దినమగుటచే చెల్లింపబడినది.

డా॥ భో. పట్టాభి సీతారామయ్యగారు శూలనొప్పిచేతను, డా॥ జె॥ దుర్గా నాగేశ్వరరావుగారు వాతముచేతను, ము. కృష్ణరావుగారు నడుము నొప్పిచేతను బాధపడుచు రాజమండ్రి జెయిలు ఆస్పత్రియందే యున్నారు. వారు అభివృద్ధి చెందుచున్నట్లు తెలియుచున్నది.

బ్యాంకులు సోదాచేయుట

నేడు 1 గంటకు పోలీసువారు ఐదారు బస్సులలో వచ్చి ఆంధ్రబ్యాంకు భారతి లక్ష్మీబ్యాంకు కో ఆపరేటివు బ్యాంకులను సోదాచేసిరి.

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

శిక్షతగ్గించుట

నెల్లూరు, ఫిబ్రవరి 18:—

చుండి జగన్నాథం అను యువకునిపై 117 పి. కోడు ప్రకారము డిప్యూటీమేజస్ట్రేటుగారు విధించిన 2 ఏండ్లు కఠిన శిక్ష రూ 50 జరిమానా తగ్గింపవలసినదిగా దాఖలుచేయబడిన అపీలునందు సెషన్సుజడ్జి తీర్పుచెప్పుచు శిక్ష ఏడాదికి తగ్గించిరి. అపీలుదారుని తరపు వకీలు ముంగమూరు విశ్వనాథరావుగారు మేజస్ట్రేటు నిర్ణయించిన ఛార్జి సరిగ లేదనియు ముద్దాయి సహాయముచేయుటకు యత్నముచేసెను గాని అంతకు మించి ఏమియు చేయలేదనియు వాదించిరి.

(తంతి)

కొవ్వూరులో శిక్షవేసినవారిని నెల్లూరునకు తీసుకొనివచ్చుట

నెల్లూరు ఫిబ్రవరి 17—

కొవ్వూరులో తే 15 ది శిక్షవేయబడిన శ్రీమతి తిరుపాలమ్మ ఆమె భర్త ధర్మరెడ్డిగారు, సుడిపోలారెడ్డి, దోరం రాఘవరెడ్డి కోమిటిరేపారెడ్డి గార్లను నిన్న (16-2-32) తేది శిక్షవేయబడిన శ్రీమతి ముత్తుకూరు కావమ్మ, దుర్బ వెంకటరమణమ్మ, ఎస్. అన్న పూర్ణమ్మ గార్లను నేడు 17-2 32 కొవ్వూరునుండి నెల్లూరు సబ్ జెయిలునకు తీసుకొని వచ్చినారు.

కావలా

నెల్లూరు జిల్లాకోర్టు నెల్లూరు మునిసిఫ్‌కోర్టు నెల్లూరు కలెక్టరు కచ్చేరి, మున్నగుఆఫీసులు పోలీసువారు అతిజాగ్రత్తగాకావలా కాయుచున్నారు.

WANTED:—District Managers on Rs. 150/- to Rs. 300/- per month to organise the sale of Bhitia Brand Tea. Only capable men need apply for terms and other particulars enclosing stamp to the Manager, The Bhitia Lac Industries Ltd. 1, British Indian Street, Calcutta.

కావలయును.

తాడిపత్రి బ్రాంచి ఆఫీసునకుగాను, పొలసిదార్ల యొద్దనుండి చందాలు ప్రతి నెల వసూలుజేయుటకుగాను వెంటనే ఒక బిల్లుకలెక్టరు (Bill Collector) కావలెను. జీతము రూ. 15 మొదలుకొని రూ. 20 వరకును, కమిషన్ యున్ను ఇవ్వబడును. కనీసము రు 100 ధరావత్తు చెల్లించదగినవారు మాత్రమే దరఖాస్తుఫారములను పంపవలెను.

ది స్టార్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ అండ్ జెనరల్ అష్యూరెన్సు కంపెని, లిమిటెడ్, 23, సెకండులైన్‌బీచ్, మద్రాసు.

న్యాయస్థానవార్తలు

సహకార సంఘాధికారులపై కేసు

మదరాసు, ఫిబ్రవరి 18:—

గంజాముజిల్లా ఇచ్ఛాపురం సహకార యూనియను కార్యదర్శియును, సురంగి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడును అగు యు. సత్యనారాయణ బి. ఏ. ఎల్. టి. గారిపైనను, మరికొంత మందిపైనను దేబడిన క్రిమినలు కేసులందు పదరు సత్యనారాయణగారిని జామీను మీద వదలిపెట్టవలెనని కోరుచు నీదినమున హైకోర్టులో న్యాయమూర్తి వాల్షుగారి యెదుట ఎస్. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు పిటిషనును దాఖలుచేసిరి.

పిటిషనుదార్లు, ఇచ్ఛాపురం, లోకల్ కోఆపరేటీవు యూనియను కార్యదర్శి, 2, 3 ముద్దాయిలు, చెల్లుపడ సహకార సంఘాధ్యక్షుడును, కార్యదర్శియును, వీరు షుమారు రు 7000 లకరకును, సహకార సంఘపు సొమ్మును తాత్కాలికముగ నపహరించిరని నేరము నారోపించి, అరెస్టు జేసిరి. ముద్దాయిల తరపున, గంజాంజిల్లా స్పెషలు మేజిస్ట్రేటుగారియెదుట జామీను పిటీషను పెట్టగా, 1-వ ముద్దాయి చాల పలుకుబడి గలవాడనియు, అతనిని వదలిన సాక్ష్యమును తిరుగ దీయవచ్చు ననియు దేంపుచు సదరు మేజిస్ట్రేటు పిటీషనును నిరాకరించెను.

న్యాయమూర్తి వాల్షుగారీదినమున క్రింది కోర్టు అభిప్రాయముతో నేకీభవింపక, 1-వ ముద్దాయిని జామీనుమీద వదలుట కుత్తరువు చేసిరి.

* * *

అజాగ్రత్తతో మోటారుబండిని నడిపిన నేరమునకు శిక్ష

(ఎగ్మూరు పోలీసుకోర్టునందు పి. కాస్టిలినోగారియెదుట విచారణ)

మద్రాసు, ఫిబ్రవరి 17:—

నియోకోమలబిలాసు కాఫీ హోటలునకు చెందిన యం. సి. పి. 4124 నెం. మోటారు బండిని అజాగ్రత్తగాను అపాయకరముగను నడిపిన నేరమునకుగాను, బండి డ్రైవరు ఆర్. సుబ్బన్న కామత్ అను సతనిపై తేబడినకేసులో తీర్పును మేజిస్ట్రేటు, పి. కాస్టిలినోగారు నిన్న మధ్యాహ్నమున నొసగిరి.

గతవత్సరము ఆగస్టు 26 వ తేదీని ముద్దాయి మౌంటురోడ్డులో, తన మోటారుబండిని అజాగ్రత్తతో నడిపి, ఐ. బస్టాటోగారిచే నడుపబడుచుండిన మోటారుతో డీకొనుటచే, బస్టాటోగారికిని మరొకబట్టరునకును గాయములు కలుగజేసెననియు, మోటారుబండికి కూడ నష్టము కలిగెననియు ప్రాసిక్యూషను తరపున కేసుపెట్టబడెను.

ముద్దాయిని మేజిస్ట్రేటు ఐ. పి. సి. సెక్షను 338 క్రింద నిందితుడుగా భావించి 200 రూపాయల జరిమానా విధించిరి. జరిమానా చెల్లించనియెడల 8 నెలలపాటు సాధారణశిక్ష అనుభవించవలసిన విధించిరి. జరిమానా వసూలైనయెడల అందుమండి బస్టాటోగారికి 150 రూపాయలు బట్టరునకు 50 రూపాయలును పరిహారమొసగవలసిన తీర్పు గావించిరి.

లాహోరులో వేరొకసంపాదకుని అరెస్టు

లాహోరు, ఫిబ్రవరి 17:—

నానకుచందునాజుగారు ప్రతాపు అను దిన పత్రిక సంపాదకుడు ఎమర్జెన్సీ ఆర్డినెన్సు ప్రకారము నేడుదయము అరెస్టుచేయబడిరి. రూ 10,000 జరిమానాపై విడుదలచేయబడిరి. (ఫ్రీ ప్రె.)

మణిక్‌గంజ్ మెయిలు దోపిడి

మణిక్ గంజ్, ఫిబ్రవరి 17:—

ఇరువురు తపాలా జవానులు మెయిలుకు తపాలాసంచులతో పరుపెత్తుచుండగా ఎవరో తుపాకులతో నెదుర్కొని, ఇన్సూర్ కవర్లతో పారిపోయిరి. కొన్ని వేల రూపాయలు నష్టమైయుండునని తెలియుచున్నది. (అ. ప్రె)

పెదపులివర్రు, రేపల్లెతాలూకా

శ్రీయుత గుత్తా చలమయ్యచౌదరిగారి శిక్ష

15-2-32 తేదీన రేపల్లె సబ్ మేజిస్ట్రేటుగారు గుత్తా చలమయ్యచౌదరిగారి కేసువిచారించి 16 తేదీన సాయంత్రం 3 గంటలకు 6 మాసములు కఠినశిక్షయు, 50 రూపాయలు జరిమానా విధించిరి

గుత్తా కోటయ్య

బెంగాలు శాసనసభ

"గార్డెనురీచి" ప్రత్యేక మునిసిపాలిటిగా జేయుట

కొమిల్లా తుపాకులకాల్పునుగూర్చి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 17:—

బెంగాలు శాసనసభయందు నేడు ప్రభుత్వ చట్టములు 6 చర్చింపబడినవి. అం కొకటి గార్డెనురీచి డివిజను (క్రింను జార్జిదాకులను మినహాయించి) ప్రత్యేకపు మునిసిపాలిటీగా నేర్పాటు చేయవలెనన్నది. ఆమోదింపబడినది. స్థానికస్వపరిపాలనచట్టము సవరణబిల్లు సెలెక్టు కమిటీకి ఒప్పగింపబడినది. నల్లమందు సవరణబిల్లు ప్రజాభిప్రాయార్థము ప్రకటింపబడినది.

స్థానికశాఖమంత్రిగారు ప్రతిపాదింపగ ఆమోదింపబడిన క్రొత్తచట్టమువలన గార్డెనురీచి డివిజను ప్రత్యేక మునిసిపాలిటీగా నేర్పడును కలకత్తా కార్పొరేషనువారు పాలీనా 2½ లక్షలు నొప్పదేండ్లవరకు క్రొత్త మునిసిపాలిటీకి యిచ్చుచుందురు.

కాల్పులనుగూర్చి హోము మెంబరు ప్రకటన

గౌ॥ డబ్ల్యు. ప్రస్టనుగారు తిప్పగాజిల్లా మేజస్ట్రేటువద్దనుండి తీసుకు వచ్చిన నివేదికను చదివి సభలో వినిపించిరి. హుస్సేనాబాదునందు 13 వ తేదీన తుంటరులగు ప్రజలుంపు పోలీసువారి సెపాయిని సబ్‌ఇన్‌స్పెక్టరును, 6రు జవానులను కొట్టుటచే పోలీసువారు తుపాకులు కాల్పులనిచ్చెను. జనులలో ఇరువురు చనిపోయిరి. ముగ్గురికి తీవ్రమైనగాయము లయ్యెను. పోలీసువారు వలదనుచున్నను గ్రామస్థులు జాతీయపతాకములతో మధ్యాహ్నము కళేబరాలు పెద్ద ఊరేగింపు జరిపిరి. సబ్‌ఇన్‌స్పెక్టరు వారు చేయుచున్న పని న్యాయవిరుద్ధమని బోధించుచు వారిని పొమ్మనగా, సుమారు వేయి మంది ప్రజలు లాఠీలతో గూడ నౌఖాలిజిల్లాయం దాఖలుగ్రామము వైపునుండి కేకలువేయుచు వచ్చి పోలీసువారిని లాఠీలతో కొట్టిరి. ఒకడు ఒక పోలీసు జమాను చేతలోనితుపాకిని తీసికొనుటకుగూడ ప్రయత్నించెను. అంతట ఉద్యోగి తుపాకులు కాల్చుటకు అనుజ్ఞ నిచ్చెను. అప్పటికిని ప్రజలు పోనందున పోలీసువారు ఒక యూనియను బోర్డు సభ్యుని యింట దాగికొనిరి. ప్రజ లాయిల్లనంటుముట్టిరి. రాత్రిబాలనేపుగారకు అట్టుండెను. పోలీసు ఉద్యోగి మూరువేమువేసి ఒకజవానుచే ప్రక్కనున్న లక్ష్మీపురమను గ్రామము తంతికార్యాలయము ద్వారా పోలీసు సూపర్నింటుకు తంతిహార్త పంపగా, డిప్యూటీ సూపర్నింటుకు డిప్యూటీ మేజస్ట్రేటుతో గూడ రాత్రి 8 గం. వచ్చెను. పోలీసువారు ఆత్మసంరక్షణకొరకు తుపాకులు కాల్చిరి. వారు అట్లు చేయకుండినచో తుంటరిగుంపు పోలీసువారిని రూపు మాపియుందురు.- అని దెలిపిరి. 35 గురు గాయపడిరి. కాని అంతతీవ్రమయిన గాయములు లేవు ఒక్కనికే మోపయిన గాయమయ్యెను. బులెయిలకన్న బకుపాటు ఉపయోగించగ ఉపయోగించబడెను. అని హోము మెంబరు దెలిపెను.

ఈవిషయమున అజ్ఞప్తి మెంటు తీర్మానము ప్రతిపాదించుటకు సభ్యులు నోటీసు యిచ్చి యుండిరని, కాని హోము మెంబరు ప్రకటన చూచిన పిమ్మట నాటిని ప్రతిపాదింపరని యే నమ్ముచున్నాను. అధ్యక్షుడనెను. దీనిగూర్చి ఆన్యవధి ప్రశ్నలడగనున్నవని సూచించెను. కాని ఒకసభ్యుడు ప్రతిపాదించుటకు పట్టుపట్టినందున, దానిగూర్చి చర్చించెనని రి. సభ సోమవారానికి వాయిదా వేయబడినది.

ఆర్డినెన్సును చట్టము చేయనెంచుట

బెంగాలు శాసనసభలో సవరణ ఆర్డినెన్సు (1931) యీ ఏప్రిలు 2 వ తేదీతో అంతమగును కావున ప్రభుత్వమువారు బెంగాలు క్రిమినలు లా సవరణ బిల్లు నొకదానిని ఫిబ్రవరి 23 వ తేదీన బెంగాలు శాసనసభ ముందు ప్రతిపాదింప నెంచిరి. ఆర్డినెన్సు నిబంధన అన్నియు యిందు యిముడ్చబడును. ఆర్డినెన్సును జారవిడుచుటకు పరిస్థితులు అనుకూలముగ లేవని తలంచుచున్నారు.

(అ. ప్రె.)

నిర్బంధమునందున్న వారికి ప్రభుత్వమువారు యివ్వవలసిన భత్యము వగైరాలకు వస్తు రూపమున యిచ్చుట కొక నిబంధన చేర్చబడును. (ఫ్రీ ప్రె.)

ప్రధానమంత్రి డౌనింగ్ వీధికి బోవుట

ఈనాడుదయమున ప్రధానమంత్రి నర్సింగ్ హోమును వదలి డౌనింగువీధికిబోయి మంత్రివర్గమువారు డౌనింగ్ వీధిలో సమావేశమై ప్రధాన మంత్రి పభాధ్యక్షులగ నుండిరి. వైస్రాయి సలహా యిచ్చినరీతిగా ప్రధానమంత్రి మూసివారములు విశ్రాంతి నెచ్చట దీసికొనెదరో యింకను తేలలేదు. (రూటర్)

వ్యాపార విషయములు

—:o:—

చిత్రధ దినపత్రి

పలవత్సరముల్డి ధరలు

ఆరుమాసపు

తూతుడుచున్న పురి, ఫిబ్రవరి 17:—

...ధర)	18-8-6
,, (చిల్లరధర)	18-8-9
కాండి తు 100 కు	60-12-0
,, తు 1 కి	0-10-0

బొంబాయి, ఫిబ్రవరి 18:—

వెండి 100 తులములకు తయారు	59-5-0
(తయారు, వాయిదా)	59-14-0
టంకశాల బంగారు తయారు తు 1-కి	29-4-0
(తయారు, వాయిదా)	29-5-0

లండను, ఫిబ్రవరి 17:—

	కడపటిధర	నేటిధర
1 ఔన్సుకు బంగారు	పౌ 6 0-1	6 0-1
వెండి హాజరు	19-5/8	19-9/16
వాయిదా	19-13/16	19-21/16

వేరు సెనగలు

చెన్నపురి, ఫిబ్రవరి 18:—

కోరమండల్ మెషీన్ పష్పు ఫ్రెంచి

క్యాండి (హార్బరు డెలివరి) 46-8-0

ఈధరకు బజారులో సరకు ఇవ్వగలవారు లేరు.

పటాణిపొత్తరు

చేతితో తయారుకాబడిన పష్పు

రెడి డిలివరి 43-8-0 44-0-0

వేలు సెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) మదరాసు గిడ్డంగి.

డిలివరి (ఎఫ్పు ఫెల్లరు రకము)

గానుగరకము	100-0-0
విరుదునగరు రకము	100-0-0

మార్కెటు చాల దురుకుగా నున్నది.

నీలము	102-0-0

ఆముదము (మిల్ డిలివరి)

ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది	32-0-0

లండన్, ఫిబ్రవరి 17:—

	కడపటి ధర	నేటి ధర
కోరమండల్ తీరపు		
వేరు సెనగలు ఫిబ్రవరి	17-7-6	17-17-6
	విక్రేతలు	విక్రేతలు
,, మార్చి	17-7-6	18-0-0

విక్రేతలు చెల్లించినవి

చక్కెర ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 18:—

జావాతెడి (2 హండ్రెడ్ వైట్ల బస్తా 1 కి) 30-6 9

,, వాయిదా (మార్చి-ఏప్రిల్) 30-4-9

బ్రిటిష్ మేలైన బీట్‌దుంపల పంచదారా- లేదు.

లండన్, ఫిబ్రవరి 17:—

	కడపటి ధర	నేడు
హండ్రెడ్ వెయిట్ చెల.		
జావా, చక్కెర, మంచి తెలుపు, డచ్ స్టాండర్డు సె 25 రు కలకత్తా చేర్పుదల. జనవరి-మార్చి	×8/9	×8/9
బొంబాయి చేర్పుదల జనవరి-మార్చి	×8/9½	×8/9½
కరాచీ చేర్పుదల జనవరి-మార్చి	×8/9½	×8/9½

× నామకము

మార్కెటు నిలకడగా నున్నది.

రేళ్ల రాకపోకలు

(1931 సెప్టెంబరు 1 వ తేదీనుండి)

మద్రాసు సెంట్రలుస్టేషనునందు

ఇండ్లపేరు		బయలు దేరువేళ		వచ్చు వేళ
కలకత్తా మెయిలు	రా.	7 30	ఉ.	8 50
వాల్టేరు పాసింజరు	ఉ.	9 0	ఉ.	10 55
వాల్టేరు పాసింజరు	రా.	8 5	రా.	6 50
నుమ్మడిపూడిపాసింజరు	సా.	5 0	ఉ.	9 50
బొంబాయి మెయిలు	రా.	8 40	ఉ.	5 35
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ.	8 0	సా.	3 25
రాయచూరు పాసింజరు	ఉ.	9 20	సా.	4 0
కేసీనుంట పాసింజరు	సా.	6 30	మ.	12
,, పాసింజరు	రా.	—	రా.	9 22
బెంగుళూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 20
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ.	1 0	మ.	2 25
బెంగుళూరు పాసింజరు	రా.	9 40	ఉ.	3 0
బెంగుళూరు పాసింజరు	ఉ.	6 45	రా.	8 40
కోలార్పేట పాసింజరు	మ.	12 45		—
అర్కోణం పాసింజరు	సా.	5 45	ఉ.	9 40
కళ్ళికుకోస్తా మెయిలు	రా.	7 45	ఉ.	7 15
నీలగిరి ఎక్స్‌ప్రెస్	సా.	9 45	ఉ.	6 35
త్రాలమట్రంకుఎక్స్‌ప్రె	సా.	7 50	రా.	7 50

(తరువాయి)

చెన్నపురి ధరలు

మదరాసు, ఫిబ్రవరి 18:—

మారకము

బి. సి. రేటు తంతి	పె. 18-3/32
బి. సి. రేటు దర్శనము	18-1/8
బ్యాంకు తంతిమారకము	18-1/8
బ్యాంకు దర్శనము	
అమ్మకము (లండనుకు)	18-5/32
బ్యాంకుదర్శనము, కొనుగోలు	18-1/4
బ్యాంకుల (కొనుగోలు) 3 నెలల వాయిదా	పె. 18-15/32
,, 6 నెలల వాయిదా	పె. 18 25/32
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	640 ఫ్రాంకులు రు 100 కు
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	100 మార్కులు రు 100 లకు
అమెరికడాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 390 లును 100 రూపాలకు
అమెరికాడాలర్సు బ్యాంకు (కొనుగోలు) దర్శనము	రు 360 లును 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 155½ లు 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) (దర్శనము)	రు 152 లు 100 డాలరులకు
హాన్‌కాంగ్ బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 105 లకు 100 డాలరులకు
షాంగాయ్‌బ్యాంకులు (అమ్మకము) ప్రదర్శనము లేక తంతి	రు 135 లు 100 టేల్స్‌కు
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి	100 యన్. 145-0-0
జపానుబ్యాంకులు (కొనుగోలు) 60 దినములకు చూపు పద్ధతి నామకము	
జావాబ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 లకు 62 గిల్‌డర్‌స్
జావా బ్యాంకు కొనుగోలు తంతి	నామకము
ప్యారిస్ లండన్ క్రాస్	87-3/8 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు
లండన్-న్యూయార్కుకు	3 45 డాలర్లు పౌను స్టర్లింగులకు

వడ్డీరేటు

ఇంపీరియల్ బ్యాంక్ వడ్డీరేటు	7%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	6%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	3½ % (16-10-1931 నుండి)
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు	2½ (2 జనవరి 1931 నుండి)
ఆళ్వయుజములోనూటికి చెన్నపురిలోవడ్డి	0-10-6
,, రంగూనులో	0 9-0

స్టారుధరలు

3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాకి తము	రు 57-2 0 నుండి 58-10-0
4% లకు మార్పుచేయబడు 1931-35 ఋణపత్రములు	రు 85-12 0 నుండి 87-4-0
% ఇండియా గవర్నమెంటు ఋణము 1934-37	రు 83-12-0 నుండి 85-4-0
4% ల ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 63-4-0 నుండి 64-12-0
4½% ఇండియా గవర్నమెంటు 1934 పత్రములు	రు 93-4-0 నుండి 94-12-0
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణపత్రములు	రు 69-12-0 నుండి 71-4-0
5% ఇండియా యుద్ధఋణములు 1929-47	రు 81-4-0 నుండి 82-12-0
5% ఇండియా గవర్నమెంటు 1935 బాండ్లు	రు 93-8-0 నుండి 94-11-0
5% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 81-4-0 నుండి 82-12-0
5% ఇండియా గవర్నమెంటు 1933 ఋణములు	రు 97-14-0 నుండి 99-6-0
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 93-0-0 నుండి 94-8-0
6% ఇండియా గవర్నమెంటు బాండ్లు 1932	రు 99-8-0 నుండి 100-0-0
6% ఇండియా గవర్నమెంటు 1933-36 బాండ్లు	రు 98-8-0 నుండి 98-0-0
6½% గవర్నమెంటు ట్రెజరీబాండ్లు 1935	రు 101-2-0 నుండి 102-10-0 వరకు
5% మైసూరుసంస్థానపు 1955 ఋణముపత్రములు	రు 90-0-0 నుండి 91-0-0
5½% మైసూరు ప్రభుత్వ 1939 ఋణము	రు 98-8-0 నుండి 99-8-0
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 105-0-0 నుండి 106-8-0
మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము 6½%	107-8-0 నుండి 109-0-0

చెన్నపురి బజారుధరలు

1932 సం॥ ఫిబ్రవరినెల 18-వ తేది

గురువారము

ధాన్యములు

బియ్యముబస్తాలు

కుసుమ తెనాలి	ప 43 క	రు 7 0 0 7 4 0
నెల్లూరువి	ప 42	రు 8 12 0
ఢిల్లీ పాతవి	ప 43	రు 9 8 0
రాగులు 164 బస్తా 1-కి	ప 65	రు 5 0 0
నువ్వులు	,,	రు 13 మొ 14 0 0

ధాన్యము పప్పులు

కందులు బ॥ 1 కి	ర 205	రు 10 0 0 10 4 0
సెనగలు డిటో		రు 8 8 0 8 12 0
పెసలు డిటో		రు 9 0 0 9 4 0
మినుములు డిటో		రు 13 0 0 13 4 0
ఉలవలు డిటో	195	రు 5 8 0 6 8 0
సెనగపొట్టు బస్తా	108	రు 2 0 0

నూనెవస్తువులు

ఆముదము	బా 1-కి	రు 83 0 0
నువ్వులనూనె	బా 1-కి	రు 105 0 0
నెయ్యి మణుగు	1-కి	రు 20 0 0 24 0 0
తెంకాయ నూనె		రు 104 0 0
తెంకాయలు వెయ్యి		రు 45 మొ 75
,, పిలోను	,,	రు 100 0 0

చిల్లర వస్తువులు

చాయపనుపు	బా 1-కి	69 7 0
కూరపనుపు	,,	32 0 0 45 0 0
మిరియాలు	ను 1-కి	రు 9 8 0 10 0 0
		రు 11 0 0
ఆవాలు	బా 1-కి	రు 33 0 0
కొత్తశీకాయ	బా 1-కి	రు 52 8 0
డిటో పాతది		రు 38 8 0
మిరపకాయలు (గుంటూరు)		
కొత్తది	బా 1-కి	రు 73 8 0
డిటో పాతది		రు 56 0 0
ధనియాలు	,, బా 1-కి	రు 42 0 0
బెల్లము	బా 1-కి	రు 28 0 0 35 0 0
అస్కాచక్కెర	బ॥ 1 కి	రు
లాటు		రు 30 4 9
నాటుచక్కెర	బా॥ 1-కి	రు 36 0 0 37 0 0
		38 0 0
చింతపండు	బా 1-కి	రు 35 0 0 37 8 0
చింతపండు	కొత్తది	రు 28 0 0 38 8 0

ఇనుము

పటారకం	బా 1-కి	రు 26 8 0
చపరం	,,	
కవుంపు స్కాయర్		
పాతిక పాతికపిసె		రు 21 0 0
పాతిక పరక		

నూలు

నెం 20½ సింహం		రు 6 0 0
నెం 20 బెన్నీ సింహం యీటె		6 0 0
నెం 6 ,, కటారి		8 12 0
నెం 8½ ,,		4 2 0
నెం 10½ ,,		4 8 0
నెం 14½ ,,		5 2 0
నెం 40 రాణి		7 12 0
నెం 4 బెన్నీ నుసీదు		2 12 0
నెం 20½ జుమ్మరు		6 0 0
నెం 40 జుమ్మరు		9 10 0
పోలాపూర్	నెం 24	6 0 0
,,	నెం 12½	4 10 0
,,	నెం 6½	3 10 0
,,	నెం 22	6 4 0
,,	నెం 40	8 6 0
రెండు జింకలు	నెం 60	5 10 8
,,	నెం 24½	6 2 0

"కీ॥ శే॥ మాగంటి సీతయ్యచౌదరిగారు"

వీరిజన్మస్థానము మేలూరుతాలూకాలోని చాట పల్లు. వీరిత్యుత్తమ కుటుంబమునకు చెందిన కమ్మ వంశీయులు, మాజిల్లాలో పలుకుబడిగల పెద్దలు. దేశ భక్తి, దేశసేవ, వీరి కుటుంబమునకు పరంపరాగతములు. మా పశ్చిమగోదావజిల్లాలోని స్త్రీలకు దేశసేవ, స్వార్థత్యాగాది వివిధ లక్షణములకు మార్గ దర్శకురాలైనస్వర్గీయయగు శ్రీమతిమాగంటిఅన్న పూర్ణదేవిగారికి వీరు ప్రేలువిడుపు మాతామహులు. వీరు రైతుపంఘాభిమానులై రైతుపంఘమున కత్యంతము తోడ్పడియుండిరి. వీరు కొంతకాలము మా తాలూకాబోర్డునందు ప్రజాను రంజకముగ పరిపాలన గావించియు, మద్రాసు లెజిస్లేటివు కౌన్సిలునం దత్యంత ధైర్యసాహసములతో పనిచేసి యు తమ దేశసేవను ప్రజలకు చవిజూపిరి. వీరి నాంధ్రదేశియు లెల్ల రెరింగి యుండుటచే వీరినిగురించి విస్తారము వ్రాయనవసరము. వీరు 15 వ తేదీరాత్రి 9 గంటలవేళ పర్గీయులైరి. వీరి కిరువురు కుమారులు నిరువురు కుమార్తెలును కలరు వీరి కుటుంబమునకు మా సంపూర్ణ సానుభూతిని తెలుపుచు, వీరి ఆత్మకు శాంతి కలుగజేయుగాతమని భగవంతుని ప్రార్థించుచున్నాను.

తోలుగంటి వెంకట్రామయ్యచౌదరి

ది 17-2-32

అతిమేలైన బ్లూజాగల్ సీమకమలములకు సుప్రసిద్ధమైనది. స్థాపితము1893.

వీకంసీచబిల్‌దాస్ అండ్ సన్స్

సీమకమలములు నగల వర్తకులు 4

1112, 118వై నాబజారు రోడ్డు, మద్రాసు.

విదేశ దరలు

(రూటర్ ప్రత్యేకసర్వీస్)

లండను మారకము

లండను, ఫిబ్రవరి 17:—

	కడపటి ధర	నేటి ధర
లండను-బెర్లిను కు తంతి	14.52	14.51½
లండను-అమ్స్టిర్‌డమ్‌కు	8.51½	8.51¼
లండను-బ్రస్సిల్సుకు	24.69	24.72
లండను-మాడ్రిడ్‌కు	44 59	44.65
లండను మిలనుకు	66 18	66.12
లండను బరకొకు	17.65	17.65
లండను-ప్యారిసుకు	87.46	87.46
లండను-హాంగ్‌కాంగు	1/11½	1/11-3/8
లండను-బొంబాయి	1/6-3/16	1/6-3/16
లండను న్యూయార్కుకు	3.45	3 44-5/8

లండను స్టాకుమారకము

లండన్, ఫిబ్రవరి 17:—

	కడపటి ధర	నేడు
చార్టర్డుబ్యాంకి		
ఐ. ఎ. అండ్ సి.	పౌ 11¾	11¾
హాన్‌కాంగ్ షాంగేబ్యాంకు	పౌ 96	98
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	31	31½
ఈస్టరన్ బ్యాంకు	78ష-9పె	పౌ 4
ఫుండింగులోన్ 4%	పౌ 87-1/8	87¼
కన్వర్షనులోను 3½ %	పౌ 75-7/8	76
రూపాయపత్రములు 3½%	పౌ 40	40 *
కాన్‌సోల్సు 2½ %	పౌ 55¼	55¼
యుద్ధపత్రములు 5 %	పౌ 98-7/8	99
విక్టరీపత్రములు 4%	పౌ 98 7/8	98-7/8
ఇండియాపత్రములు(1932-35) 6% తీర్మానము	పౌ 99	99

* నామకము

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, ఫిబ్రవరి 17:—

	నిన్న	నేడు
ఫిబ్రవరి 1932	5.41	5.55
మార్చి ,,	5.39	5.53
ఏప్రిల్ ,,	5.38	5.51
మే ,,	5.38	5 51
జూన్ ,,	5 38	5.51
జూలై ,,	5.38	5.51
ఆగస్టు ,,	5.39	5.52
సెప్టెంబరు ,,	5.41	5.53
అక్టోబరు ,,	5.43	5.55
నవంబరు ,,	5.45	5.57
డిసెంబరు ,,	5.48	5.61
జనవరి 1933	5.50	5.63
ఫిబ్రవరి ,,	5.52	5 65
మార్చి ,,	5.55	5.63
మే ,,	5.59	5.72
జూలై ,,	5.63	5.76
మధ్యరకము హాజరు	5.73	5.82

స్థిమితముగాను నిలుకడగానున్న ధరలలో ముగింపబడెను.

ఇండియా దూది

లివర్‌పూల్, ఫిబ్రవరి 17:—

	నిన్న	నేడు
బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం)	5.39	5.48
,, అతి శ్రేష్ఠము ,,	5.51	5.60
,, మేలు రకము ,,	5.63	5.72
ఉప్రా శ్రేష్ఠము	5.75	5.84
,, అతి శ్రేష్ఠము	5.90	5.99
,, మేలు రకము	6.05	6.14
బెంగాల్ శ్రేష్ఠము	4.81	4 90
,, అతి శ్రేష్ఠము	4 91	5.00
,, మేలు రకము	5.01	5 10
సింధు అతి శ్రేష్ఠము	4.91	5.00
,, మేలు	5.01	5.10
,, అతి మేలు	5.11	5.20

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 17:—

	కడపటి ధర	నేటిధర
మార్చి	6.79	6.76
మే	6.99	6.95
జూలై	7.16	7.12
మధ్యరకము హాజరు	6.95	6 90

లండను ధాన్యాదులు

లండను, ఫిబ్రవరి 17:—

వత్తిగింజలు	కడపటిధర	నేటిధర
బొంబాయివిటన్ను (జూలై-ఆగ)	5-3-9	కోరరు నామకము
ఈజిప్టువల్లవి ,, (మార్చి)	6-16-3	చెల్లించినవి
,, ,, (ఫిబ్ర-ఏప్రి)	6-16-3	7-0-0 చెల్లించినవి విక్రేతలు
,, నేకలరిడీస్		
,, ,, (ఫిబ్రవరి)	6-12-6	చెల్లించినవి
,, ,, (ఏప్రిల్)	6-12-6	6-15-0
		నామకము నామకము

ఆముదములు- బొంబాయి

టన్ను (ఫిబ్ర-మార్చి)	13-17 6	14 2-6
		విక్రేతలు విక్రేతలు
,, ,, (మార్చి-ఏప్రి)	13-17-6	14 2-6
		విక్రేతలు విక్రేతలు

కేప్‌సీడ్, టోరియోవి

టన్ను (ఫిబ్ర-మార్చి)	12-10 0	12-12 6
		విక్రేతలు విక్రేతలు
,, (మార్చి-ఏప్రి)	12-10 0	12-12-6
		విక్రేతలు విక్రేతలు

బార్లీ

కరాచీ, లండను (అగ-సెప్టె) 20/3 విక్రేతలు

మార్కెటు:— అముదములు (బొంబాయి) కట్టుపరిగా నున్నది.

కేప్‌సీడ్:—మార్కెటుకట్టు సరిగా నున్నది

అవిసెనూనె

లండన్, ఫిబ్రవరి 17:—

	కడపటి ధర	నేటి ధర
పొట్టు తీసినవి లండన్-హండ్రెడ్ వైటు		
,, మార్చి ఏప్రిల్	15/	15/-4½
	చెల్లించినవి అందు	చెల్లించినవి అందు
	కొనువారు	విక్రేతలు
,, మే-ఆగస్టు	16/3	16/7½
	చెల్లించినవి అందు	చెల్లించినవి అందు
	విలువ	విక్రేతలు

మార్కెటు:—వ్యాపారము స్థిమితముగానున్నది.

లండను రబ్బరు

లండను, ఫిబ్రవరి 17:—

పొగరబ్బరు రతి 1 కి	కడపటి ధర	నేటిధర
,, కొనువారు	పి -/2-5/8	-/2-11/16
,, అమ్మువారుపి	-/2-11/16	-/2-3/4
షీట్ క్రేప్ రతి 1-కి		
కొనువారు	పి -/3-1/8	-/3-1/8
,, అమ్మువారు	పి -/3-5/16	-/3-5/16

మార్కెటు:— స్థిమితముగా నున్నది.

లండను-లోహములు

లండను, ఫిబ్రవరి 17:—

	కడపటిధర	నేటిధర
రాగి శ్రేష్ఠము టన్ను 1 కి	పౌ 43	
,, (బ్రేజియస్)	,, పౌ 47¾	×52
ఇత్తడి రేకులు	,, పౌ 39¾	×43½
సీసము గట్టిది.	,, 12-7/8	×13¼
తెల్లడోరియాల ఇనుపరేకులు		
24 గేజి	9½	9½
తగరము ఇంగ్లీషు పాళములు	142¼	143¼

× నామకము

బొంబాయి మార్కెటు

(అస్సోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఫిబ్రవరి 17:-

వ్యాపారము బాగుగ జరిగినను ముఖ్యమైన పత్రములు మాత్రము తగ్గియే యుండెను. మిశ్రమములలో తాతా అర్డినరి ఉక్కు రు 26/8 వరకు పడినది. గవర్నమెంటు సెక్యూరిటీలు తగ్గియే యున్నవి. 3½% పత్రములు రు 57/2 వరకు పడినవి.

మారకము

తంతిద్వారా రు 1-కి	పి 1-6-1/8
దర్శనములు	పి 1-6-5/32
మూడునెలల దర్శనము (అప్పు)	పి 1-5-15/32
మూడునెలల దర్శనము (వాయిదా)	
తంతిద్వారా పి 1-6-1/32 నుండి	పి 1-32

ఎప్పటికైనా హాజరు 5% వడ్డీ.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3½% గవర్నమెంటు పేపరు	57-14 0
4% 1931-36 మార్పుదలఋణపత్రములు	86 8 0
4½% 1955/60 ఋణములు	70-8-0
5% యుద్ధఋణపత్రములు 1929/47	82 6 0
6% 1933/36 బాండ్లు	97 4 0
6% 1932 బాండ్లు	100 2 0
6½% 1935 బొంబాయి అభివృద్ధి ఋణము 1935	101-7-0
6½% ట్రెజరీ బాండ్లు 1935	101-14-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	రు. 255-0-0
బొంబాయి కలంకారి	674-6-0
క్రిసెంటు	51-4-0
సెంచరీ	211-4-0
సెంట్రల్ ఇండియా	280-0-0
పబసీ	92-8-0
ఫజుల్ బాయి	301-4-0
ఇండియన్ బ్లీచింగ్	186-4-0
ఇండోర్ మాల్వా	320-0-0
పానిపట్టు	250-0-0
స్వదేశీ మిల్లు	212-8-0
సోలాపూర్	1410-0-0
కొహినూర్	115-0-0

మిశ్రమములు

ఆల్‌కాక్	88-12-0
బొంబాయి, బర్మా పాతది	332-8-0
,, క్రొత్తది	118-12-0
ట్రాం	105-0-0
స్టీం	178-12-0
ఇండియన్ సీమెంటు	161-4-0
,, (డిఫర్డు)	503-12-0
తాతా స్టీల్ మిల్సు (అర్డి)	25-12-0
,, (డిఫర్డు)	387-8-0
,, హైడ్రో	116-4-0
,, పవర్	470-0-0
ఆంధ్ర (అర్డినరీ)	725-0-0

బ్యాంకులు

ఇంపీరియల్ బ్యాంక్ మొత్తము చెల్లింపబడినవి	875-0-0
కొంత చెల్లించినవి	225-0-0
ఇండియా	78-0-0
సెంట్రల్	14-10-0

రైల్వేలు

అహమ్మదాబాదుప్రాంటీ	697-8-0
తపతివాలీ	600-0-0

కలకత్తా మార్కెటు

(అస్సోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఫిబ్రవరి 17:—

నారమరల వాటాల వ్యాపారము బెట్టుసరిగ నుండెను. వ్యాపారము సుమారుగ జరిగెను. మిశ్రమములలో విశేషము లేమియు లేవు. గవర్నమెంటు సెక్యూరిటీలు నిలుకడగాను, స్తిమితముగాను నున్నవి.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3½% పేపరు ఎస్. ఎల్.	57-14-0
5% బాండ్లు 1933 ఎస్. ఎల్.	99-6-0
6% ,, 1930 ఎస్. ఎల్.	100-0-0
టాడి 1933/36 ఎస్. ఎల్.	98-6-0
6% యు. పి. బాండ్లు 1921/41	100-12-0
6% పంజాబు బాండ్లు 1923/33 ఎస్. ఒ. యల్.	97-0-0

బ్యాంకులవాటాలు

ఇంపీరియల్ బ్యాంకి పూర్తిగాచెల్లించినది ఎస్. ఒ. యల్.	890-0-0
వాయిదాపద్ధతి	226-8-0

రయిల్వేలవాటాలు

సరసీర్జగంజ్ (డివిడెంటులేకుండా)	61-0-0

దూదిమరలవాటాలు

కెసోరాం ఆర్డినరి	3-9-0
న్యూ విక్టోరియా ఆర్డినరి	1-8-0

బొగ్గుగనులవాటాలు

అమాల్గమేటెడ్ బొగ్గుగనులు	10-0-0
బెంగాల్ ఎస్. ఎల్.	222-0-0
బుర్రాహూర్	10-6-0

నారమరలవాటాలు

చేవియట్	207-8-0
క్లైవ్ అర్డినరి	24-13-0
గోర్ఖార్ ఎస్. ఎల్.	287-0-0
హౌరా ఎస్. ఎల్.	37-14-0
హుకుమ్‌చంద్ అర్డినరి	20-12-0
కమర్హాత్తి ఎస్. ఎల్.	362-0-0
కెల్విన్ ఎస్. ఎల్.	551-0-0
ఓరియంట్	195-0-0
ప్రెసిడెన్సీ	4-12-0

తేయాకు వాటాలు

బిమనాథ్ ఎస్. ఎల్.	14-8-0
దార్ చెర్రా	3-4-0

మిశ్రమములు

డక్కా ఎలక్ట్రిక్	10-12-0
బెంగాల్ ఇనుము	2-8-0
ఇండియన్ ఇనుము, ఉక్కు	5-0-0
తాతా ఇనుము, ఉక్కు అర్డినరి	26-8-0
యునైటెడ్ ఫ్లవర్ (డివిడెంటు లేకుండా)	11-8-0
నేషనల్ ఇండియన్ ఇన్సూరెన్సు ఎస్. ఒ. యల్	42-0-0
న్యూయిండియా అస్యూరెన్సు	15-8-0
బి. ఐ. కార్పొరేషను అర్డినరి	0-13-0
మడన్‌థియేటర్స్ డి ఎస్. ఎల్.	1-13-0
పోర్టుషిప్పింగ్ (రానున్న డివిడెంటుతో)	8-0-0
చాంపరాన్ ఎస్. ఒ. ఎల్	19-0-0

డిబెంచర్లు

7% 1922/52 నాడియా నారమిల్లు	

మద్రాసు స్టీమరువార్తా

18—2—1932

హార్బరులో నున్న స్టీమరులు

స్టీమరుపేరు	వెళ్లనున్న స్థలము	బయలుదేరు తేది
హెస్పిరైడిస్ లండన్,	రాటర్‌డాం గ్లాస్గో -	
ఎరిక్‌పురా	రంగూన్	

రాబోవు స్టీమరులు

బ్రావిన్ ఫెల్సు	కలకత్తా	
కారిటోలెజా	,,	
సిటీ ఆఫ్ హాంకాంగ్	లండన్, డన్‌కర్క్ రాటర్‌డాం, గ్లాస్గో	19
నోవారా	లండన్, డన్‌కర్క్ రాటర్‌డాం, ఆంట్వెర్పు	23
రాణీ	బొంబాయి	27
సిమ్లా	కలకత్తా	19
చింకోవా-కాకినాడ, విశాఖపట్నం	కలకత్తా	19
క్లాన్‌మెక్టవిమ్-	కలకత్తా, చిటగాంగ్	26
యెతియోపియా,	రంగూను	22
రాజులా	స్ట్రేట్స్	27
అంబువాన్	సింగపూరు, సైగోన్	25
ఫ్లోరియా-జినోవా,	లండన్ రాటర్‌డాం, హాంబర్గు	మార్చి 1
క్లాన్‌మెక్‌బీన్	లండన్	మార్చి 1
క్లాన్‌మన్రో	లండన్, గ్లాస్గో	16
సిటీ ఆఫ్ పూనా	లండన్, డన్‌కర్క్	25
అసీలరిమా	మార్సేల్స్	
బాంతిలీ	సింగపూర్, సైగోన్	

కాలండరుల స్వీకారము

శ్రీ తిరుపతితిరుమల వెంకటేశ్వరధనస్తమీ కైంకర్యవిజయము కాలండరు

దీనిపై శ్రీవెంకటరమణమూర్తి పటముకలదు. ఇందు కాలండరును పంచాంగమునుకూడ నున్నవి. ఈ కైంకర్యమును గూర్చిన వివరములన్నియును దీనియందు కలవు. దీనిని చిత్తూరు ఆర్యవైశ్య సంఘమువారు ప్రకటించిరి.

* * *

బెజవాడ ఆంధ్ర కెమికల్ అండు ఫార్మస్యూటికల్ వర్క్సువారి ధన్వంతరీకాలెండరు

దీనిపై ధన్వంతరీ ప్రభువుపటము కలదు. దీనిలో పండుగల పర్వముల వివరములు కలవు. వీరి పద్ద శ్రేష్ఠమైన ఔషధములు మూలికలును విక్రయమునకు దొరుకును.

వీరు వినాయకుడు వ్యాసుని భారతరచనము పటముగల మరియొక కాలండరునుగూడ ప్రకటించిరి. దానినిగూర్చి యిదివరకే ప్రకటింపబడెను.

* * *

అక్షరసాయనశాల ధన్వంతరీకాలెండరు

ముక్త్యాల-కృష్ణాజిల్లా

దీనిపైనిగూడ ధన్వంతరీ ప్రభువు పటము కలదు. వీరిద్ద శాస్త్రీయములగు నౌషధములు మున్నగునవి దొరకును.

* * *

మదరాసు ఆయుర్వేదికు స్టోర్సువారి రాణీభండి కాలెండరు

పుదుపేట, మవుంటురోడు మదరాసు

దీనిపై ఖడ్గమును చేబూనిన రాణీభండి సుందరి చిత్రము శౌర్యలక్ష్మీరూపమున చాల అందముగా ముద్రింపబడెను. వీరు తాలూకా బోర్డులకును మ్యునిసిపలు వైద్యశాలలకును శాస్త్రీయ ఆర్యౌషధములు మున్నగువాటిని సప్లయి చేయుచుందురు.

* * *

ది స్వరాజ్యాకాలెండరు

సేమనలు ప్రెసు, 981, నయివారాస్ట్రీటు, ఢిల్లీ

ఇది మిక్కిలి పెద్ద కాలెండరు. దీనియందు భారతమాతపటము చాలదర్శనీయముగా ముద్రింపబడెను.

* * *

రాజమండ్రీ బాక్సుప్రెస్సువారికాలెండరు

ఇది చిన్న కాలెండరు. దీనిమీద రాధాకృష్ణుల [illegible] అన్నివిధములగు [illegible] వీరు తయారు చేయించుచున్నారు.

* * *

రాజమండ్రీ సరస్వతీ పవరుప్రెస్‌వారి కాలెండరు

ఈ ముద్రాలయాధికారులగు శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారు దీనిని ప్రకటించిరి. వీరు సరస్వతీవాచకములు, భారతవాచకములు, నవలలు మున్నగువాటిని ప్రకటించుచున్నారు. వీరి నవలలు ఆంధ్రలోకమునకు బాగుగా విదితములై యున్నవి.

* * *

[illegible]డరు 323, తిరువట్టూరు [illegible]దు, మదరాసు

సంపాదకులు శ్రీయుత వా[illegible]లంగారు దీనిని ప్రకటించిరి. త్రి ఆంధ్రవారపత్రిక సాలు చందారు కాలెండరులో పంకుగలు పర్వములు లెలుగున వివరింపబడెను.

* *

[illegible]రమ్ కాలెండరు గోపాలపురం

[illegible] పోస్టు తూర్పు గోదావరి

వీరి అద్భుత కుష్ఠురోగనివారణను గూర్చిన నలు అందరికిని బాగుగా విదితమైనవే. వీరేము యొక్క గుణమును గూర్చి గట్టిగా వ్రాయుచున్నారు. గుణము కలుగకలేదని యువారికి రు00 రూపాయలు వారు మిచ్చెదరని కాలెండరుమీద గూడ

* *

[illegible]రు హోయిజరీ వర్క్సు [illegible] వర్క్సు కాలెండరులు

ఫోకీ, మలబారు.

మలబారు హోయిజరీ వర్క్సు అనగా బనియనులు, దోమ తెరలు, మేజోళ్లు మున్నగు అల్లిక పనులనుచేయు కర్మాగారము, టయిలు వర్క్సు అనగా రయిళ్ల కష్టులరోద వేయబడునట్టి పెంకులను చేయునట్టి కర్మాగారము. ఈ రెండు కర్మాగారములకును మేనేజింగు ప్రొప్రయిటరుగా నున్న పి. కే నాయరుగారిని విడిగా రెండు పేర్లతో రెండు కాలండరులో ప్రకటించిరి. ఇది పెద్ద సైజులో చాల అందముగా నున్నవి.

* * *

భాగ్యనగర పత్రికా కాలెండరు

రెసిడెన్సీరోడు హైదరాబాదు డక్కను

నైజాము సంస్థానములో వెలువడుచున్న సచిత్రాంధ్ర పక్షపత్రిక ఇదియొక్కటె. సాలుచందా మూడురూపాయలు. ఈ కాలండరు పైని ఆది హిందూ జాలీయపతాకమును శివశ్రేష్ఠి ఎం. వి. భాగ్యరెడ్డి [illegible]గారి పటమును కలవు. వీరు 1931 లో జరిగిన యావద్భారత హిందూమహాసభ వహించిరి.

ప్రపంచ మెప్పుడు శాంతించును

(యద్దనపూడి వెంకటరత్నంగారు)

ఒకానొకప్పుడు ప్రపంచమునందలి మానవకోటి యంతయు నొక్క కుటుంబమువారే యనియును జలప్రళయము వచ్చి భూభాగమును ముంచివేయుట వలన, అందరు తలయొక వైపునకు పారిపోయి రనియును, తదాది ఆయాప్రదేశముల శీతోష్ణస్థితుల ననుసరించి, రంగునుమారి, వేషభాషాచారాదికములు వేర్వేరు గతుల పరిణమించెననియును, ఆయా ప్రదేశములందు లభ్యములగు పదార్థముల ననుసరించి యును, వాతావరణ పైత్య శ్లేష్మాదుల అధిక్యతా నాధిక్యతల ననుసరించి, ఆహారాది నియమములనర్పబడినవనియును శాస్త్రకారుల సిద్ధాంతము.

తదనుగుణ్యముగానే, వివిధ జాతుల మధ్యను మత సాంఘికాచారాదినియమములలో అభిప్రాయములు వేరై యుండవచ్చునేమోగాని, తదితరవిషయము లన్నిటిలోను మూల సిద్ధాంత మొకటియే యని, విశాలదృష్టితో లోకించినవారికి కన్పించక మానదు. ఎట్లన, పంచభూతముల నారాధించుట యన అందరికిని సహజ ప్రీతియే, మాతాపితరులను పూజించుట అన్నిజాతులలోను కలదు. పాప పుణ్యముల విచక్షణ, అహింస, భూతదయ యిత్యాదులందరికిని ఆదరణీయములే. అందరి సంవత్సరమునకు మాసములు పన్నెండే. అన్ని జాతులలోను, వారమునకు రోజులు ఏడే. అంత్యకాలమందు అందరుకోరునది పరమేశ్వరసాన్నిధ్యమే. కొంతకాలము గతించినతరువాత, వివిధప్రాంతములకేగిన సంఘములు దినదిన ప్రవర్ధమానములు కాజొచ్చినవి.

ఒక్కొక్క రొక్కొక్క విషయములో, దైవబలముచేత నైతేనేమి, మానవప్రేరితముచేత నైతేనేమి, సహజసౌకర్యములచేత నైతేనేమి, ప్రాముఖ్యత నందసాగిరి. కొందరు రత్నకాంచన రాసులను సమకూర్చుకలిగిరి. కొందరు భోగభాగ్యములతో తులమాగసాగిరి. మరికొందరు రాజకీయ పరిజ్ఞానమునందు లెస్సయనుభవము సంపాదించి కొని, అనాయాసముగా, యువకాంక్షార్థసిద్ధి నందగలతెరవు లమర్చుకొనిరి. కొందరు, రసాయన శాస్త్రపరిశోధనచేసి వస్తునిర్మాణశాల లత్యమును గడించి, సాటిలేని మేటివలె వాసికాంచిరి. కొందరు ధరాతలమునందలి విస్తారమగుభూమి నాక్రమించుకొనిరి. కొందరు ఆధ్యాత్మికవిద్య తమయి లక్షించి గర్వపడుచుండిరి. కొందరు కాలానుగుణ్యములగు నియమముల నేర్పరుచుకొని, బలపడుపువాదులతో, సాంఘికాభివృద్ధి కామందుకొనిరి. కొందరు, రూప, వయో, దార్ఢ్యముల అభివృద్ధికి మాత్రమే తమ దృక్కులను కేంద్రీకరించి తదభీష్టసిద్ధికై పాటుపడిరి. ఇట్టివన్నియు దైవబలముచేత, తమకు ఒనగూరియున్న పనులనినంతకాలము యెట్టిచేటును మూడలేదు. కాని స్వప్రయోజనత్వముచేత అలవడుచున్న పనులన్నవి నాటనుండియు విపత్పరంపరలు వెంటదరుమసాగినది.

కొంతకాల మీ కథ యిట్లు నడిచినది. తరువాత ప్రతి జాతియును తన కున్నదానితో తనకి సంతృప్తి, పరులుదాని నాక్రమింపనలెననియో, లేక పొరుగు జాతివా డవభవించుచున్న సౌఖ్యమునకు విఘాతము కల్పింప నుంకించియో, దురాక్రమణమునకు తా విచ్చినంతనే, ఒకజాతితో మరియొక జాతికి వైర ముత్పన్నమగుట సంభవించినది. ఇట్లు డీకొన్న జాతులు యుద్ధము సాగించుటవలన తమకు అదివరకున్నది. కోల్పోవుటయో, పొరుగు జాతివాని దక్కమముగా, ఆక్రమించుకొనుటయో జరుగుచు వచ్చినది

వెండి బంగారముల ఉపయోగము కెక్కుడుగక ఒక జాతి తమకు విపులముగా నున్న పదార్థములను గొనిపోయి, వాటికి ప్రతిపదార్థముగా తమకు కావలసిన వాటిని మాత్రమే తెచ్చుకొనవరె నని యాహించినంతవరకు అన్యోన్యవైమనస్యములు, పరస్పరద్వేషములు ప్రజ్వరిల్లలేదు. ఒకప్రదేశ వైరము పొసగినను, ఆయిరుజాతుల మధ్యనే యుండెడిది గాని, యిప్పటివలె ప్రపంచసంచలనము కలుగలేదు.

ఇక, ఆధునికమునందలి గొప్ప విశేషమేమనిన, ఐశ్వర్యవంతమగు ఒక జాతి భోగభాగ్యములు, రాజకీయపరిజ్ఞానము రాసాయనిక శాస్త్రవిజ్ఞానము, ధరాధిపత్యము జలాధిపత్యము ఆధ్యాత్మికాధిక్యము శరీరదార్ఢ్య మానసిక విజ్ఞానము యిత్యాదులన్నిటియందును తనకే ఆధిపత్యము కావలెనని యాశించుచున్నది. ఈ విధముగా యెవరికి వారే తమకధివరకున్న విఖ్యాతి నూతగా గొని తదితరములను వాటి అన్నిటిపై సర్వాధికారమునకై పెనగులాడుచున్నారు. అంతేకాని తనకున్న విజ్ఞానమును తనపొరుగుజాతివాని కలవడజేసి తాను కొంతవడియున్న విషయమును తన పొరుగువానినుండి నేర్చుకొన వలెననెడి స్వవృత్తి శూన్యమగుచున్నది. ప్రస్తుతప్రపంచము నందశాంతికి గల ముఖ్యకారణములలో నిదియొకటి.

ఇట్టివీరి యాహాలకు అగ్నికి వాయువు తోడైనట్లు బంగారమెక్కడి సహకారియై కలహమునకు దోహదమొసంగుచున్నది.

వివిధజాతులకును తాను ప్రవాదించిన ప్రత్యేక సౌకర్యములను తిరిగి తాను వశపరచుకొని అవి అన్నియు మానవకోటియొక్క సమిష్టి ఆస్తులు కాని వ్యక్తిగతములైన స్వార్జితపు హక్కులు గావని వివిధజాతులవారికి పరమేశ్వరుడువచ్చజెప్పి, విశ్వమానవ సౌభ్రాతృత్వము నెలకొలిపినప్పుడే, ప్రపంచమందు సుస్థిరమగు శాంతి యేర్పడును గాని, తదితర ప్రయత్నములవల్ల శాంతి స్థాపన యేర్పడదు నమశోనోట కల్ల. ఉన్నవానికి చాలదనియును, లేనివాడు అసలే లేదని ఆక్రందించుచున్నపుడు, వీరిరువురకు చెప్పదగినవాడు, మాకీ భావము వహించియున్నంత కాలము శాంతి స్థాపనకొఱకని చేయబడుప్రయత్నము లన్నియు పైపూతలనిమాత్రమే యెరుంగ నగును.

అండోరాదేశము

ఇయ్యది శ్రీశివనారాయణ టాండన్‌గారిచే "టైమ్సు ఆఫ్ ఇండియా"లో ప్రకటింపబడినట్లుగా హిందీలో "ప్రతాప" యను పత్రికయందు ప్రకటించినారు:—

అండోరాయనునది యూరపుయొక్క పైరానీజు ప్రదేశమున ఫ్రాన్సు, స్పైనుదేశములమధ్య చక్కని ప్రజాపరిపాలనంబున విరాజిల్లు చిన్న దేశము. ఇది అన్నిదేశములకంటెను పురాతనపుదైనను, అన్నిటికంటెను తక్కువసంఖ్యాకులదైనను యిక్కడలవు నూతన పద్ధతులంగాంచి అసహ్యించుకొనుచు, అండోరాయందిట్టివికిని పూర్వకాలపుపద్ధతులంగ్రహించుచున్నవి. ఆదేశవాసులు తమ పురాతనదేశమును చాల గౌరవపూరితంబుగా నెంచెదరు. అండోరాదేశమునకును మనదేశమునకును భూగగనంబులు మన్నంతవ్యత్యాసము గలదు. అండోరా సామాన్యయాత్రికు లెవ్వరును పోవు దేశముకాదు. చాలమంది యీదేశమున్నదైతే మెరుంగరని చెప్పవచ్చును. అచ్చటి ప్రజాపరిపాలనాధ్యక్షుని వార్షికవేతనము మూడు పౌనులు (అనగా రు 40-0-0 లు) ఒకదేశమును పాలించు అధ్యక్షునకు సంవత్సరమునకు 3 పౌనులు అనగా నెలకు రు 3-5-6 జీతమ యీ కాలంబున నెంతో హాశ్చర్యజనకమైన విషయమో యూహింపుడు!

అండోరారాజ్యమున నొక్క వార్తాపత్రికయును లేదు. దినపత్రికగాని, వారపత్రికగాని, పక్షపత్రికగాని, మాసపత్రికగాని యచ్చట వెలువడునదొక్కటియును లేదు. యీరాజ్యమందు ఒక్కొక్కదినమునకు మూడు నాల్గు ప్రతులు వెలువడు పత్రికలున్న యీ యుగమునందే యీరాజ్యంబేయున్న అండోరాలో ఒక్కపత్రికయు వెలువడకుండుటయ్యెట్టి విచిత్రమైన విషయమో గాంచుడు! మన దేశములందు చదువరులెంగిన ప్రతిమనుజుడును భోజన వస్త్రాదులకంటె వార్తాపత్రిక నొక్కడుగ ప్రేమించెదరుగాని అండోరావాసులిందులకు విరుద్ధులు. వారేవిధమైన పత్రికను ప్రచురింపరు. ఫరీదా ఇతరదేశపు పత్రికలను సైతము తమదేశమున జొరనీయరు. అచట రైలు బండ్లు ఆదిగాగల వేవియును లేవు. వారు కాలినడకను, గాడిదలపైన, కచ్చరగాడిదలపైన స్వారిచేయుటను యెక్కుడుగ ప్రేమించెదరు. అక్కడ పైస్కూలులు గాని, థియేటరులుగాని, నాట్యగృహములుగాని, సర్కసులుగాని, ఆటపాటలు మొదలగు తమాషాలు గాని లేవు. ఎట్టకేల కచటి ధూమపానమునుగూడ నెఱుంగరు. అండోరాయందు సైన్యముకూడ లేదు. ప్రభుత్వపు సొమ్ము చిల్లిగవ్వయైనన్నదిని సైరికునను నామమున దిరుగుచుండు మానవుడొక్కడైనను అచట గాన్పించడు. ఇతరదేశములలో సైన్యముకొఱకున్న సైనికశాలలు, సైనికవిమానములు ఆదిగాగలవాని కొరకు అగ్నిదుమములకొలది. ధనమును వ్యయపఱచుచున్నను యచ్చటి దమ్ముడియైనను ఖర్చుచేయబడుటలేదు అండోరారాజ్య మంతయు కలయ వెదకినను ఒక్కడైనను శాంతిరక్షణోద్యోగి గాన్పించడు. అచటికోర్టులు, హైకోర్టులు, వ్యాజ్యములు, కేసులు, మొదలగున వెవ్వియును లేవు. అండోరాయందు లాపుస్తకములు న్యాయవాదులునుగూడ లేరు ఇటులున్నను దానికంటె శాంతియుతమైన రాజ్యము వేరొండు లేదు. గాన యచటివారుపుట్టుకతోడనే శాంతిపురుషులని చెప్పకొనవలెను.

అండోరాదేశపు వైశాల్యము 160 చదరపుమైళ్లు. జనసంఖ్య 5600 అండోరాయొక్క ముఖ్యపట్టణము "మెట్రోపాలిస్" యను 160 గృహములతో నుండు చాలదన్న పట్టణము క్రీ. శ. నకు 719 సం॥ పూర్వము అనగా యిప్పటికి 2650 సం.లనుండి యీరాజ్యము యిరరాజ్యములతో కలియకుండను ఇంటిలిప్రజలు సాధ్యమైనంతవరకు యితరులతో సంబంధములేకుండను యున్నారు. తమశాంతసుఖభంగము కలుగునను భీతిచే తమదేశములోనికి యాత్రికులు వచ్చుటకుగూడ వీరిచ్ఛగించరు. ఇట్టి ప్రదేశమును చూడవలెనను నభిలాష వారు చాలకాలమునుండి కలదు రాజధానిం బ్రవేశించగానే యచట యేవిధమైన నౌకరులు లేని కారణమున నగరవాసులే నాకు అటకు నాల్గుమైళ్లదూరమునను దాదాపు 1000 అడుగుల యెత్తునున్న ప్రెసిడెంటుగారి క్యాంపున కరుగుమని తెలియజేసిరి. యాత్రికులను ప్రెసిడెంటుగారే యాదరించెదరు గాన నాకును నచటికే దారిచూపబడినది. నేను రాజమందిరమం బొచ్చునప్పటికి ప్రెసిడెంటుగారు తన గొఱ్ఱెలమందల పరీక్షయందుండుచుండిరి. నమస్కారం చినంతనే చిరునగవుతో నేమను ప్రకటించుచు నాచెంతకుచ్చిరి. అండోరా ప్రెసిడెంటుగారు ప్రథమమున తాకొక సన్యాసిగాడనని తలంచి పిమ్మట పరిపాలనాధ్యక్షుడనని యనుకొనెదరు. ఆయనకు అందరవలె రాజ్యమదాంధత్వ మిసుమంతయును లేదు.

ప్రెసిడెంటుగారు పిమ్మట నన్ను తనగృహమువైపునకు తోడ్కొనిపోదెసెను. వారిగృహంబు సామాన్యమైన రెండంతస్థులమేడమార్గమధ్యంబున శృంగారవతియగు ప్రెసిడెంటుగారి ధర్మపత్ని గాన్పించెను. ఆమెన్ను రెండవయంతస్థునందు గృహకృత్యములచక్కబెట్టుచున్న తన జనని చెంతకు గొనిపోయెను. నేనంతకు మున్నెన్నడును అంత నిరాడంబర వనితను గాంచలేదు. ఆమె నవీనాతిథియైన నన్ను ఆదరభావముతో నొక గదియందు గూరుచుండ నియమించెను. ఆగది పరికుభ్రత చూడవలెనే గాని చెప్పుటకు శక్యముగాదు. ఆ గదియందు గోడలపైనగాని భూమిమీదగాని చెత్తకి చూచివను ఒక్క మచ్చ యయినను గానరాకుండెను. వాయు ప్రచారంబును బాగుగా నుండెను. పిమ్మట వారు నొక్కటె మరుక్కు చెన్న లేనె మొదలగు భోజనపదార్థముల దెచ్చిరి. అవన్నియు వారుస్వయముగా తయారు చేసినవియేను. నాకా ప్రాంతములం దెచ్చుటను నాకరు అనువాడు గాన్పించలేదు. అచట ఒక మానవునికొక మానవుడు యజమానిగా గాని నౌకరుగా గాని యుండు యుద్ధాన్నము లేనే లేదు. అచటి ప్రజలెల్లరున్ను సమ భావంబుతో మెలంగెదరు.

పిమ్మట రాజ్యాంగ విషయముల మచ్చటింప సాగితిమి. ఆ పతీపత్నులు లిరువురును రాజ్యాంగవిషయములం దసమానసమర్థులట్లు. వారు తమరాజ్యాంగ విషయముల నన్నింటిని నాకొక ఘంటకాలములోపలనే విశదీకరించిరి. తనకు 3 పౌనులును కాన్సిలరులు 12 మంది ఒక్కొక్కనికి 16 పిల్లింగులు (అనగా రు 13-6-0 లు) చొప్పునను వార్షిక వేతనము లని ప్రెసిడెంటుగారే స్పష్టముగ నాతో నుడివినారు. ఆ పత్నీపతుల సమక్షమందు సర్వజనత్వము నకు 2, 3 సారులకంటె జరుగదు. ప్రెసిడెంటుగారి మేడకు క్రింది భాగమున గొఱ్ఱెల గుంపులును గాడిదగుంపులు నుండును అన్నిటికంటె చిత్రమైన విషయము యీ రాజ్యమునందు ఉద్భవమైన పన్నులను దేవు ప్రజలే రాజ్య రక్షణచేసికొందురు. 18 వత్సరములు దాటిన ప్రతి మానవుని వెంటను ఒక తుపాకి యుండును.

నేను ప్రెసిడెంటుగారితోడ వారి గోత్రతేరు దిలకించితిని. వారు గొఱ్ఱెలు పంచులవలెనే తేనె టీగలను గూడ పెంచెదరు. వారు చక్కెర వాడుకొనరు. అచట చక్కెర్లు యనునది దొరకదు. మధుపదార్థము లన్నిటికిని మారుగా తేనెనే వాడెదరు. అండోరాయందు వివాహనియమముగూడ చాల నిరాడంబరముగానే యుండును. జూను 24 వ తారీఖు వారి వివాహములకు నియమితదినము. తదితర దినమున వివాహములు జరుగరాదు. వివాహము చేసికొన దలచిన వారు దేవాలయమునకు దని యొక గ్రుడ్డును నియమితకాలమున సరిగా మధ్యకు ఛేదించినంతనే వివాహక్రమము పూర్తియగును. అండోరాయందు విడాకులచట్టము వ్యభిచారములు, గర్భపాతములు, సంతాన నిరోధములు మొదలగు పాపకృత్యము లెవ్వియును లేవు.

వాసిరెడ్డి నాగేశ్వరరావు,
అనువాదకుడు.

గుంతకల్లు

రాజకీయ ఖైదీల మార్పు

ఇప్పటికి అయిదు గుంపులు, రాజకీయ నిర్బంధితులు తిరుచునాపల్లి, కడ్డలూరు, రాజమండ్రి జైళ్లనుండి, గుంతకల్లుమీదుగా బళ్లారి జైలునకు గొంపోబడియున్నారు. నిన్న ఉదయము రాజమండ్రి చెరసాలనుండి 80 మంది ఆంధ్ర నిర్బంధితులు గుంతకల్లు మీదుగా బళ్లారికి గొంపోబడిరి. తిరుచినాపల్లినుండికూడ అనేకులు బళ్లారికి జేబడుదురని తెలియుచున్నది.

అరెస్టు

శ్రీయుత ఘట్టు వెంకటరమణప్పగారు (ఉరవకొండ) నిన్న యీ గ్రామమున స్వదేశీ కరపత్రములను పంచిపెట్టినందులకు నిన్న సాయంకాలము 6 గంటలకు పోలీసువారిచే అరెస్టుకాబడి, గుత్తికి యీ ఉదయం గొంపోబడిరి. (జ. వి.)

ఆయుర్వేదచంద్రిక

ప్రతి మాసమునను ప్రచురింపబడు వైద్యపత్రిక. ఆరోగ్యమును కోరు ప్రతివారును చదువదగినది. సంవత్సర చందారు 1-8-0. మాదిరి యుచితం. మేనేజరు, ఆయుర్వేదచంద్రిక,

A. 2 పెరిదేపి- నెల్లూరుజిల్లా.

నందిగామ

(ఒక విలేఖరి)

నందిగామ తిరువళమ్మ సోమలు క్లబ్బు వార్షికోత్సవము, మ రా-శ్రీ చిరుమామిళ్ల విజయపార్థసారథిగారి అధిపత్యమునందు ప్రత్యేకముగ నిర్మింపబడిన పెండాలులో జరుపబడెను. తత్సందర్భమున డిప్యూటి యినస్పెక్టరు దర్భా వెంకట్రామయ్య బి. ఎ. ఎల్. టి గారు హెడ్మాస్టరు వెంకటప్పయ్య, తహస్సీలుదార్లు వారిచే గంభీరోపన్యాసములు గావింపబడెను. కార్యదర్శిగారిచే వార్షికనివేదిక గూడా చదువబడెను. తదనంతరము కొంతమందిచే సందర్భానుసారముగా పద్యములు చదువబడెను. వీరరాఘవులుగారిచే కొన్ని హాస్యరంగములు ప్రదర్శింపబడెను. అధ్యక్షులు అంత్యోపన్యాసము గావించుచు క్లబ్బునకు సహకరిస్తూతులుగా నుండుమని వాగ్దానము చేసిరి. క్లబ్బు సభ్యులచే నాటకప్రదర్శనము జరిగెను. క్లబ్బునందు వ్యాయామప్రదర్శనములలో పొల్లూసుచు టెన్నీసు, బేడ్మింటను, కోర్టుల నభివృద్ధి గావించుచు ప్రోత్సాహ మొసంగుచున్న విఖ్యాత ఆటకాండ్రను అనేక పోటీలలో గెల్చువారిని అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు సుదర్శనరావు నాయుడుగారు ప్రత్యేకముగా ప్రశంసింపబడిరి. భగవంతుడు క్లబ్బును నిరంతరము కాపాడు గావుత!

నందిగామ తాలూకా కంచికచెర్ల

ఈ గ్రామములో షుమారు నెల దినముల వరకు శ్రీ గోవిందరాయ సురభినాట్యమండలివారు 15 నాటకములవరకు ప్రదర్శించిరి. వీరిలో ముఖ్య పాత్రలను ధరించుచున్న శ్రీమతి సుభద్రమ్మ, నర్సమ్మ, లక్ష్మమ్మగార్లు ప్రత్యేక ప్రశంసకు పాత్రులు. ఆంజనేయు, యమ, పాత్రధారులైన శ్రీ టంగుటూరి కోటీశ్వరరావుగారు గానాభినయనములచే ప్రేక్షకుల మెప్పించిరి. పైసమాజము వారికి డాక్టరు బి. సుబ్బారావుగారు షుమారు 70-0-0 విలువ గల షీల్డు నొకదానిని బహూకరించిరి. తత్సందర్భమున బుద్ధిరాజు హనుమంతరావుగారు (కొండపల్లి) యీటూరి సీతారామయ్యగారిచే ప్రశంసాపద్యములు చదువబడెను. ఆ సమయమునసే సుప్రసిద్ధ బ్రాహ్మణేశ్వరప్రముఖులైన జెట్టి వీరాస్వామినాయుడుగారును, పోస్టుమాస్టరు సీతారామశాస్త్రిగారును చెరియొక సువర్ణపతకమును బహూకరించిరి. తగిన కట్టుబాట్లతో, సమర్థతతో, నిర్వహించుచున్న నాట్యమండలి మేనేజరుగా నైన యస్. వెంకటప్పయ్యగారి కృషి ఆంధ్రలోకము కొనియాడదగి యున్నది.

ఏలూరు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు కల్లుదుకాణముల ఏలము

ఏలూరు, ఫిబ్రవరి 16—

ఏలూరు తాలూకాలో ఇదివరకు ఏలము కాని రకల్లు దుకాణముల ఏలము పాట లిరిగినేటి మధ్యాహ్నము రావుబహదూర్ వరదా వెంకటరమణయ్యనాయుడు డిప్యూటీకలెక్టరుగారిచే జరుపబడెను లోలుకొల్తు డిప్యూటీకలెక్టరుగారు పాటదార్లు పికెటింగవలనగాని మరి యేవిధమైన అభ్యంతరములనగాని భయపడవలసరము లేదనియు ప్రభుత్వమువారు చాటదార్లను ఆట్టి యిబ్బందులు లేకుండ కాపాడెదరనియు కావున తను యిష్టము ప్రకారము పాడవచ్చునని యు హెచ్చరించి 8. ఏలూరు పట్టణమునందు గల మూడుదుకాణములకును రెండు దుకాణములు పాడబడెను. త్రిపర్రు, ముప్పిడి దుకాణములు పాడబడెను. ఏలూరునందు ఒకటవ నెంబరు దుకాణము పాటవిషయమై పాటదార్లు ఏకీభవించినట్లుడిప్యూటీకలెక్టరుగారు గ్రహించి ఆదుకాణపు ఏలమును ఆపుచేసిరి తిరిగి ఆ దుకాణము ఏలము ఈనెల 22వ తేదిని జరుపబడును.

హిందీపరీక్షలు

చెన్నపురి దక్షిణభారత హిందీప్రచారక సభవారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషాపరీక్షలు ఈనెల 14 తేదీని శ్రీ అన్నపూర్ణాదేవి బాలికాపాఠశాలలో నియమాను సారముగ నిర్వహింపబడినవి. ప్రాథమిక పరీక్షకు 10 మంది మధ్యమకు 4 గురు, రాష్ట్రభాషకు నల్గురు అభ్యర్థులు హాజరైరి. శ్రీయుతులు కటిరెడ్డి నరసింహారావు నాయుడు, రంపా వెంకటప్పయ్య, వర్ధమాన విశ్వనాథరావుగార్ల నిరీక్షణమున పరీక్షలుజరుపబడెను.

తుని

శ్రీ తునిరాణీగారి యజమాన్యమున నడుపబడుచున్న సంస్కృత విద్యాపాఠశాల ఉన్నత ఉపాధ్యాయులున్ను సంస్కృత వ్యాకరణ పండితులును పండితలోకమున ఖ్యాతిగడించిన బ్రహ్మశ్రీ చిలుకూరి సోమనాథశాస్త్రిగారు 62వ యేట 12-2-32 తేది రాత్రి 4 గంటలకు తమ జ్ఞాతికళేరమును వీడి పరలోకమున జనిరి. వీరి ఆత్మకు శాంతిని భగవంతుడు ప్రసాదించుగాక.

అరెస్టులు

14-2-32 పై తేది మధ్యాహ్నము 2 గంటల సమయమున యిరువురు వాలంటీరులు తుని బజారున బట్టలు కొట్టువద్ద పికెటింగు చేయుచుండగా పోలీసువారు వచ్చి పికెటింగు మానవలసినదని చెప్పిరిగాని వాలంటీర్లు మానకుండన పోలీసువారు లాటీఛార్జి చేసి వాలంటీరులను అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకవెళ్లిరి. (ఒకవిలేఖరి.)

ఓటింగుహక్కు నిర్ణయ సంఘము

కలకత్తాలో సమావేశము

కలకత్తా, ఫిబ్రవరి 16—

బెంగాలు రాష్ట్రీయ వోటింగుహక్కు నిర్ణయసంఘమువారితో కలిసి లోథియను కమిటీవారు కలకత్తాలో సమావేశమై సంప్రతించుచున్నారు.

హుగ్లీజిల్లామేజస్ట్రీటుగారు, విద్యాశాఖాకార్యదర్శియగు విల్కిన్సనుగారును సాక్ష్యమిచ్చిరి. సార్వజనికమైన వోటింగుహక్కును ప్రజలకొసంగుటకు పరమావధియని చెప్పిరి. కాని ప్రస్తుతము బెంగాలులో నూటికి 10 వంతు జనమునకు వోటింగుహక్కు నొసంగుట చాలునని చెప్పిరి. సుమారు 50 లక్షల జనులకు వోటింగుహక్కు చాలునని చెప్పిరి. స్త్రీలు వోట్లనిచ్చుటకు వీలుగా వోటింగుపద్ధతులలో కొంత మార్పుచేయవలెనని చెప్పిరి.

కార్మికశాఖా వ్యవహార విషయిక ప్రచార కాధికారియగు గిత్ కైస్టుగారిట్లు చెప్పిరి:—

కార్మికసంఘములు హెచ్చుచున్నవి. కార్మిక ప్రతినిధులను గవర్నమెంటువారే నామినేషనులు చేయవచ్చును. కాని నామినేషను చేయవలసిన దిగాకోర్తు వేర్వేరు కార్మికసంఘములు తమ ప్రతినిధులనుపేర్కొనవలసినదిగానియమింపవలసినను వోటింగు హక్కునకుగల అర్హతా ప్రమాణమును తగ్గించినయెడల నిమ్నజాతులకూడ వోటునిచ్చి తమప్రతినిధుల నెన్నుకొనుట కవకాశమేర్పడును.

యూరోపియను వర్తకసంఘప్రతినిధి యగు మో రా నీ గారును బెంతాలు గాడనలు ఇట్లు సాక్ష్యమిచ్చిరి.

నూటికి 10 వంతు జనమునకు వోటింగు అర్హత యేర్పడునట్లుగా అర్హత ప్రమాణమును నిర్ణయించవలెను.

గ్రామములోని జనులను వృత్తుల ననుసరించి వేర్వేరు వర్గములవారుగా విభజించి ఒక్కొక్క వర్గములకొక్కొక్క ప్రతినిధిని ఎన్నుకొనునట్లుగా ఏర్పాటుచేయుట మంచిదని చెప్పిరి. స్త్రీలకు యీరాష్ట్రములో ఘూషాపద్ధతి యుండుటవల్ల స్త్రీలకు వోటింగుహక్కు నొసంగనక్కరలేదనిరి కేవలము ఆస్తిప్రమాణము వల్ల అర్హులైన స్త్రీలకే వోటింగుహక్కు ఉండవలెననిరి.

కార్మికసంఘములు తమప్రతినిధుల నెన్నుకొనవచ్చునని నియమించేయెడల, నిజమైనకార్మిక ప్రతినిధులుగాక, రాజకీయ నాయకుల ఎన్నుకొనబడుదురు. కార్మికసంఘములపరమున ప్రతినిధులు గవర్నమెంటువారిచే నియమింపబడవలెనే గాని ఎన్నుకోబడరుదు. లేపు తిరిగి సమావేశమగును. (ఆంధ్రపత్రి)

ప్రకటన

ఈనెల 25-వ తేదీన [illegible]ము బజులుదేరజేయు స్టైమల్, ఉత్తర హిందుస్థానమున గలకలతమూలమున, కొన్ని రోజులవరకు ఆపుదల చేయబడినదని యువతో కొందరు వ్యాపింపజేసిన అపవాదులకు మాకాతాదార్లు కొందరు మాకు తెలియజేయుటవలన, యింగుమూలముగా నింగకు సంబంధించినవారి కెల్లరకు తెలియజేయుచేడినదనగా సదరు ఆపవాదులన్నియు నిరాధారములని కావలసినంతమంది యాత్రీకులు లభింపక పోవుట, ప్రయాణీకులకు అసందర్భము గలుగుట, మున్నగు దైవికములయిన అసాధారణ కారణములవలన కలిగిన నేమోగాని, సదరు స్టైమల్ యీనెల 25 వ తేదీనే, తప్పక బయలుదేరి తీయబడును. అట్టిదైనను సామాన్యముగ నెన్నడు జరుగనదికాదు. కాన దీనిని లక్ష్యపెట్ట నవసరములేక స్టైమల్ యీ నెల 25 వ తేదీననే బజులుదేరును. ఇంకొక విషయము చెప్పవలసియున్నది. మాకాతాదార్లు కొందరు సదరు ప్రయాణమును యీ నెలాఖరువరకు ఆపుదల చేయవలసినదిగా కోరుచున్నారు. కాని మేము చేసిన యేర్పాట్లన్నియు పూర్తియగుటంజేసి, ప్రయాణమును 25-2-32 తేదీ తర్వాత నిలిపియుంచుట కేమాత్రమును వీలులేకున్నది. ఈచెప్పినకారణములవలన, పైచెప్పబడిన అపవాదములన్నియు నిరాధారములనియు, వాటిని లక్ష్యపెట్ట నవసరములేదనియు మాకాతాదార్లకు మనవిచేయుచున్నాము. సీట్లబుక్కింగు 20-2-32 వరకు చేయబడును. ఆటుతర్వాత సీట్లకొరకు వచ్చెడి దరఖాస్తులు అంగీకరింపబడవు. భోజనము యిరబండ్లుగాక. రేటు మూడవతరగతికి రు 110, రెండవతరగతికి రు 230 ఒక్కొక్క ప్రయాణీకునకు మూడవతరగతిలోనైనను రెండుసీట్లును, రెండవతరగతిలోనైనను ఒకబర్తును రిజర్వుచేయబడును. ఆశాభంగము నొందకుండుటకు మీసీట్లను త్వరగా రిజర్వుచేసికొనుడి.

హేమలతా అండ